ఆదివారం అనుబంధం (ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో)

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-7-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 164 పేజీలు: 10+4 వెల: 6.50

జూన్ 25న 'సంవిధాన్ హత్యా దివస్' 5లో

16 రాష్ట్రాల సిఎస్‌లకు సుప్రీంకోర్టు సమన్లు

# పోలవరం నడకలో పురోగతి

## ప్రాథమిక నివేదిక అందించిన విదేశీ నిపుణుల బృందం

## కేంద్ర జలసంఘం సూచనలతో నిర్మాణాలు

## గత ప్రభుత్వ నిర్వాకంతో భారీ నష్టం

## తుది నివేదిక తర్వాత వడివడిగా ముందుకు: సిఎం చంద్రబాబు



**విజయవాడ,జూలై12,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పురోగతి సాధించే దిశలో అడుగులు పడుతున్నాయి, త్వరలోనే పనులను వేగవంతం చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.ప్రాజెక్టుపై విదేశినిపుణుల బృందం స్పష్టమైన నివేదికను అందించిందని తెలిపారు.ఆ నివేదికను కేంద్ర జలసంఘం చైర్మన్‌కు నివేదికను విదేశి నిపుణుల కమిటీ నేరుగా పంపిందన్నారు.నివేదిక ప్రతి మన ప్రభుత్వానికి అందిందన్నారు.నివేదకపై కేంద్రం జలసంఘం స్పందనను అనుసరించి పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అడుగులు ముందుకు వేయాలనుకుంటున్నట్లు తెలిపారు.ఈ ప్రాజెక్టు నిర్మాణ విషయంలో గత ప్రభుత్వ నిర్వాకం వల్ల భారీ నష్టం వాటిల్లిందన్నారు.ఈ నష్టాన్ని అధిగమిస్తూ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ముందడుగులు వేద్దామన్నారు. పోలవరం అంశంపై ఇప్పటికే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని,ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌ను కలిసి అవసరమైన నిధుల మంజూరు కోరామన్నారు.ఈ ప్రాజెక్టుపై విదేశివిదేశా నిపుణుల బృందం పరిశీలన జరిపిందన్నారు. ప్రాథమిక నివేదికను సమర్పించింది. ఇందులో కొన్ని సాంకేతిక అంశాలపై స్పష్టత ఇచ్చింది. డయాఫ్రం వాల్ గురించి ఇంకా ఎలాంటి అభిప్రాయమూ వెల్లడించలేదు. తుది నివేదికలోనే ఈ అంశంపై తమ అభిప్రాయం వెల్లడిస్తామని విదేశీ నిపుణుల ప్యానెల్ పేర్కొంది. డ్యాంల భద్రత, నిర్మాణం, జియో టెక్నికల్ అంశాల్లో విశేష అనుభవం ఉన్న డేవిడ్ బి.పాల్, రిచర్డ్ డోన్నెల్లీ, గియాస్ ఫ్రాంక్ డి సిస్కో, సీస్ హింట్‌బెర్గర్ అందరూ కలిసి చర్చించుకుని, కొంత అధ్యయనం చేసి తమ ప్రాథమిక నివేదికను అందించారు. కేంద్ర జలసంఘం ఛైర్మన్ ఈ నివేదికను రాష్ట్ర జలవనరులశాఖ అధికారులకు పంపారన్నారు. ఆ నివేదిక ఆధారంగా ఎలా ముందుకు వెళ్లనున్నారో, ఆ ప్యానెల్ సూచించిన పరీక్షలను ఎలా చేపడతారో తమకు తెలియ జేయాలని ఛైర్మన్ కోరారన్నారు. ఎగువ కాఫర్ డ్యాం భద్రత, సీపేజి ఈ డ్యాంలో నుంచే జరు గుతోందా లేదా అన్న విషయాలు నిర్ధారించేందుకు మరిన్ని పరీక్షలు చేయాలని సిఫార్సు చేశారు. ఎగువ కాఫర్ డ్యాంలో ఎక్కడెక్కడ బోర్‌హోల్స్ ఎలా వేయాలి, పరీక్షలు ఎలా చేయాలో కూడా తెలియజేశారు. కొన్ని గుంతలు జంక్షనులో, మరి కొన్ని ఇసుక ఉన్నచోట, మరికొన్ని క్లే కోర్ ఉన్న చోట వేసి సీపేజి ఉందా లేదా అన్నది పరీక్షిం చాలి. కొన్నిచోట్ల ఫిజోమీటర్లు ఏర్పాటుచేయాలని సూచించారు. వాటి ఆధారంగా సీపేజిని గుర్తిం చేందుకు వీలుంటుంది. దిగువ కాఫర్ డ్యాంలో ఎక్కడెక్కడ ఎంతమేర గుంతలు వేసి పరీక్షలు చేయాలో సిఫార్సు చేశారు. ఈ కట్టడాల నుంచి సీపేజి ఉందని తేలితే తదనుగుణంగా ట్రీట్‌మెంట్ ప్రణాళికలు తెలియజేస్తారు. ఈ పరీక్షల నివేదికల విదేశీ నిపుణులకు పంపాలి. ప్రధాన డ్యాం ప్రాంతంలో 2020 భారీ వరదల వల్ల అగాధాల ఏర్పడ్డాయి. అక్కడ భూభౌతిక పరిస్థితులు మారి పోయాయి. డ్యాం నిర్మించాలంటే అక్కడ ఆ అగాధాలను పూడ్చి ఇసుకతో నింపి సాం >>2



ప్రతిష్ఠాత్మక గుల్బెంకియన్ అవార్డును అందుకుంటున్న మహిళా రైతు నాగేంద్రమ్మ నెట్టెం

# ఎపి సేద్యానికి అంతర్జాతీయ గుర్తింపు

## మహిళా రైతుకు ప్రతిష్టాత్మక గుల్బెంకియన్ అవార్డు

**విజయవాడ.జూలై12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సేద్యపు విధానానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభించింది.ఈ ఏడాదికిగాను ప్రతిష్టాత్మక గుల్బెంకియన్ అవార్డు ఏపీకి లభించింది,. ఏపీకి సంయుక్తంగా ప్రకృతి వ్యవసాయానికి ఈ గుల్బెంకియన్ అవార్డు దక్కింది. ఏపీసీఎన్ఎఫ్, భారతీయ సంతతికి చెందిన అమెరికన్ శాస్త్రవేత్త రతన్‌లాల్,ఈజిప్టుకు చెందిన సెకెమ్ స్వచ్ఛంధ సంస్థకు కలిపి ఈ అవార్డు లభించింది.ఈ పురస్కారం >>2



# ఇటు బెయిలు అటు కస్టడీ పొడిగింపు

## డోలాయమానంలో కేజ్రీవాల్ భవిత

**న్యూఢిల్లీ,జులై 12:** ఢిల్లీ ఆప్ ప్రభుత్వంలో వెల్లువెత్తిన మద్యం పాలసీ కేసులో ఇడి అధికారులు నమోదుచేసిన కేసులో కేజ్రివాల్‌కు సర్వోన్నత న్యాయస్థానం మధ్యంతర బెయిల్ మంజూరుచేస్తే ఇదే కుంభకోణంలో సిబిఐ నమోదుచేసిన కేసుకు సంబంధించి రౌస్ అవెన్యూకోర్టు కేజ్రివాల్ కస్టడీని ఈనెల 25వరకూ పొడిగించింది. దీనితో ఇడి కేసులో బెయిల్ మంజూరయినప్పటికీ కేజ్రీవాల్ ఈ నెల 25వ తేదీవరకూ జైలులోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఇడి అధికారులు మనీలాండరింగ్ ఆరోపణలపైనే కేజ్రివాల్‌పై కేసునమోదుచేసారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా అరవింద్ కేజ్రివాల్ లిక్కర్ >>2

# రోడ్ల మరమ్మతులకు రూ.300 కోట్లు

## కొత్త టెక్నాలజీతో రోడ్ల నిర్మాణం

## 2,936 కి.మీ రహదారులు అధ్వాన్నం

## రోడ్లు, భవనాలశాఖపై సిఎం చంద్రబాబు సమీక్ష



శుక్రవారం రోడ్లు, భవనాల శాఖపై సమీక్ష నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గుంతలుపడి,అధ్వాన్నంగా ఉన్న రహదారులన్నింటికి తక్షణం మరమ్మత్తులు చేపట్టడంతో పాటు, నూతన రోడ్ల నిర్మాణంపై పూర్తి స్థాయిలో దృష్టి పెడుతున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు వెల్లడించారు.అధికారుల సమాచారాన్ని అనుసరించి రోడ్లు తక్షణ మర్మత్తులకు రూ.300 కోట్లు వ్యయం చేస్తామన్నారు. రహదారులు భవనాల శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు శుక్రవారం సచివాలయంలో సమీక్షను నిర్వహించారు. ఈ సమావేశంలో రోడ్ల నిర్మాణం.పరిస్దితిపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో చేసిన పనులకు కాంట్రాక్టర్లుకు బిల్లులు కుడా చెల్లించలేదని అధికారులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వచ్చారు.గతంలో ప్రభుత్వం అనుసరించిన విధానాలు,పెద్ద మొత్తంలో బిల్లులు బకాయిలు పెట్టడం వంటి కారణాలతో ఇప్పుడు రోడ్లు పనులు చేయడానికి ముందుకు రావడం లేదని వారు సీఎం చంద్రబాబుకు వివరించారు. సీఎం చంద్రబాబు స్పందిస్తూ అత్యవసర పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలన్నారు. రాష్ట్రంలో రోడ్లు ఎంత దుస్దితిలో ఉన్నాయో సూచాఅన్నారు. గత ప్రభుత్వం అసలు రోడ్ల స్దితిగతులను పట్టించేకోలేదన్నారు.ఈ పరిస్దితిని మార్చేలా పనులు మెదలు పెట్టాలన్నారు.నూతన టెక్నాలాజీని ఉపయోగించి రోడ్లను నిర్మించాలన్నారు. రాష్ట్రంలో దెబ్బతిన్న రోడ్లను బాగుచేసే ప్రక్రియ వెంటనే ప్రారంభించాలన్నారు. రాష్ట్రంలో నూతన టెక్నాలాజీని ఉపయోగించి రోడ్లుకు మరమ్మత్తులు,నిర్మాణం చేయాల్సి ఉందన్నారు.రాష్ట్రంలో 4,151 రోడ్లుపై గుంతలు సమస్య ఉందన్నారు.వీటిని యుద్దప్రాతిపదికన పూడ్చాల న్నారు. తక్షణమే మరమ్మత్తులు చేయా ల్సిన రోడ్లు మరో 2,936 కిలో మీటర్లు ఉన్నాయన్నారు. మొత్తంగా రాష్ట్రంలో 7,087 కిలో మీటర్లు పరిధిలో తక్షణం పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తక్కువ ఖర్చుతో మన్నికగా రోడ్లు మరమ్మత్తులు జరగాలన్నారు. ఎస్ఆర్ఎం, తిరుపతి ఐఐటి విశ్వవిద్యాలయాలకు చెందిన ఆచార్యులు.,ఇతర సాంకేతిక నిపుణులతో సీఎం చంద్రబాబు ఈ సమావేశంలో చర్చించారు. సాంప్రదాయ పద్దతిలో కాకుండా రకాల పద్దతుల్లో రోడ్లు నిర్మాణం జరగాల న్నారు.నేల తీరు,ట్రాఫిక్ రద్దీ వర్షాలను దృష్టిలో పెట్టుకుని రోడ్లు నిర్మాణం జరగాలన్నారు. వర్షాకాలంలో కూడా రోడ్లను నిర్మించే, మరమ్మత్తులను చేపట్టే సాంకేతిక పద్దతులపై దృష్టి పెట్టాలన్నారు.

ఈ విషయంలో సాంకేతిక అంశాలపై అధికారులు దృష్టి పెట్టాల న్నారు. ముందు గుంతలు పూడ్చి రోడ్లను బాగు చేస్తే రవాణా వ్యవస్ధ మెరుగు అవుతుందన్నారు. రహదారుల నిర్వాహణపై శ్రద్ధ పెట్టని గత ప్రభుత్వం పరోక్షంగా ఆర్ధిక వ్యవస్ధపై తన విప్రుభావాన్ని చూపించిందన్నారు. రహదారులు, భవనాలు శాఖా మంత్రి బిసి జనార్ధనరెడ్డి తదితరులు ఈ సమావేశంలో మాట్లాడారు.

# పేదల సమస్యల పరిష్కారంలో రాజీ లేదు..

## వినతిపత్రాలు నేరుగా తీసుకున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై12,ప్రభాతవార్తప్రతినిధి:** పేదల సమస్యల పరిష్కారం విషయంలో తమ ప్రభుత్వం రాజీపడదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్నది ప్రజా ప్రభుత్వం అన్నారు.దుష్ట పరిపాలనను ప్రజలే సంఘటితంగా నిలిచి గద్దె దించారన్నారు.అటువంటి ప్రజలకు తమ ప్రభుత్వం అన్ని వేళల్లో అందుబాటులో ఉంటుందన్నారు.శుక్రవాం ఉండవల్లి నివాస గృహం నుంచి సీఎం చంద్రబాబు సచివాలయం వెళ్తున్న సందర్భంలో పలువురు వివిధ సమస్యలపై అర్జీలు అందించేందుకు రోడ్డుపై చేరివున్నారు,వెంటనే కాన్వాయ్‌ను చంద్రబాబు అక్కడే నిలిపి వేయించా >>2



# బిజెపిలోకి ప్రవీణ్ ప్రకాష్!

**విజయవాడ,జూలై12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సర్వీసుల నుంచి స్వచ్ఛంధ పదవి విరమణ చేసిన ఐఎఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాశ్ క్రియాశీలక రాజకీయాల్లో వస్తున్నట్లు సమాచారం.ఇంకా ఏడేళ్ళు ఉద్యోగ సర్వీసు ఉన్న ప్రవీణ్ ప్రకాశ్ రాజకీయాలపట్ల ఆసక్తి చూపుతున్నట్లు కొంత కాలం నుంచి కథనాలు వస్తున్నాయి.ఈ క్రమంలో ఆయన భారతీయ జనతాపార్టీలో చేరుతున్నట్లు తెలుస్తోంది.ఏపీలో గత అయిదేళ్ళ కాలంలో వివాదాస్పద అధికారిగా గుర్తింపులోకి వచ్చారు. ఉపాధ్యాయ వర్గాల విషయంలో ఆయన వ్యవహరించిన తీరు ప్రభుత్వంపై కక్ష పెంచుకునే దిశలోకి మారింది.

# ఏ పంచాయతీలో డబ్బు లేదు..

## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

## పంచాయతీరాజ్ వ్యవస్థకు పునర్జీవం

## సముద్రకోత నివారణకు పటిష్ట ప్రణాళిక



**విజయవాడ,జూలై12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పంచాయతీ రాజ్ వ్యవస్థకు పునర్జీవం కల్పించాల్సిన అవశ్యకత ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క పంచాయతీకుడా డబ్బులు లేవన్నారు. అంతగా ఈ వ్యవస్దను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు.తాడేపల్లిలోని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కార్యాలయానికి శుక్రవారం ఆయన వచ్చారు.మొట్టమొదటి సారి అధికారికంగా కార్యాలయానికి వచ్చిన ఉపముఖ్యమంత్రికి అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు.సాలిడ్, లిక్విడ్ రీసోర్సు మేనేజ్ మెంట్‌పై(ఎస్ఎల్ఆర్ఎం) ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడతూ ఎస్ఎల్ఆర్ఎంను ముందుకు తీసుకుని వెళ్ళాలన్నారు.జలం మనకు పూజ్యనీయమని అది కాలుష్యం కాకుండా కాపాడుకోవాలన్నారు. ప్రస్తుతం ప్లాస్టిక్ వ్యర్ధాలతో ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ కవర్లు తినడం వల్ల ఆవులు చనిపోవడం బాధగా ఉందన్నారు. చెత్తను రీసైక్లింగ్ చేసి పంచాయతీలు ఆదాయం పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్ఎల్ఆర్ఎంను తొలుత తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నుంచి ప్రారంభిస్తామన్నారు.వేస్ట్ మేనేజ్‌మెంట్,పరిశుభ్రతను ప్రజలు బాధ్యతగా తీసుకోవాలన్నారు.ఒక్కో పంచాయతీలో చెత్త సేకరించి సంపద సృష్టించే ప్రయత్నం చేస్తామన్నారు. చెత్తతో ఏటా రూ.2,643 కోట్ల ఆదాయం తీసుకురావచ్చునన్నారు. రాష్ట్రంలో 2.5లక్షల మందికి ఉపాధి కల్పించేందుకు వీలవుతుందన్నారు.ఒక్క రోజులో పంచాయతీల దుస్ధితిని మార్చలేం,మారు తెచ్చేందుకు కొంత సమయం పడుతుందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను భవి >>2

# రఘురామ ఫిర్యాదుతో జగన్‌పై కేసు

## కస్టడీలో తనపై హత్యాయత్నం జరిగిందని ఆరోపణ

## సిఐడి మాజీ ఐజి సునీల్‌కుమార్, మాజీ డిజి పిఎస్ఆర్ ఆంజనేయులు, డాక్టర్ ప్రభావతిపై కూడా కేసులు



మాజీ సిఎం జగన్



పిఎస్ఆర్ ఆంజనేయులు



రఘురామ

**అమరావతి, జూలై 12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై తాజాగా కేసు నమోదైంది. ఉండి నియోజకవర్గం ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజును కస్టోడియల్ టార్చర్ పెట్టిన ఘటనలో ఈ కేసును నమోదు చేశారు. సెక్షన్ 120బి, 166, 167, 197, 307, 326, 465, 508 (34) కింద కేసు నమోదు చేశారు. రఘురామకృష్ణరాజు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గుంటూరు సిటీ నగరంపాలెం పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. కస్టడీ సమయంలో తనపై హత్యాయత్నం చేశారని, రఘురాజరాజు తన పిటిషన్‌లో ఆరోపించారు. ఈ కేసులో మాజీ సిఎం జగన్‌ను ఏ3గా పోలీసులు పేర్కొన్నారు. ఏ1గా సిఐడి మాజీ డీజీ సునీల్‌కుమార్, ఏ2గా ఐపిఎస్ అధికారి సీతారామాంజనేయులు, ఏ4గా విజయపాల్, ఏ5గా అప్పటి గుంటూరు జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతిలను చేర్చారు. వీరితోపాటు మరికొందరి పేర్లను పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. 2021 మే 14వ తేదీన ఘటనపై తాజాగా రఘురామ >>2

# ఆర్ఆర్ఆర్‌కు ఫిలింఫేర్ అవార్డుల వెల్లువ 2లో



శుక్రవారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న షర్మిల

# హామీలు మరచిన 'కూటమి'

## ప్రభుత్వం వచ్చి నెలగడచినా ఆర్టీసీలో మహిళలకు ఉచితంలేదు

## మీడియాతో పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**అమరావతి, జూలై 12, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్ కాంగ్రెస్ మనిషి అని, రాష్ట్రంలోని వైఎస్సార్సీకి వైఎస్సార్‌కు సంబంధం లేదని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. వైఎస్సార్సీ పార్టీలో వైఎస్సార్ లేరని, అది యువజన శ్రామిక, రైతు పార్టీ మాత్రమే అని షర్మిల స్పష్టం చేశారు. శుక్రవారం విజయవాడలో షర్మిల మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్ పథకాలు ఏవీ వైకాపాలో లేవని అన్నారు. వైఎస్సార్సీలో వైఎస్సార్ ఉంటే జలయజ్ఞం ఎందుకు పూర్తిచేయలేదని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎందుకు చెల్లించలేదని దుయ్యబట్టారు. కనీసం పిల్లలకు మంచి ఆహారం కూడా పెట్టలేదని అన్నారు. వైఎస్ కాంగ్రెస్‌లోనే బతికారని,కాంగ్రెస్ ముఖ్యమంత్రిగానే మరణించారన్నారు.కాంగ్రెస్ సిఎంగా >>2



# 170 కోట్లకు దేశ జనాభా!

## 2060 నాటికి చేరుతుందన్న ఐక్యరాజ్య సమితి

**న్యూఢిల్లీ, జులై12:** 50-60 ఏళ్లలో ప్రపంచ జనాభా 1030 కోట్లకు చేరుతుందని ఐరాస అంచనా వేసింది. భారత్‌లో 2054 నాటికి అది గరిష్ఠానికి చేరుతుందని తెలిపింది. భారత జనాభా 2060 నాటికి 170 కోట్ల వద్ద గరిష్ఠానికి చేరుతుందని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. తర్వాత 12 శాతం తగ్గుదల రేటుతో క్రమంగా దిగొస్తుందని తెలిపింది. అయితే, ఈ శతాబ్దం మొత్తం ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ కొనసాగుతుందని పేర్కొంది. ఈ మేరకు 'వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్ 2024' పేరిట నివేదిక విడుదల చేసింది. వచ్చే 50-60 ఏళ్లలో >>2



శుక్రవారం ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు తీసుకుంటున్న చంద్రబాబు

# పేదల సమస్యల పరిష్కారంలో రాజీ లేదు..

>> రు. తన కారు దిగి ప్రజల విజ్ఞాపన పత్రాలు స్వయంగా తీసుకున్నారు.వారు చెప్పిన సమస్యలు విన్నారు.అప్పటికపన్పుడు వాటి పరిష్కారానికి ఆదేశించారు.మీ సమస్యలు పరిష్కారం కావని కంగారు పడకండి, అన్నింటిపైన దృష్టి పెడతాను.నాకు నేరుగా పమస్యలుంటే వినతి పత్రాన్ని పంపించండి, అన్నింటిని పరిశీలిస్తాను.,వాటిని పరిష్కరిస్తా నన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా వినతులు తీసుకుని,వాటి గురించి పట్టించుకొని పరిస్థితి తమ ప్రభుత్వంలో ఉండదని పునరుద్ఘా టించారు.మీకు నేను ప్రత్యేకంగా చెప్పేది లేదు,గత ప్రభుత్వం మీకు ఎంత అన్యాయం చేసింది.పేదరికం,ఉపాధి కల్పన,సంపదసృష్టి లక్ష్యంగా మన ప్రభుత్వం పనిచేస్తోంది.అన్ని విషయాల్లో మీతో పంచుకున్న తరువాతనే నిర్ణయం తీసుకుంటాను. చేసిన వాగ్దానాల మేరకు సంక్షేమ పథకాలు అమలు చేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.అనంతరం ఆయన సచివాలయానికి తరలివెళ్ళారు.

# 170 కోట్లకు దేశ జనాభా!

>> ప్రపంచ జనాభా కోట్ల వద్ద గరిష్ఠానికి చేరుతుందని ఐరాస అంచనా వేసింది. అక్కడి నుంచి దిగొస్తూ ఈ శతాబ్దం చివరకు 1020 కోట్లకు తగ్గుతుందని తెలిపింది. అత్యధిక జనాభా కలిగిన దేశంగా గత ఏడాది చైనాను దాటేసిన భారత్ 2100 సంవత్సరం వరకు అదే స్థానంలో ఉంటుందని పేర్కొంది. 2024లో మన దేశ జనాభా 145 కోట్లని అంచనా వేసింది. 2054 నాటికి అది 169 కోట్లకు చేరుతుందని తెలిపింది. ఆ తర్వాత క్రమంగా 150 కోట్లకు తగ్గుతుందని పేర్కొంది. ప్రస్తుతం చైనా జనాభా 141 కోట్లని .. 2054 నాటికి 121 కోట్లకు తగ్గుతుందని ఐరాస నివేదిక తెలిపింది. 2100 నాటికి అది 63.3 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. 2024-54 మధ్య ఆ దేశ జనాభా వేగంగా దిగొస్తుందని పేర్కొంది. సంతాన సాఫల్యత రేటు గణనీయంగా పడిపోవడమే ఇందుకు కారణమని వివరించింది. చైనాలో సగటున ఒక్కో మహిళ తమ జీవితకాలంలో ఒకరిని మాత్రమే జన్మనిస్తున్నట్లు తెలిపింది. సంతాన సాఫల్యత రేటు 2.1 ఉండాలని.. అప్పుడే ప్రస్తుతం జనాభా అలాగే కొనసాగుతుందని ఐరాసలో జనాభా విభాగాధిపతి జూన్ విల్మోత్ తెలిపారు. 1.8 కంటే తక్కువకు చేరితే జనాభా గణనీయంగా పడిపోతుందని పేర్కొన్నారు. చైనా సహా మరికొన్ని దేశాల్లో ప్రస్తుతం అదే జరుగుతోందని వివరించారు.

# పోలవరం నడకలో పురోగతి

>> ద్రత పెంచాలని ఇప్పటికే తేల్చారు. ఆ పనులు జరుగుతున్నా కొన్నిచోట్ల ఇసుక సాంద్రత పెంచే పనులు చేయడానికి ఇబ్బందులు ఏర్పడుతు న్నాయి. 20 మీటర్ల లోతు వరకు ఇలా ట్రీట్మెంట్ చేయాలి. కొన్నిచోట్ల 10 మీటర్ల కన్నా దిగు వకు వెళ్లడం సాధ్యం కావడం లేదు. ఆ ప్రాంతాల్లో మల్టీ ఛానల్ ఎనాలసిస్ ఆఫ్ సిస్మిక్ రేస్ పరీక్షలు చేయాలని నిపుణుల బృందం సిఫార్సు చేసింది. పోలవరం ప్రాజెక్టు లో ప్రధాన డ్యాం ప్రాంతంలో ఉన్న సీపేజిని పూర్తిగా నిరోధించడం అసాధ్యమని విదేశీ నిపుణుల బృందం తేల్చి చెప్పింది. ప్రధాన డ్యాం ప్రాంతంలో పనులు చేసుకోవాలంటే ఆ నీటిని కొంత గ్రావిటీ ద్వారా బయటకు పంపా లని పేర్కొంది. మిగిలిన నీటిని పంపుల ద్వారా ఎత్తిపోయడమే మార్గమని తేల్చిచెప్పింది. ప్రధాన డ్యాం ప్రాంతంలో పనులు చేసుకోవాలంటే +17 మీటర్ల కన్నా దిగువకు మాత్రమే సీపేజి నీటిని అనుమ తించాలని, అంతకు పైన ఉన్న నీటి నంతా బయటకు పంపాల్సిందేనని స్పష్టం చేసింది. దీనివల్ల ఆ దిగువన ఉన్న ఇసుక సాంద్రత ఎంతవరకు పెంచగలిగారు, భూ భౌతిక పరిస్థితులు నిర్మాణ పనులకు తగ్గట్టుగా మారా యా లేదా అన్నది తేలుతుంది. ఒకవేళ సాంద్రత పెరగకపోతే ఎక్క డెక్కడ ఇంకా డెన్సిఫై చేయాలో తెలుస్తుంది. అప్పుడు ఎలా ముందుకు వెళ్లాలో పరిష్కారాలు సూచిస్తామని నిపుణుల బృందం పేర్కొంది. పోలవరం ప్రాజెక్టులో గతం లో గైడ్‌బండ్ కుంగిపోయింది. రెండు వేర్వేరు సీజన్లలో పనులు చేయడం వల్ల బంకమట్టి రేణువులు అక్కడి స్టోన్ కాలమ్‌లలో చేరి కట్టడం కుంగిందని నిపుణులు తేల్చారు. అదే తరహాలోనే గ్యాప్ 1 ప్రధాన డ్యాంలో స్టోన్ కాలమ్‌ల నిర్మాణ పటిష్ఠత తేల్చేందుకు పరీక్షలు చేయాలని సిఫార్సు చేశారు. ఆ స్టోన్ కాలమ్ లలోకి రంధ్రాలు చేసి నీటిని పంపాల న్నారు. పర్మిబులిటీ పరీక్షలు నిర్వహించాలని సిఫార్సు చేశారు. అక్కడ ఎంత నష్టం జరిగిం దన్న అం శాల ఆధారంగా వాటి సామర్థ్యాన్ని తేల్చి చెప్పవచ్చని పేర్కొన్నారు.

# ఏ పంచాయతీలో డబ్బులేదు

>> వృత్తులో అత్యంత పటిష్టంగా తీర్చిదిద్దు తామన్నారు.ఈ సమావేశం అనంతరం సముద్రతీర ప్రాంత నిర్వహణపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయంలో నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రిసెర్చ్(ఎన్‌సీసీఆర్),ఏపీ కోస్టల్ మేనేజ్‌మెంట్ జోన్ అథారిటీ మధ్య ఒప్పందం కుదిరింది.ఈ సందర్భంగా తీర ప్రాంత నిర్వహణపై ఎన్‌సీసీఆర్ రూపొందిన ప్రణాళికను పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు.రాష్ట్రంలోని సముద్రతీరం వెంట కోత సమస్య ఎక్కడెక్కడ ఉంది గుర్తించి వాటి రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధ్యయనం చేయాలని పవన్ అధికారులను ఆదేశించారు.ఉప్పాడరేవులో కోత సమస్యను పరిష్కరిస్తామన్నారు. కొత్త ఓడ రేవులు,ఫిషింగ్ హార్బర్ల కోసం అనువైన ప్రదేశాలు ఎంచుకునేలా ప్రణాళికను రూపొం దిస్తున్నట్లు వివరించారు.ఇంటింటికి కుళాయి ద్వారా రక్షిత మంచినీటి సరఫరాకు పవన్ కల్యాణ్ ప్రపంచ బ్యాంకు అధికారులతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్, ప్రపంచబ్యాంకు జలవనరుల విభాగం సలహాదారు రమేష్ ముకల్లా, మాథ్యుస్ తది తరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎపి సేద్యానికి అంతర్జాతీయ గుర్తింపు

>> కింద ఇచ్చే ఒక మిలియన్ యూరోల నగదు బహుమతిని ముగ్గురు విజేతల సమానంగా పంచుకున్నారు.117 దేశాల నుంచి వచ్చిన 181 నామినేషన్లతో పోటీపడి ఏపీసీఎన్ఎఫ్ ఈ అవార్డును దక్కించుకుంది.పోర్చుగల్లులోని లిస్బన్‌లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో రైతు సాధికారత సంస్థ కార్యనిర్వాహక వైఎస్ చైర్మన్ టి.విజయకుమార్,మహిళా రైతు నాగేంద్రమ్మ నెట్టెం ఈ పురస్కారాన్ని సహా విజేతల కలిసి అందుకున్నారు. మానవళికి ముప్పుగా పరిణమిస్తున్న పర్యావరణ మార్పులు, జీవ వైవిధ్య నష్టాలు వంటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వ్యక్తులు,సంస్థలకు ఏటా ఈ అవార్డులు అందిస్తున్నారు. రాష్ట్రంలో ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేందుకు ఏపీ ప్రభుత్వం ఏపీసీఎన్ఎఫ్ ప్రోగామ్ ఏడేళ్ళ కితం ప్రారంభించింది.దీనికింద సన్నకారు రైతులు రసాయన ఆధారిత వ్యవసాయం నుంచి సహజ పద్ధతుల్లో సేద్యం చేసేలా రైతు సాధికార సంస్థ(ఆర్‌వైఎస్ఎస్) కృషి చేస్తోంది.,రాష్ట్ర వ్యాప్తంగా లక్షలమంది రైతులు సేంద్రియ విధానంలో ఆర్‌వైఎస్ఎస్ సహకారంతో చేస్తున్నారు. కీలకంగా మహిళా రైతులు ఈ పద్ధతుల్లో సేద్యం చేస్తున్నారు.



హైకోర్టు ప్రధానన్యాయమూర్తి ధీరజ్‌సింగ్ ఠాకూర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

# హైకోర్టు సిజెతో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ, జులై 12, ప్రభాతవార్త :** రాష్ట్రహైకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం సాయంత్రం సిజే ఇంటికి వెళ్ళిన సియం చం ద్రబాబునాయుడు ఆయనకు పుష్ప గుచ్ఛం అం దించారు.

న్యాయమూర్తి ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఇంటికి వచ్చిన చంద్రబాబును సాదరంగా ఆహ్వానిం చారు.

# రఘురామ ఫిర్యాదుతో జగన్‌పై కేసు

>> కృష్ణరాజు ఫిర్యాదు చేశారు. జగన్ ఒత్తిడి మేరకే తనను అక్రమంగా అరెస్టు చేశారని ఆయన పేర్కొన్నారు. కస్టడీలో తనను హింసించారని, తనకు బైపాస్ సర్జరీ జరిగిందని చెప్పిన ప్పటికీ, తన ఛాతిపై కూర్చొని తనను చంపటానికి యత్నించారని తెలిపారు. తన మొబైల్ ఫోన్ పాస్‌వర్డ్ చెప్పాలని ఇష్టం వచ్చినట్టు కొట్టారని పేర్కొన్నారు. తనకు చికిత్స చేసిన జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతిపై కూడా ఆయన ఫిర్యాదు చేశారు. పోలీసుల ఒత్తిడితో తప్పుడు మెడికల్ రిపోర్టులు ఇచ్చారని ఆయన ఆరోపించారు. జగన్‌ను విమర్శిస్తే చంపుతామని సిఐడి మాజీ డిజీ సునీల్‌కుమార్ బెదిరించారని రఘురామ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో సునీల్‌కుమార్ (ఏ1), ఇంటెలిజెన్స్ మాజీ డీజీ పిఎస్ఆర్ ఆంజనేయులు (ఏ2), జగన్ (ఎ3), అప్పటి సిఐడి ఎఎస్పీ విజయ్‌పాల్ (ఏ4). గుంటూరు జిజిహెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి (ఏ5)పై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. హత్యాయత్నం, తప్పుడు నివేదికలు, భయ భ్రాంతులకు గురిచేయటం తదితర అంశాలపై సంబంధించిన పలు సెక్షన్లు పెట్టారు. వీటిలో బెయిలబుల్, నాన్‌బెయిలబుల్ సెక్షన్లు కూడా ఉన్నాయని తెలిసింది.

**ఈ కేసు సుప్రీం కోర్టులో మూడేళ్లు నడిచింది..కొత్తగా ఎఫ్ఐఆర్ ఏంటి?: ట్విట్టర్ వేదికగా సునీల్‌కుమార్ స్పందన**

తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌పై అప్పటి ఐపిఎస్ అధికారి, సిఐడి మాజీ డీజీ పివీ సునీల్ కుమార్ ట్విట్టర్ వేదికగా స్పందించారు.' ఆ కేసు సుప్రీం కోర్టులో మూడేళ్లు నడిచిందని. సాక్షాత్తూ సుప్రీం కోర్టు తిరస్కరించిన కేసులో కొత్తగా ఎఫ్ఐఆర్ చేయటాన్ని ఏమనాలో మీ విజ్ఞతకే వదిలేస్తున్నా' అంటూ సునీల్‌కుమార్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

# హామీలు మరచిన 'కూటమి'

>>2సార్లు ఎన్నో పథకాలు అమలు చేశారని షర్మిల గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమిలోని టిడిపికి కాంగ్రెస్ తోక పార్టీ కాదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను గత వైఎస్సార్సీ ప్రభుత్వం తాకట్టుపెట్టిందన్నారు. అప్పట్లో బిజెపి ప్రతి నిర్ణయానికి వైఎస్సార్సీ మద్దతు తెలిపిందని ఆమె గుర్తుచేశారు.

**ఆర్టీసీ బస్సుల్లో ఉచితంపై మహిళలు ఎదురుచూస్తున్నారు:** రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై నెలరోజులు అయ్యిందని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితం అన్నారని, సూపర్‌సిక్స్‌లో ఒక సిక్స్ అన్నారని అన్నారు. నెలరోజులు గడిచింది ఇప్పటి వరకు ఉచిత ప్రయాణంపై వాగ్దాం నిలబెట్టుకోలేదని షర్మిల వ్యాఖ్యానించారు. ఇది మంచి పథకమని, కర్ణాటక, తెలంగాణలో విజయవంతం అయ్యిందన్నారు. తెలంగాణలో రెండో రోజే మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి వచ్చిందన్నారు. కర్ణాటకలో మూడు వారాలకు మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారని తెలిపారు. చంద్రబాబుకు ఎందుకు ఇంత సమయం పడుతుందో ఆయన సమాధానం చెప్పాలన్నారు. మన జనాభాలో మహిళలు సగభాగం ఉన్నారని, ఇది మహిళలకు రక్షణ కల్పించే పథకం అన్నారు. మహిళల భద్రత కోసం ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తారని, ఎంత రాత్రి అయినా, ప్రయాణంలో ఇబ్బంది ఉండదన్నారు. ఈ చిన్న పథకానికి ఎందుకు ఆలస్యం చేస్తున్నారో తెలియటం లేదన్నారు. కూటమి సూపర్‌సిక్స్‌లో మిగతా పథకాలను వెంటనే అమలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. అమ్మకి వందనం పథకంపై ఇచ్చిన జిఓపై క్లారిటీ లేదన్నారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 12/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:12/07/24

NAGARAJA SERIES Dr No:2
1st Prize Rs.5000/- NB 355349
2nd Prize Rs.1000000/- 356789
3rd Prize Rs.7000/- 08048
4th Prize Rs.3500/-
23826 33353 69888 71632 72970
73274 84045 86459 92294 96465
5th Prize Rs.200/-
0461 0574 3196 4481 5515
6610 6683 6802 9738 9952
6th Prize Rs.100/-
0127 0368 3810 4833 7174
8536 8650 9557 9699 9761
7th Prize Rs.50/-
056 111 288 392 453
570 696 781 803 979
8st Prize Rs.100000/- 355349
9st Prize Rs. 50000/- 55349
10st Prize Rs. 30000/- 5349
11st Prize Rs. 1000/- 349
12st Prize Rs. 100/- 49
13st Prize Rs. 10/- 9

SINGAM SERIES Dr No:2
1st Prize Rs.5000/- SD 408711
2nd Prize Rs.1000000/- 915348
3rd Prize Rs.7000/- 68889
4th Prize Rs.3500/-
15349 27077 31620 32432 46856
60383 71412 77372 82111 96657
5th Prize Rs.200/-
0307 0386 0728 1535 1971
6672 6963 7656 8614 9126
6th Prize Rs.100/-
0613 0950 1378 2988 3918
5077 6663 7977 8181 9414
7th Prize Rs.50/-
015 101 287 392 426
560 615 706 882 943
8st Prize Rs.100000/- 408711
9st Prize Rs. 50000/- 08711
10st Prize Rs. 30000/- 8711
11st Prize Rs. 1000/- 711
12st Prize Rs. 100/- 11
13st Prize Rs. 10/- 1

DrawDate on:12/07/24

KUIL SERIES Dr No:2
1st Prize Rs.5000/- LB 370029
2nd Prize Rs.1000000/- 123100
3rd Prize Rs.7000/- 89700
4th Prize Rs.3500/-
14583 19385 41302 41939 49147
54895 65384 67710 79570 93812
5th Prize Rs.200/-
0852 0924 2201 3322 3909
4244 6351 8403 8813 9178
6th Prize Rs.100/-
0758 1362 2123 4149 4614
5046 6620 7230 7717 9005
7th Prize Rs.50/-
092 107 278 352 402
572 628 795 897 942
8st Prize Rs.100000/- 370029
9st Prize Rs. 50000/- 70029
10st Prize Rs. 30000/- 0029
11st Prize Rs. 1000/- 029
12st Prize Rs. 100/- 29
13st Prize Rs. 10/- 9

ROSA SERIES Dr No:2
1st Prize Rs.5000/- RD 574970
2nd Prize Rs.1000000/- 279254
3rd Prize Rs.7000/- 34828
4th Prize Rs.3500/-
03608 09893 31476 34196 35849
44159 47820 68717 78867 83411
5th Prize Rs.200/-
0153 0737 1493 2714 3860
3988 5878 7930 8517 9103
6th Prize Rs.100/-
0087 0404 0500 1327 2559
2571 3181 4546 8949 9470
7th Prize Rs.50/-
020 131 297 371 428
504 664 762 875 911
8st Prize Rs.100000/- 574970
9st Prize Rs. 50000/- 74970
10st Prize Rs. 30000/- 4970
11st Prize Rs. 1000/- 970
12st Prize Rs. 100/- 70
13st Prize Rs. 10/- 0

DrawDate on:12/07/24

DEAR SERIES Dr No:2
1st Prize Rs.5000/- EJ 260580
2nd Prize Rs.1000000/- 591117
3rd Prize Rs.7000/- 11199
4th Prize Rs.3500/-
01053 02657 03839 08354 38496
40739 58727 59908 72605 88670
5th Prize Rs.200/-
0749 1775 2701 4812 5377
5390 5767 5953 7216 8095
6th Prize Rs.100/-
0566 2772 3624 4292 4429
5998 6176 8198 8342 9040
7th Prize Rs.50/-
048 120 273 381 497
596 647 782 897 909
8st Prize Rs.100000/- 260580
9st Prize Rs. 50000/- 60580
10st Prize Rs. 30000/- 0580
11st Prize Rs. 1000/- 580
12st Prize Rs. 100/- 80
13st Prize Rs. 10/- 0

ABBLE SERIES Dr No:2
1st Prize Rs.5000/- EB 060025
2nd Prize Rs.1000000/- 781230
3rd Prize Rs.7000/- 78412
4th Prize Rs.3500/-
06395 21987 29642 36623 36713
39615 54356 75514 95569 98887
5th Prize Rs.200/-
0528 1678 2486 4644 6515
6919 7150 7325 7530 8630
6th Prize Rs.100/-
1551 2097 3702 4278 4530
5914 6608 7188 8332 9377
7th Prize Rs.50/-
075 196 219 375 410
501 626 703 890 962
8st Prize Rs.100000/- 060025
9st Prize Rs. 50000/- 60025
10st Prize Rs. 30000/- 0025
11st Prize Rs. 1000/- 025
12st Prize Rs. 100/- 25
13st Prize Rs. 10/- 5

## THE GOVERNMENT OF BODOLAND
Results of 12/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:12/07/24

THANGAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 575243
2nd Prize Rs.7000/- 22449
3rd Prize Rs.3500/-
17879 18833 19986 23064 32743
38907 73312 75531 85823 91266
4th Prize Rs.200/-
0276 2149 2635 3518 4947
5468 9141 9457 9493 9594
5th Prize Rs.100/-
0720 1006 1291 2037 2740
5373 5497 5537 6389 8015
6th Prize Rs.50/-
001 151 275 300 408
566 622 780 892 923

NALLANERAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 439429
2nd Prize Rs.7000/- 73763
3rd Prize Rs.3500/-
08758 09650 14051 35830 46041
65004 69722 72994 79103 93539
4th Prize Rs.200/-
0925 2433 2454 3447 3621
3651 4760 4916 5277 5634
5th Prize Rs.100/-
0530 0817 1252 1407 3916
4917 5038 7814 8890 9278
6th Prize Rs.50/-
053 188 280 367 456
570 607 729 863 936

DrawDate on:12/07/24

KUMARAN SERIES Dr No:2
1st Prize Rs.100000/- 822483
2nd Prize Rs.7000/- 64303
3rd Prize Rs.3500/-
02490 11163 16285 45252 60020
62104 67548 75598 86156 88393
4th Prize Rs.200/-
0914 1189 2512 6214 6310
6438 6512 7170 8073 9738
5th Prize Rs.100/-
0506 2713 3985 5514 6502
7821 8347 8375 8543 9021
6th Prize Rs.50/-
045 176 265 308 481
560 602 754 842 983

VISHNU SERIES Dr No:2
1st Prize Rs.100000/- 963976
2nd Prize Rs.7000/- 37678
3rd Prize Rs.3500/-
11209 16048 25786 35915 36924
44008 47172 48155 48538 85369
4th Prize Rs.200/-
2787 3046 4002 4033 4444
7200 7214 8240 8468 8618
5th Prize Rs.100/-
0438 1369 1384 1865 3129
4329 5162 5514 7123 9355
6th Prize Rs.50/-
028 152 227 396 425
512 684 705 886 970

DrawDate on:12/07/24

SWARNALAXMI SERIES Dr No:2
1st Prize Rs.100000/- 728830
2nd Prize Rs.7000/- 63377
3rd Prize Rs.3500/-
17589 28556 39633 39880 41855
52410 74223 85272 85823 96605
4th Prize Rs.200/-
0248 2038 2625 2768 3446
5248 7938 8101 8499 9768
5th Prize Rs.100/-
0495 3677 4145 5303 5642
5816 5904 8575 9316 9650
6th Prize Rs.50/-
046 142 287 340 498
594 632 779 810 994

LION SERIES Dr No:2
1st Prize Rs.100000/- 351952
2nd Prize Rs.7000/- 84745
3rd Prize Rs.3500/-
16584 27763 38409 49168 51456
62700 73464 84291 95192 95595
4th Prize Rs.200/-
0519 0686 2489 3807 5175
5869 7387 8704 9021 9030
5th Prize Rs.100/-
2219 2912 5521 5909 6099
6500 7655 7843 8248 9717
6th Prize Rs.50/-
003 107 212 392 418
537 602 798 822 920

# రాజధాని నిర్మాణాలపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ.జూలై 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానిలో నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.రాజధాని నిర్మాణాల స్థితిగతులపై శుక్రవారం సాయంత్రం పురపాలక,పట్టణాభివృద్ధి శాఖా మంత్రి నారాయణ అధికారులతో సమీక్షను నిర్వహించారు. ఐఎఎస్, ఎన్జీవోల సముదాయాలు ,సచివాలయాల ఐకానిక్ టవర్లు,.అసెంబ్లీ భవనాలు బేస్‌మెంట్‌లపై అధ్యయనం చేయమన్నారు.

# ఆర్ఆర్ఆర్‌కు ఫిలింఫేర్ అవార్డుల వెల్లువ



**ముంబయి,జులై 12:** ప్రతిష్టాత్మకమైన ఫిలింఫేర్ 2024 అవార్డులు ప్రకటించారు. ఎస్ఎస్ రాజ మౌళి దర్శకత్వంలో వచ్చిన ఆర్ఆర్ఆర్ ఉత్తమ చిత్రంగా ఎంపికయింది. అలాగే ఫిలింఫేర్‌ప్రక టించిన వివిధ విభాగాల అవార్డుల్లో కూడా ట్రిపుల్ ఆర్ చిత్రానికే ఎక్కువ పురస్కారాలు లభించాయి. అలాగే ఉత్తమ క్రిటిక్ చిత్రంగా సీతారామమ్‌ను ఎంపికచేసారు. ఉత్తమ నటు లుగా ట్రిపుల్ ఆర్‌చిత్రంలో నటించిన జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లను ఎంపికచేసారు. ఉత్తమ నటీమణి అవార్డుకు సీతారామమ్‌లో ప్రధాన పాత్రపోషించిన మృణాల్ ఠాకూర్‌కు దక్కింది. ఉత్తమ దర్శకునిగా ఎస్ఎస్ రాజమౌళిని ప్రకటించిననిర్వాహకులు ఉత్తమ క్రిటిక్స్ యాక్టర్‌గా దుల్కర్‌సల్మాన్‌ను ఎంపికచేసారు. ఇక క్రిటిక్స్ విభాగంలో ఉత్తమ నటిగా విరాట పర్వంలో నటించినసాయిపల్లవి ఎంపికయింది. ఉత్తమ సహాయనటుడుగా భీమ్లానాయక్‌లో రాణా దగ్గుబాటి, ఉత్తమ మహిళా సహాయనటిగా విరాటపర్వంలో నటించిన నందితాదాస్‌లకు అవార్డు దక్కింది. ఉత్తమ సంగీత ఆల్బమ్ సృష్టికర్తగా ఆర్ఆర్ఆర్‌కు పనిచేసిన ఎంఎంకీరవాణి నిలిస్తే ఉత్తమ సాహిత్య రచయితగా సిరివెన్నెల సీతారామశాస్త్రిని ఎంపిక చేసారు. సీతరామమ్‌లో కానున్న కళ్యాణం పాటకు దక్కింది. ఉత్తమ నేపథ్య గాయకుడుగా ట్రిపుల్ ఆర్ చిత్రంలో కొమురంభీముడో పాటపాడిన కాలభైరవ ఎంపికగా ఉత్తమ నేపథ్య గాయనిగా సీతారామ్‌లో ఓహ్‌ప్రేమ పాటపాడిన చిన్మయి శ్రీపాదకు లభించింది. ఇక ట్రిపుల్‌ఆఆర్ చిత్రంలోని నాటునాటు పాటకు నృత్యదర్శకత్వం వహించిన ప్రేమ్‌రక్షిత్‌కు ఉత్తమ నృత్యదర్శకుని అవార్డు వచ్చింది. ఇక ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్‌కు ట్రిపుల్ ఆర్ చిత్రంలోనే పనిచేసిన సాబుసిరిల్‌కు అవార్డు దక్కింది.

# అటు కస్టడీ పొడిగింపు

>> పాలసీ కేసులో కింగ్‌పిన్ అని ఈ పాలసీద్వారా లిక్కర్ లాబీయింగ్‌నుంచి వచ్చిన 100 కోట్ల ముడుపులను గోవా ఎన్నికల్లో ఖర్చుచేసారని ఇడి అధికారులు ఆరోపిస్తూ ఛార్జిషీటు దాఖలుచేసిన సంగతి తెలిసిందే. ఈకేసులో సుదీర్ఘకాలం తర్వాత బెయిల్ మంజూరయినా సిబిఐ నమోదుచేసిన కేసులో జ్యుడిషియల్ కస్టడీ పొడిగించడంతో తీహార్‌జైలుకే కేజ్రీవాల్ పరిమితం కావాల్సి వచ్చింది. విడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా తీహార్‌జైలు అధికారులు కేజ్రీవాల్‌ను ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బావేజా ముందు హాజరుపరిచారు.

ఇదే సిబిఐ దాఖలుచేసిన కేసులో బెయిల్ పిటిషన్ దిగువ కోర్టు తిరస్కరించడంతో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్ దిగువ కోర్టు ఉత్తర్వును సవాల్‌చేసారు. ఈ పిటిషన్‌ను ఈనెల 17వ తేదీ విచారణచేస్తామని హైకోర్టు ప్రకటించింది. సుప్రీం కోర్టు ఇడి కేసులో బెయిల్ మంజూరుచేయడంపై ఆప్ స్పందించింది. ఆప్‌నేతలు అతిశి, సౌరభ్ భరద్వాజ్ సందీప్ పాఠక్‌లుమాట్లాడుతూ నిజం గెలిచిందని పేర్కొన్నారు. కేజ్రీవాల్‌కు బెయిల్ వస్తుందని బిజెపికి ముందే తెలిసిందని, అందువల్లనే ఇపుడు సిబిఐ మళ్లీ ఆయన్ను అరెస్టుచేసిందని వారు ఆరోపించారు. దీనివెనుక స్క్రీన్‌ప్లే దర్శకత్వం అంతా బిజెపి పెద్దలదేనని ఆరోపించారు.

ఇదిలా ఉండగా సుప్రీంకోర్టు మంజూరుచేసిన బెయిల్ ఉత్తర్వుల్లో ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ ఫైళ్లపై సంతకాలుచేయకూడదని, కార్యాలయానికి దూరంగా ఉండాలని స్పష్టంచేసింది. ఏ ఫైలు సంతకం చేయాలన్నా లెఫ్టినెంట్ గవర్నర్ పరిశీలనకు వెళ్లాల్సిందేనని స్పష్టంచేసింది. జస్టిస్ సంజీవ్‌ఖన్నా, దీపాంకర్ దత్తాలతో ఉన్న బెంచ్‌పై న్యాయమూర్తులు ఆయన కార్యాలయానికి వెళ్లకూడదని, ఢిల్లీ సచివాలయానికి వెళ్లకూడదని స్పష్టంచేసారు.

అధికారిక ఫైళ్లపై సంతకాలుచేయ కూడదని, ముందుగా ఎల్జీ ఆమోదం పొందాలని సూచించారు. బెయిల్‌కోసం రూ.50వేల పూచీకత్తును కేజ్రీవాల్ అందచేయాలని సూచించారు. సాక్షులను సంప్రదించకూడదని, ఈకేసుతో సంబంధం ఉన్న ఎలాంటి అధికారిక ఫైళ్లను పరిశీ లించకూడదని షరతులు విధించింది.

## వారం - వర్జ్యం

తేది : 13-07-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
సప్తమి మ.3.06, హస్త రా.7.14,
వర్జ్యం తె.4.11-5.59
దు.సా.5.48-7.28
శుభసమయం : 7.00-8.15,
సా.6.30-7.30 వరకు
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** దూరపు ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**వృషభం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. విందు, వినోదాలు. యత్నకార్యసిద్ధి.

**మిథునం:** సంఘంలో ఆదరణ పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** రుణాలు కొంత వరకు తీరుస్తారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**సింహం:** మిత్రులతో ఏర్పడిన మాటపట్టింపులు పరిష్కరించుకొంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును.

**కన్య :** కొత్త విషయాలు తెలుసు కొంటారు. సంతానం నాకు నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**తుల :** పనుల్లో ఆటంకాలు ఏర్పడిన అధిగమిస్తారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది. పనులు నెమ్మదిగా సాగుతాయి.

**ధనుస్సు:** ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. విలువైన వస్తు, వస్త్ర, ఆబరణాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** ముఖ్యమైన పనుల్లో జాప్యం జరిగిన చివరికి పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మీనం :** సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## సిబిఐ లంచం కేసు ఎఫెక్ట్

# - రైల్వే సిబ్బందికి సియూజి సిమ్‌లు

**గుంతకల్లు రైల్వే, జులై 12 ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో రోజురోజుకు సంచలనం సృష్టిస్తున్న సిబిఐ లంచం కేసు ఉదంతం అనేక నూతన పరిణామాలకు తావిస్తోంది. దక్షిణ మధ్య రైల్వే జోన్ గుంతకల్లు డివిజన్ పరిధిలోని అన్ని విభాగాలలో, ఉన్నత శ్రేణి ఉద్యోగులు మొదలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది వరకు ఇంకా చెప్పాలంటే ప్రతి రైల్వే ఉద్యోగి/కార్మికుడికి మొబైల్ ఫోన్ సియూజి సిమ్ములను పంపిణీ చేయాలని రైల్వే శాఖ నిర్ణయించినట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం. రైల్వే ఉద్యోగి వినియోగించే ప్రతి సిమ్మును రైల్వే అధికారులు తనిఖీ అధికారులు, సిబిఐ అధికారులు నిత్యం పర్య వేక్షిస్తుంటారు. తద్వారా అవినీతి, అక్రమా లకు సంబంధించి ఎవరెవరు ఎప్పుడెప్పుడు ఏఏ విషయాలు మాట్లాడు కుంటు న్నారో సులభంగా తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతోవిధానానికి శ్రీకారం చుట్టినట్లు సమాచారం. అవినీతి అక్ర మాలకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో ఈ నూతన విధానానికి రైల్వే శాఖ శ్రీకారం చుట్టింది.



డిఆర్ఎం కార్యాలయం ఎదుట జరిగిన ధర్నా, మజ్దూర్ యూనియన్ ధర్నా

# ఎన్‌పిఎస్ హఠావో.. ఓపిఎస్ బచావో..

- నినాదాలతో దద్దరిల్లిన డిఆర్ఎం కార్యాలయం..
- కారుణ్య నియామకాల్లో కొందరు వెల్ ఫేర్ ఇన్‌స్పెక్టర్ ప్రవర్తన గర్హనీయం..
- రైల్వే మజ్దూర్ యూనియన్ ఆగ్రహం..

**గుంతకల్లు రైల్వే, జులై 12 ప్రభాతవార్త** ప్రస్తుతం అమలులో ఉన్న నూతన పెన్షన్ విధానాన్ని తక్షణం రద్దు చేసి, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలనే నినాదాలతో స్థానిక డిఆర్ఎం కార్యాలయం దద్దరిల్లింది. కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి, పెన్షనర్లకు సంబంధించి కరువు భత్యం యాభై శాతం దాటినందున కేంద్ర ప్రభుత్వం తక్షణం 8వ తేదిన సంఘాన్ని ఏర్పాటు చేయాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ముక్తకంఠంతో డిమాండ్ చేసింది. జాయింట్‌ఫోరం ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్, అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయం ఎదుట మజ్దూర్ యూనియన్ భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలను నిర్వహించింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డివిజనల్ కార్యదర్శి య స్.విజయ్‌కుమార్ ప్రభుతులు మాట్లా డుతూ.. కేంద్ర ప్రభు త్వం అవ లం భిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా తూర్పారబెట్టారు. ప్రస్తుతం అమలులో ఉన్న నూతన పెన్షన్ విధానాన్ని తక్షణం రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధ రించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ, సిబ్బందికి పెన్షనర్లకు చెల్లిస్తున్న కరువుభత్యం యాభై శాతం దాటినందున, కేంద్ర వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ప్రతి ఏటా రైల్వేలో పెరుగుతున్న ఖాళీలను తక్షణమే భర్తీ చేసి కార్మికుల పని భారాన్ని తగ్గించాలన్నారు. కారుణ్య నియామకాల విషయంలో కొంత మంది వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్లు వ్యవహరిస్తున్న తీరు గర్హనీయమని వారు తమ పద్ధతులను మార్చుకోని పక్షంలో నిరసన ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శిలు బిఎం బాషా, నారాయణ, అశ్వినీ, యూనియన్ నాయకులు బాబు, రాజశేఖర్, దేవరాజు, నజీర్, రమేష్, రవీంద్రబాబు, యస్. మహబూబ్ బాషా, సుధాకర్, రమణ, సురేష్, శ్రీనివాసులు, మహిళా విభాగం ప్రతినిధులు వరలక్ష్మి, విజయబాబయి, జసంత, సునీత, త్రివేణి, అధిక సంఖ్యలో రైల్వే మజ్దూర్ యూనియన్ వెటరన్ నాయకులు మస్తాన్ వలీ, పరదేశి విజయకుమార్, రామకృష్ణ, శ్రీనివాసులు, కార్యకర్తలు, కార్మికులులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకోండి

## - రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన రామ్‌ప్రకాష్ సిసోడియా సచివాలయంలో రెవెన్యూ మంత్రిని కలిసిన దృశ్యం

**సచివాలయం,జూలై 12,ప్రభాతవార్త :** రాష్ట్ర రెవెను ్యశాఖ ప్రతే ్యక ప్రధాన కార్యదర్శి రాంప్రకాష్ సిసోడియా బాధ్యతలు చేపట్టిన సందర్భంలో మంత్రి పైవిధంగా సూచించారు. సచివాలయంలో శుక్రవారం మంత్రిని రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో ఉన్న రెవెన్యూ సాంకేతిక ఇబ్బందులను తొలగించి రైతులకు అన్ని విధాలుగా న్యాయం జరిగేలా చూడాలని మంత్రి సూచించారు. గతంలో పాలన సాగించిన ప్రభుత్వం రైతులు ఆస్తి పత్రాలపై సంబంధం లేని బొమ్మలు వేసే ప్రక్రియను నిలిపివేసి ఆస్తి హక్కులపై రైతులకు సంబంధించిన వివరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ప్రభుత్వం తీసుకునే చర్యల ద్వారా రైతులకు రెవెన్యూ శాఖపై మరింత గౌరవం పెరిగేలా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ యంత్రాంగంపై ఉందని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలపై సిసోడియాకు పలు సూచనలు మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు.

# మురుగు కాలువల ప్రక్షాళనే లక్ష్యం: మంత్రి రామానాయుడు

## పాలకొల్లు ఆవ డ్రెయిన్ గుర్రపు డెక్కతూడు నిర్మూలన పనుల ప్రారంభం



గుర్రపు డెక్కపై రసాయనాలు స్ప్రే చేస్తున్న మంత్రి

**ప్రభాతవార్త జూలై,12: పాలకొల్లు:** శుక్రవారం యలమంచిలి మండలం కొంతేరు గ్రామంలో పాలకొల్లు ఆవ డ్రెయి న్‌లో గుర్రపు డెక్క,తూడు తొలగింపుకు కొబ్బరికాయ కొట్టి డ్రోన్ ద్వారా రసా యనం చల్లే పనులను ఆయన ప్రారం భించారు. ఆయనే స్వయంగా డ్రోన్‌లో రసాయనం వేసి గాలిలోకి వదలగా డ్రెయిన్‌ల్లో చల్లింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయాన్ని, రైతు సంక్షే మాన్ని మర్చిపోయిన జగన్‌ను రైతులు కూడా శాశ్వతంగా మార్చి పోవాలని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు రైతులకు మేలు జరిగేలా మురుగు డ్రెయిన్‌లలో గుర్రపు డెక్క, తూడు నిర్మూలన పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేశారన్నారు. రాష్ట్రంలో 960 పనులకు 90 కోట్లుకు పైగా ఖర్చుపెడు తున్నామని చెప్పారు. జగన్ ఐదేళ్లలో పంట కాలువలు, మురుగు డ్రెయిన్లను నిర్లక్ష్యం చేసి అస్తవ్యస్తం చేశారిన మంత్రి రామానాయుడు ఆరోపించారు. కనీసం గుర్రపు డెక్క, తూడు, తట్టమట్టి తొలగింపు పనులు నోచుకోలేద న్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వ్యవసాయం, రైతు సంక్షేమంగా పనిచేస్తుందన్నారు. ఏప్రిల్ నెలలో గుర్రపు డెక్కతూడు నిర్మూలనకు టెండర్లు పిలిచి మే నెలలో పనులు జరగాల్సి ఉన్న గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఇప్పుడు చేయాల్సి వస్తుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రెయినేజీ ఈఈ యం.వి.వి.కిషోర్, డిఈఈ.వినోద్ చంద్, ఏఈ పి.ఉదయ శంకర్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఉన్నమట్ల కబర్ధి, నాయకులు మాతరత్నం రాజు, జిల్లెల్ల రత్నంరాజు, మామిడిశెట్టి పెద్దిరాజు, ఆరుమిల్లి చిన్ని, కడలి గోపి, పీతల శ్రీనివాస్, రుద్రరాజు సత్యనారాయణ రాజు, తాళ్లూరి సత్య శ్రీనివాస్, చిట్టూరి సీతారామాంజనేయలు, ఉన్నమట్ల ప్రేమ్‌కుమార్, బొప్పన హరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

**శ్రీకాళహస్తి, జూలై 12 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు శుక్రవారం అంకురార్పణ నిర్వహించారు. ఆలయ సాంప్రదాయాల మేరకు ధ్వజారోహణ కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, ధర్మరాజల స్వామి ఆలయ పూజారులు దయానందం పూజారి, పురుషోత్తం, సహాయకులు వేదపం డితులు అర్ధగిరి హాజరు అయి పర్యవేక్షించారు. ఆలయ ఇఓ ఎన్‌వియస్ఎన్ మూర్తి ఆదేశాలతో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున ప్రసాద్, ఉత్సవాల ఇన్‌చార్జి లక్ష్మయ్యలు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యుని సతీమణి బొజ్జల రిషితారెడ్డి, మహిళా నాయకులు కృష్ణవేణి, చంద్రమ్మ, పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్‌నాయుడు పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలను ఈ ఏడాది అత్యంత వేడుకగా నిర్వహించుటకు ధర్మకర్తల మండలి లేదు కాబట్టి ఉత్సవాల్లో ఎక్కడా ఆరోపణలు, విమర్శలు రాకకుండా ముందుజాగ్రత్త చర్యలు తతీసుకోవాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆలయాధికారులను సూచించారు. భక్తులకు కల్పించాల్సిన సదుపాయాల గురించి వివరించారు. శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ఉత్సవర్లను ఊరేగింపుగా తెచ్చారు. సాయంత్రం ధ్వజారోహణ కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. 12రోజుల పాటు శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ధర్మరాజుల స్వామి ఆలయం వద్ద కార్యక్రమాలను, ఏర్పాట్లును చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య పర్యవేక్షణలో ఉత్సవాలు ధ్వజారోహణంతో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఏడాదిలో నెలరోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాలను ధర్మరాజుల తిరునాళ్ళుగా ప్రచారం పొందింది. ప్రతి రోజూ ఆలయం వద్ద భారతపఠనం నిర్వహించారు. 12రోజుల పాటు భారీ ఎత్తున ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఆలయం వద్ద హోమాన్ని ఆలయ అర్చకులు పర్యవేక్షణలో నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రాలను ఘోషిస్తుండగా ఆలయంలోని ఈశాన్యంలో గల హోమ గుండంలో హోమాన్ని వెలిగించారు.

# అవినీతి రహితంగా పని చేయండి

## - సీమ రైల్వే డివిజనల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన విజయకుమార్




గుంతకల్లు డిఆర్ఎంగా బాధ్యతలు చేపట్టిన విజయకుమార్

**గుంతకల్లు రైల్వే, జులై 12 ప్రభాతవార్త** అవినీతి రహితంగా పని చేస్తూ డివిజన్‌కు పూర్వ వైభవాన్ని తీసుకురావడంలో ప్రతి ఒక్కరు నీతినిజాయితీ, క్రమశిక్షణ చిత్తశుద్ధి, నిబద్ధతలతో పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందని డిఆర్ఎం యం.విజయకుమార్ కోరారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ముప్పై నాల్గవ డిఆర్ఎంగా యం.విజయ్‌కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డివిజన్ ప్రస్తుత భౌగోళిక స్వరూపాన్ని డివిజనల్ పరిధిలను జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులను, డివిజన్‌లోని రైల్వే కార్యాలయల పనితీరును అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, ఆయా ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ప్రొడక్షన్ ఇంజినీర్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన ఆయన భారతీయ రైల్వే సర్వీసెస్ ఆఫ్ మెకానికల్, ఎలక్ట్రిక్ ఇంజనీరింగ్ సర్వీసెస్‌కు ఎంపికైన ఆయన 1991వ బ్యాచ్‌కు చెందిన మెకానికల్ క్యాడర్ అధికారి. విజయ్‌కుమార్ జమాల్‌పూర్‌లోని ఇండియన్ రైల్వే ఇన్స్‌ట్యూట్ ఆఫ్ మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సంస్థలో శిక్షణ పొందిన అనంతరం ఆయన దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌లోని భద్రాచలం, రామగుండంలోఏఎంఇగాను, మౌలాలి, ఖాజీపేట డీజిల్ షెడ్‌లో డిఎంఇగా, హుబ్లీ డివిజన్‌లో డిఎంఇ (పవర్)గా, రాయనపాడు వాగన్ వర్క్‌షాపు డబ్ల్యుఎంగా, చెన్నై పెరంబూర్‌లోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసిఎఫ్) డిప్యూటీ సీఎంఇగా, సికింద్రాబాద్ డివిజన్‌లో సీనియర్ డిఎంఇగా, దక్షిణ మధ్య రైల్వే సిఎంఇ కార్యదర్శిగా, తిరుపతి లాలాగూడ రైల్వే వర్క్ షాపులలో చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్‌గా, దక్షిణ మధ్య రైల్వే చీఫ్ మోటీవ్ పవర్ ఇంజనీర్‌గా, చీఫ్ రోలింగ్ స్టాక్ ఇంజనీర్‌గా, తిరువనంతపురం అదనపు డిఆర్ఎంగా, చీఫ్ టెక్నికల్ అ ధికారి/సిఎంఇ ప్లానింగ్‌గా పని చేస్తున్న విజయ్‌కుమార్ బుధవారం రైల్వే బోర్డు గుంతకల్లు డిఆర్ఎంగా నియమించడంతో ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు.

# అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాదంలో మూడవ కార్మికుడు మృతి



మృతుడు అర్జునరావు కుటుంబ సభ్యులకు సిమెంట్ ఫ్యాక్టరీ ద్వారా రూ.50 లక్షల నష్టపరిహారం చెక్కును అందజేస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

- విషమస్థితిలో విజయవాడలో చికిత్స పొందుతున్న ఇరువురు కార్మికులు
- ప్రమాద ఘటన బాధ్యులపై ఇంకా కన్ను తెరవని ప్రభుత్వ యంత్రాంగం !
- నష్టపరిహారాలు అందించిన ఫ్యాక్టరీ యాజమాన్యం

**జగ్గయ్యపేట, జూలై 12, ప్రభాతవార్త :** అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో గాయపడి విజయవాడలో చికిత్స పొందుతున్న వారిలో బూదవాడ గ్రామానికి చెందిన కార్మికుడు పరిటాల అర్జునరావు (40) మృతి చెందాడు. ఐదు రోజులపాటు నరకయాతన అనుభవించి గురువారం రాత్రి అర్జునరావు అంతిమశ్వాస విడిచాడు. దీంతో బూదవాడ గ్రామంలో ఇప్పటికే ముసురుకున్న విషాధఛాయలు మరింతగా మృతుల కుటుంబాలను, గ్రామస్థులను కలచివేశాయి. బూదవాడ గ్రామంలో తొలుత జెపి సిమెంట్స్‌గా బాలాజీ సిమెంట్స్‌గా తుదకు అల్ట్రాటెక్ సిమెంట్స్‌గా నామాంతరాలు పొందిన ఈఫ్యాక్టరీ ఆవిర్భవించాక పలు ప్ర మా దాలు జరిగినప్పటికీ ఈస్థాయిలో ఇంత తీవ్రతతో ప్రమాదం జరుగటం ఇదే ప్రథమం. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామంలోగల అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఈనెల 7వ తేదీన జరిగిన ప్రమాదం ఎన్నో కుటుంబాలకు తీరని శాపంగా మారింది. ఇప్పటి వరకు ఆవుల వెంకటేష్, బాణావత్ స్వామి మృతి చెందగా ఐదవ రోజు అర్జునరావు మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అర్జునరావు మరణ సమాచారం తెలుసుకున్న మాజీఎంఎల్ఏ సామినేని ఉదయభాను మృతుని పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. అలాగే జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బూదవాడ గ్రామానికి వెళ్ళి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. కారక సిమెంట్ ఫ్యాక్టరీ ద్వారా రూ.50 లక్షల నష్టపరిహారం చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. తన సంతాపాన్ని తెలియజేసి అర్జునరావుకు శ్రద్ధాంజలి ఘటించారు. సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ఫ్యాక్టరీ యాజమాన్యం నష్టపరిహారాలను అందజేసింది.

నందిగామ ఆర్‌డిఓ ఏ రవీంద్రరావు పరిహార చెక్కులను శుక్రవారం పంపిణీచేశారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.25 లక్షలు, స్వల్పగాయాల పాలైన వారికి రూ.5 లక్షలు వంతున అందజేశారు.

ఉత్తరప్రదేశ్‌కు చెందిన కార్మికులు అరవింద్ యాదవ్, షుభాన్‌సోని, గుడ్డు కుమార్‌లకు రూ.5 లక్షలు, జార్ఖండ్‌కు చెందిన రవికుమార్ విశ్వకర్మకు, బీహార్‌కు చెందిన వివేక్ సింగ్, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన డినేష్‌కుమార్, నాగేంద్ర చౌరాసియాకు రూ.25 లక్షల వంతున పరిహార చెక్కులను ఆర్‌డిఓ నేరుగా వారి వద్దకు వెళ్ళి పంపిణీచేశారు.

# స్వేచ్ఛాయుత జర్నలిజానికి దోహదపడాలి

## - డిజిపిని కలిసిన 'పెన్' సంఘ నేతలు



డిజిపి ద్వారకా తిరుమలరావును మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టుల నేతలు

**అమరావతి, జూలై 12, ప్రభాతవార్త ప్రతినిధి:** పత్రికా స్వేచ్ఛకు పెద్దపీట వేయాలని, స్వేచ్ఛాయుత జర్నలిజానికి దోహదపడాలని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్) సంఘ నేతలు రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావును కోరారు. డిజిపి కార్యాలయంలో ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పూలమొక్కను అందిం చారు. ఈసందర్భంగా పెన్ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘ కార్యదరనఇశ బడే ప్రభాకర్ మాట్లాడారు.

## రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శిగా సిసోడియా



**విజయవాడ, జులై 12, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వ రెవెన్యూశాఖ( భూములు, విపత్తుల నిర్వహణ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్) ప్రత్యేక ప్రధాన కార్య దర్శిగా ఆర్పీ సిసోదియా బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఉదయం సచివాలయంలోని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి చాంబర్‌లో ఆయన బాధ్యతలు స్వీకరించారు.


**VIJAYAWADA MUNICIPAL CORPORATION**

**'E' Procurement Notice No.07/VMC/CDB/2024-25, Dt.12-07-2024**

Roads, HDPE, Water supply, UGD lines, outfall drains, sewer pumping main, RFP for selection of Professional Firm For Implementation Of Financial Management Services In VMC (Total 34 works)-Est. Amount.439.39 Lakhs.

**All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of**

Further details and any corrigendum can be seen **@www.tender.apeprocurement.gov.in.** Offline tender RFP can be seen @ **http://www.ourvmc.org/engg/gentenders.asp** from dt.16.07.2024.

**Sd/- For COMMISSIONER**



राष्ट्रीय डिज़ाइन संस्थान

**నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్**

ఆంధ్ర ప్రదేశ్ • आंध्र प्रदेश • Andhra Pradesh

(భారత ప్రభుత్వ పరిశ్రమ మరియు వాణిజ్య మంత్రిత్వ శాఖ DPIIT అధీనంలోని జాతీయ ప్రాముఖ్యత గల స్వతంత్ర ప్రతిపత్తి సంస్థ)

**నియామకపు ప్రకటన సం.NID AP/RECT./2024/R-01** **తేది: 26.06.2024**

ది నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ఆంధ్రప్రదేశ్, భారత ప్రభుత్వ పరిశ్రమ మరియు వాణిజ్య మంత్రిత్వ శాఖ, పరిశ్రమ మరియు అంతర్గత వర్తకాభివృద్ధి విభాగం అధీనంలో స్థాపించబడిన జాతీయ ప్రాముఖ్యత గల స్వతంత్ర ప్రతిపత్తి గల బహుళ-అధ్యయన డిజైన్ సంస్థ. ఈ క్రింద పేర్కొన్న స్థానాల భర్తీకి అర్హులైన భారతీయ పౌరుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి.

| క్ర.సం. | ఉద్యోగం పేరు | పే లెవెల్ | కేటగిరీ/ఉద్యోగాల సంఖ్య/నియామక విధానం |
|---|---|---|---|
| 1 | ప్రిన్సిపల్ డిజైనర్ | 13 | UR-01 సంక్షిప్త గడువు కాంట్రాక్ట్ |
| 2 | ప్రిన్సిపల్ టెక్నికల్ ఇన్‌స్ట్రక్టర్ | 11 | UR-01 సంక్షిప్త గడువు కాంట్రాక్ట్ |
| 3 | సీనియర్ టెక్నికల్ ఇన్‌స్ట్రక్టర్ | 10 | UR-01 సంక్షిప్త గడువు కాంట్రాక్ట్ |
| 4 | ఫెకల్టీ | 10 | SC-01 సంక్షిప్త గడువు కాంట్రాక్ట్ |
| 5 | డిప్యూటీ రిజిస్ట్రార్ | 11 | UR-01 ప్రత్యక్ష నియామకం |
| 6 | అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ | 10 | UR-01 ప్రత్యక్ష నియామకం |
| 7 | సీనియర్ అసిస్టెంట్ లైబ్రేరియన్ | 7 | UR-01 ప్రత్యక్ష నియామకం |
| 8 | సీనియర్ సూపరింటెండెంట్ | 7 | UR-02 ప్రత్యక్ష నియామకం/డిప్యూటేషన్ |
| 9 | అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ | 7 | UR-02 డిప్యూటేషన్/ప్రత్యక్ష నియామకం |
| 10 | సూపరింటెండెంట్ | 6 | UR-03 డిప్యూటేషన్/ప్రత్యక్ష నియామకం |
| 11 | సీనియర్ అసిస్టెంట్ | 6 | UR-01 డిప్యూటేషన్/ప్రత్యక్ష నియామకం |
| 12 | సీనియర్ లైబ్రరీ అసిస్టెంట్ | 5 | UR-01 డిప్యూటేషన్/ప్రత్యక్ష నియామకం |
| 13 | సీనియర్ అసిస్టెంట్ | 5 | UR-05, OBC-01, డిప్యూటేషన్/ప్రత్యక్ష నియామకం |
| 14 | అసిస్టెంట్ | 4 | UR-02, OBC-01, ప్రత్యక్ష నియామకం |
| 15 | అసోసియేట్ సీనియర్ టెక్నికల్ ఇన్‌స్ట్రక్టర్ | 7 | UR-01, OBC-01, ప్రత్యక్ష నియామకం |
| 16 | అసోసియేట్ సీనియర్ డిజైన్ ఇన్‌స్ట్రక్టర్ | 7 | UR-02, ప్రత్యక్ష నియామకం |
| 17 | డిజైన్ ఇన్‌స్ట్రక్టర్ | 6 | UR-02, ప్రత్యక్ష నియామకం |
| 18 | టెక్నికల్ ఇన్‌స్ట్రక్టర్ | 6 | UR-02, ప్రత్యక్ష నియామకం |
| 19 | సీనియర్ ఇంజనీర్ (LBM) | 10 | UR-01, ప్రత్యక్ష నియామకం |
| 20 | అసిస్టెంట్ ఇంజనీర్ (IT) | 6 | UR-01, ప్రత్యక్ష నియామకం |
| 21 | సూపర్‌వైజర్ (ఎలక్ట్రికల్) | 5 | UR-01, ప్రత్యక్ష నియామకం |
| 22 | టెక్నికల్ అసిస్టెంట్ | 5 | UR-02, ప్రత్యక్ష నియామకం |

ప్రామాణిక అశక్తతలతో ఉన్న వ్యక్తులకు అన్ని స్థానాలు తగినవిగా గుర్తింపబడినవి. సంస్థ వెబ్‌సైట్ పై ఉన్న లింక్ ద్వారా ఆసక్తి మరియు అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ మాత్రమే దరఖాస్తు చేయవచ్చును. తదుపరి వివరాలు, తాజా విషయాలు మరియు సవరణలు ఏవైనా మా వెబ్‌సైట్ www.nid.ac.in/careers పై మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ఆన్‌లైన్ అప్లికేషన్ విండో తెరిచి ఉంటుంది.

CBC 05218/12/0004/2425

సం/- చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, NID AP


# గన్నవరంలో టెర్మినల్ నిర్మాణం తొమ్మిదినెలల్లో పూర్తి : ఎంపి కేశినేని చిన్ని



04 జివిఆర్‌యం 12 : విమానాశ్రయంలో టెర్మినల్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న యంపి కేశినేని చిన్న, ఎమ్మెల్యే వెంకట్రావ్

**గన్నవరం (కృష్ణా), జులై 12, ప్రభాతవార్త :** గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో సుదీర్ఘంగా సాగుతున్న అంతర్జాతీయ టెర్మినల్ నిర్మాణ పనులను తొమ్మిదినెలల కాలంలో పూర్తిచేస్తామని విజయవాడ యంపి, గన్నవరం విమానాశ్రయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు కేశినేని చిన్ని ధీమా వ్యక్తం చేసారు. శుక్రవారం ఉదయం గన్నవరం విమానాశ్రయం అభివృద్ధి కమిటీ సమావేశం విమానాశ్రయంలోని సమావేశ మందిరింలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌తో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా విమానాశ్ర అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న అంతర్జాతీయ టెర్మినల్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు జాప్యంపై ఆరా తీసారు. నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని అసంతృప్తి వ్యక్తం చేసారు. పనుల జాప్యంపై కాంట్రాక్టర్‌ల నిర్లక్ష్యం ఉంటే కాంట్రాక్టర్‌లను మార్చాలని సూచించారు. ఈసందర్భంగా చిన్ని మాట్లాడుతూ వైసిపి గత ఐదేళ్ళపాలనలో విమానాశ్రయంలో నిర్మాణ పనులను నిలిపివేసారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం వేగవంతంగా పనులు పూర్తి చేసి తొమ్మిదినెలల్లో టెర్మినల్ భవనాన్ని వినియోగంలోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరం విమానాశ్రయం నుండి విదేశీ సర్వీసులు పెంచాల్సి ఉందన్నారు. ఇక్కడి నుండి విదేశాలకు విమానసర్వీసులు పెరిగితే అమరావతి పరిసర ప్రాంతాల్లోనూ, మల్లవల్లి పారిశ్రామికవాడలోనూ పరిశ్రమలు పెరుగుతాయన్నారు. విదేశీవిమానసర్వీసుల పెంచేందుకు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుతో మాట్లాడి గన్నవరం నుండి నేరుగా విదేశాలకు విమానసర్వీసులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

వార్త

రేపటి భయాలను గురించి విచారిస్తూ కూచుంటే ఈనాటి ఆనందాలు చేజారిపోతాయి.

-అరిస్టాటిల్

# ప్రశ్నార్థకంగా ప్రజారోగ్యం!


జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే ఆశయం, లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నో లక్షలకోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితం చేకూరడం లేదు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామ సీమల్లో ఆరోగ్యపరిస్థితి ఆందోళనకరంగానే ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఇన్నేళ్లు దాటిపోయినా కనుచూపుమేరలో కన్పించడం లేదు. ఇప్పటికీ కోట్లాది మంది సకాలంలో వైద్యసహాయం అందక వచ్చీరాని నాటువైద్యులబారిన పడుతున్నారు. ఇప్పటికీ భారత్‌లో దాదాపు నలభైఏడుకోట్ల మందికిపైగా అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మరొకపక్క మందుల వినియోగం రాను రాను పెరిగిపోతున్నది. దేశంలో మధ్యతరగతి వారు పెట్టే ఖర్చులో దాదాపు డెబ్భైశాతంపైగా మందుల కొనుగోళ్లకే ఖర్చు చేస్తున్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని నకిలీ, నాసిరకం మందులు విస్తరించిపోతున్నాయి. మొన్న హైదరాబాద్‌లో దాదాపు యాభైలక్షల రూపాయల విలువైన నాసిరకం మందులను అధికారులు పట్టుకున్నారు. గత రెండు, మూడు సంవత్సరాలుగా నిందితులు ఈ నాసిరకం మందులు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఆ మందులతో ఎన్ని లక్షలమంది అనారోగ్యం పాలయ్యారో చెప్పలేని పరిస్థితి. వాస్తవంగా పట్టుబడుతున్న నకిలీ, నాసిరకం మందులు సరఫరా అవుతున్న దాంట్లో పదిశాతంకూడా ఉండకపోవచ్చునని వైద్యవర్గాలు కూడా అంచనా వేస్తున్నాయి. దేశంలో దాదాపు ఇరవైఐదువేల రకాలకుపైగా మందులు నమోదైతే అంతకు రెట్టింపుస్థాయిలో నకిలీ, నాణ్యతలేని మందులు సరఫరా అవుతున్నట్లు చెప్తున్నారు. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న నకిలీ నాసిరకం మందులు ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడంవల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. ఇలా నకిలీ మందులు వాడడంతో గతంలో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. దీనిపై ప్రభుత్వం కూడా చర్యలు తీసుకున్నది. ముంబాయిలో నాసిరకం మందులతో డజన్ మందికిపైగా మరణించడంతో అప్పటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను, అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో ఆనాడే స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలో ఆయన ఎన్నోప్రతిపాదనలు చేశారు. అవి కాగితాలకే పరిమితమైపోయాయి. ఈ నకిలీ మందుల వల్ల జరుగుతున్న దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? వాడిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీమళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల రోగి ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నాడు. అసలు వైద్యఆరోగ్యం విషయంలో నిర్దిష్టమైన ప్రణాళిక, ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. దేశంలో వైద్యరంగం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో మొన్నటి కరోనా రక్కసి విజృంభణలో బయటపడింది. మందుల సంగతి అటుంచి కనీస మౌలిక వసతులు లేక, ఎందరి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. చివరకు ప్రాణవాయువు అందక ప్రాణాలు కోల్పోయారంటే అర్థం చేసుకోవచ్చు. కనీసం కరోనా నేర్పిన గుణపాఠం నుంచి అయినా పాలకులు ఆ కోణంలో ఆలోచించి అడుగులు వేయకపోవడం దురదృష్టకరం. ఇప్పటికే మందులు, సిబ్బంది కొరత తీవ్రంగానే ఉంది. దేశవ్యాప్తంగా గత నెలరోజులుగా విస్తరిస్తున్న విషజ్వరాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో డెంగ్యూ వ్యాధి ప్రబలిపోతున్నది. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా ఈవ్యాధిమానవాళిపై పంజా విసురుతున్నది. దాదాపు నలభైకోట్ల మంది ఈ వ్యాధిబారిన పడుతున్నారని అందులో నలభైవేల మందికిపైగా అసువులు కోల్పోతున్నట్లు అంచనా. ఆసియా ఖండంలోనే ఇది అధికంగా విస్తరిస్తున్నది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఈవ్యాధితో బాధపడుతున్నవారు లక్షల సంఖ్యలో ఉన్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో ఈ వ్యాధిని సకాలంలో గుర్తించలేకపోతున్నారు. ఈ వ్యాధి ముదిరి ప్రాణాలకు ముప్పు తెస్తున్నది. ఇక ఈ వ్యాధికి సంబంధించి వైద్యవిషయంలో కూడా ఒక స్పష్టత లేదని చెప్పొచ్చు. అన్నిటికంటే డెంగ్యూ వ్యాధికి ఇప్పటివరకు కచ్చితమైన ఔషధం, టీకా లేకపోవడంతోనే ఈ విస్తరణను అడ్డుకోలేకపోతున్నారు. ఈ వ్యాధితోపాటు స్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యా లాంటివ్యాధులు ప్రబలిపోతున్నాయి. దారిద్ర్యరేఖకు దిగువనున్న బడుగువర్గాల కుటుంబాలకు వైద్యం అంతంత మాత్రమే. గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ తోచిన మందులు ఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలో లేరు. కనీసం మందుల పేర్లు కూడా రాయలేనివారు డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్న చిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హతలేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సలో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ పరిస్థితి అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. రాబోయే రోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్టపరిస్థితులను ఎదుర్కోబోతున్నట్లు వైద్యనిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు ఇప్పటికైనా గత అనుభవాలతో పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి.

విజయమే అంతిమ లక్ష్యమూ కాదు, అపజయం మరణమూ కాదు. రెండింటి కంటే ముఖ్యమైంది ధైర్యం.



డబ్ల్యు. ఎమర్సన్

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.



సోక్రటీస్

# దేవుళ్లకే 'శఠగోపాలు'!

**దేవాలయాలకు ధర్మకర్తలను నియమించేటప్పుడు వ్యక్తిగత చరిత్రను, సేవాధర్మనిరతిని పరిగణనలోకి తీసుకోవాలి. దేవాలయ ఆస్తులను పరిరక్షించే ఉద్యమంలో భాగస్వాములు అవుతామన్న విశ్వాసం ఉన్నవారిని ధర్మకర్తలుగా నియమిస్తే కొంతవరకైనా ఈ ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది. ఇప్పటికే అందరూ కలిసి దేవాదాయ వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ నిర్వాకం చూసి తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు సద్వినియోగం కావడం లేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో పాలకులు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి.**

దామెర్ల సాయిబాబ

భారతీయ సంస్కృతికి మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు రానురాను నేడు దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీఉన్నా అల్లుడినోట్లోశని అన్నట్లు వేలాది కోట్ల రూపాయల ఆస్తిపాస్తులున్నా నిత్య పూజలకు కూడా నోచుకోలేక కనీసం దీపం పెట్టే దిక్కులేక కళావిహీనంగా ఎన్నో ఆలయాలు జీర్ణావస్థకు చేరుకుంటున్నాయి. రాజకీయ అవసరాల కోసం దేవుడిని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్టసంప్రదాయం ఆరంభమైనప్పటి నుంచి దేవాలయాల వ్యవస్థ పతనం ప్రారంభమైందని చెప్పొచ్చు. పవిత్రమైన హిందూదేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరిగిపోతున్న కొద్దీ దేవుళ్లకు, భక్తులకు కష్టాలు పెరిగిపోతున్నాయి. ఎన్నోసార్లు ఈ విషయంలో హిందూధర్మాచార్యుల సభ ఆందోళన వ్యక్తం చేసింది. దేవాలయాలపై వచ్చే ఆదాయం దైవప్రచారానికి, ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని కొందరు పీఠాధిపతులు, మఠాధిపతులు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేశారు. దేవాలయ ఆస్తులను కాపాడేందుకు ఒక ఉద్యమం చేపట్టాల్సిన అవసరం వస్తుందని కూడా పెద్దలు ప్రకటించారు. కానీ ఎవరు ఎంత అరిచి గీపెట్టినా, ఎన్ని హెచ్చరికలు చేసినా దేవుళ్ల ఆస్తులు దుర్వినియోగాన్ని నివారించలేకపోతున్నారు. ఒర్లిఒర్లి వారుపోతారు, వండుకతిని వీరు పోతారు అన్నట్లుగా ఉంది పరిస్థితి. గతంలో ఎన్నో విదేశీ దాడులను ఎదుర్కొని మరెన్నో ఆటుపోట్లు తట్టుకున్న దేవుళ్లు, ఇప్పుడు స్వజనుల దోపిడీలను, దుర్మార్గాలను నిర్మూలించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ముప్పైఆరువేలకుపైగా దేవాలయాలు ఉంటే అందులో నాలుగోవంతు దేవుళ్ల నిత్యపూజలు అందుకోలేకపోతున్నారని చెప్పొచ్చు. ఆస్తులను స్వాహా చేయడమేకాదు, వందలాది సంవత్సరాల చరిత్రగల అపురూప శిల్పకళాఖండాలున్న దేవాలయ ప్రాంగణాల నుంచి విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్తనిధుల కోసం నిరాటంకంగా తవ్వకాలు జరిగిపోతున్నాయి. ఈ ముఠాలు అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడినా, అంతంత మాత్రం చర్యలు తీసుకొని చేతులు దులుపుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా దేవుళ్లను, ఆస్తులను పరిరక్షించుకోవాల్సిన దేవాదాయశాఖ కానీ, పాలకులు కానీ అంతగా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. జీతభత్యాలపై ఉన్న శ్రద్ధ దేవుళ్ల ఆస్తులకు ఉండడం లేదు. దేవాలయాల భూములెన్ని? భవనాలు ఎన్ని? ఎవరి ఆధీనంలో ఉన్నాయి? వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? తదితర వివరాలను దేవాదాయ శాఖ వద్ద స్పష్టంగా లేవనే చెప్పొచ్చు. కొన్ని తెలిసినా రకరకాల కారణాలతో నోరు విప్పరు. ప్రభుత్వం చెప్పే లెక్కల ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో మూడులక్షల డెబ్భైవేల ఎకరాలవరకు దేవాలయ భూములున్నట్లు అనధికార అంచనా. ఇందులో తెలంగాణ ప్రభుత్వానికి ఎనభైవేల ఎకరాలకుపైగా భూములున్నాయి. గతంలో ఈ భూములకు రికార్డులు ఎంతో పకడ్బందీగా నిర్వహించేవారు. ఆదాయం, ఖర్చులు ఇతర వివరాలన్నీ నమోదు చేయడమేకాక జమాబందిరూపంలో తనిఖీలు కూడా నిర్వహించేవారు. ఇప్పుడు రికార్డుల్లో ఏమైనా రాస్తున్నారేమోకానీ అవి ఏమేరకు వాస్తవమో ప్రశ్నార్థకమే. దేవాలయాల భూములకు సంబంధించి నిజాం కాలంలో ఒకనిర్దిష్ట పద్ధతిలో నమోదయ్యేవి. హైదరాబాద్ రెగ్యులేషన్స్ కింద 1349 ఫస్లీ నుంచి తెలంగాణలో మొత్తం దేవాలయ భూములు, వాటిపై వస్తున్న ఆదాయం తదితర అంశాలన్నీ నమోదు చేసేవారు. ఆదాయ ఖర్చులకు సంబంధించి ఆర్డిఓ స్థాయి అధికారితో జమాబంది రూపంలో పరిశీలించేవారు. దేవుని సొమ్ము ఏమాత్రం భోంచేసినట్లు తేలినా శిక్షలు తీవ్రంగా ఉండేవి. అప్పటివరకు అమలులో ఉన్న

## ఒక్క మాట

మద్రాస్ యాక్టును ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరంకూడా కొనసాగించారు. 1966 పివి నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 17/66చట్టంద్వారా తెలంగాణ, ఆంధ్ర దేవాదాయ శాఖలను కలిపివేశారు. అప్పటివరకు అంతోఇంతో రికార్డులు ఉండేవి. రానురాను భూములు అన్యాక్రాంతం కావడం ఆక్రమణలు పెరిగిపోవడం దీనికితోడు సంక్షేమం పేరుతో వివిధ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇష్టానుసారంగా దేవుళ్ల భూములను కేటాయించడంతో పరిస్థితి అదుపు తప్పింది. హైదరాబాద్ నడిబొడ్డులో అత్యంతవిలువైన 540 ఎకరాలకుపైగ భూమిని 99సంవత్సరాలకు నామమాత్రం వహిస్తూ ఒక ఆయిల్ కంపెనీకి లీజ్‌కుఇచ్చారు. అయితే లీజ్ ఒప్పందాలను ఉల్లంఘిస్తూ ఆ కంపెనీ ఏకంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రారంభించడంతో స్థానిక ప్రజలు ఎండోమెంట్ శాఖ దృష్టికి తీసుకురావడంతో న్యాయస్థానాలను ఆశ్రయించారు. సుప్రీంకోర్టు వరకు నడిచిన ఈ కేసులో ఆ భూమి ఎండోమెంట్ శాఖపరమైంది. ఇప్పుడు ఆభూమిపై కొందరు పెద్దలు కన్నువేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక్కడా అక్కడ అనికాదు. తెలుగు రాష్ట్రాల్లో దేవాలయాలకు చెందిన దాదాపు ముప్పైవేల ఎకరాల భూములు అన్యాక్రాంతమైనట్లు చెప్తున్నారు. ఇకపోతే భక్తులు సమర్పించుకునే కోట్లాది రూపాయల కానుకలు కొన్నిచోట్ల పక్కదారి పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. దేవుళ్ల హుండీలకే కన్నాలుపడుతున్నాయి. ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న తిరుమల తిరుపతి వెంకన్న కూడా ఈ అవినీతిపరుల నుంచి తప్పించుకోలేకపోతున్నారు. పేరుకే అది స్వతంత్ర సంస్థ. వాస్తవంగా రాష్ట్రంలో అధికారంలోఉన్న నాయకులు ఏదిఆదేశిస్తే అది జరగాల్సిందే. ఇప్పుడు తాజాగా తిరుమల తిరుపతి దేవస్థానంలో భారీగా అక్రమాలు జరిగాయని, కోట్లాది రూపాయలు అన్యాక్రాంతమయ్యాయని నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ముఖ్యంగా మొన్నటి వరకు కార్యనిర్వహణ అధికారిగా పనిచేసిన ధర్మారెడ్డిపై సమగ్ర విచారణకు రాష్ట్రప్రభుత్వం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. వాస్తవంగా ధర్మనిష్టాపరులు, నీతినిజాయితీకి నిలువుటద్దంగా ఉండేవారు పాలనామండలిలో ధర్మకర్తలుగా ఉంటే ఇంత భారీఎత్తున అవకతవకలకు అవకాశం ఉండకపోవచ్చుననే అభిప్రాయాలను తోసిపుచ్చలేం. అధికారులతో ఇలాంటి ప్రమాదం ఉంటుందనే దేవుళ్ల ఆస్తులను కాపాడేందుకు, భక్తులు సమర్పించుకునే ప్రతిపైసా సద్వినియోగం చేసేందుకు ఎంతో ముందు చూపుతో మన పెద్దలు ధర్మకర్తల వ్యవస్థను ఏనాడో ఏర్పాటుచేశారు. ఎలాంటి జీతభత్యాలు లేకుండా లాభాపేక్ష లేకుండా దేవుని సేవలో తరించిపోవాలనే ఆశయాలు ఉన్నవారిని భూవిరాళాలు సమర్పించుకున్నవారిని ధర్మకర్తలుగా నియమించేవారు. వారు ఎంతో నీతినియమ నిష్టలతో భక్తివిశ్వాసాలతో సత్ప్రవర్తనలతో ప్రజలకు ఎంతో అనుకరణీయంగా, ఆదర్శంగా ఉండేవారు. కానీ పంచాయతీరాజ్ వ్యవస్థ వచ్చిన తర్వాత గ్రామరాజకీయాలు చోటుచేసుకోవడంతో ఆ ప్రభావం దేవాదాయ వ్యవస్థపై పడింది. ధర్మకర్తల మండళ్లు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోయాయి. వ్యక్తిగత గుణాలు, దైవచింతన, వంటి ఉత్తమ గుణాలను పరిగణనలోకి తీసుకోకుండా తమ అనుయాయులు, పార్టీ కార్యకర్తలను ఎన్నికల్లో నిలబడలేనివారు, నిలబడినా ప్రజలచే తిరస్కరించబడినవారిని ధర్మకర్తల మండలిలో నింపడం ప్రారంభమైనప్పటి నుంచి ఆలయ వ్యవస్థ భ్రష్టుపట్టిందని చెప్పకతప్పదు. ఈ పదవులను ఉపయోగించుకొని దేవుళ్ల సొమ్మును స్వాహా చేసిన పెద్దలు ఎందరో ఉన్నారు. దేవుళ్లను ఉపయోగించుకొని తమ వ్యాపారాలను విస్తరించుకునే వారుకూడా లేకపోలేదు. ఒక్కమాటలో చెప్పాలంటే వీరిసహకారం, అధికారుల తోడ్పాటు లేకుండా దేవుడి సొమ్ము అక్రమ మార్గాలవైపు వెళ్లడం అంత సులభం కాదు. ఒకపక్క దేవునిపై భక్తివిశ్వాసాలు పెరిగి భక్తులు ఎంతగా పెరుగుతున్నారో దేవుని సొమ్ము భోంచేసే కార్యక్రమంకూడా అంతగా పెరుగుతున్నది. పేర్లురాసి వారిని ఇబ్బందిపెట్టడం ఎందుకుకానీ ఎవరెవరు, ఏయే కార్యక్రమాల్లో పాల్గొన్నారో దేవుని సొమ్ము ఎంతెంత భోంచేశారో భక్తులకు తెలియందికాదు. ఇప్పటికైనా పాలకుల శ్రద్ధ తీసుకొని దేవాలయ ఆస్తులు కాపాడే విషయం మాటల్లో కాకుండా చేతల్లో చూపితే దేవుళ్లకు ఎంతోసేవ చేసినవారవుతారు. అలాగే దేవాలయాలకు ధర్మకర్తలను నియమించేటప్పుడు వ్యక్తిగత చరిత్రను, సేవాధర్మనిరతిని పరిగణనలోకి తీసుకోవాలి. దేవాలయ ఆస్తులను పరిరక్షించే ఉద్యమంలో భాగస్వాములు అవుతామన్న విశ్వాసం ఉన్నవారిని ధర్మకర్తలుగా నియమిస్తే కొంతవరకైనా ఈ ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది. ఇప్పటికే అందరూ కలిసి దేవాదాయ వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ నిర్వాకం చూసి తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు సద్వినియోగం కావడం లేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో పాలకులు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి. ●

# ప్రజావాక్కు



### ఎమర్జెన్సీ రోజులు

ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులను తమ పార్టీలో నిసిగ్గుగా చేర్చుకుంటున్నారు. పదవుల కోసం, డబ్బుల కోసం ఆశపడివీరు కూడా అధికారబిజెపిలో చేరుతున్నారు. తమ మాటవినని వారిని వేధిస్తున్నారు, బెదిరిస్తున్నారు. అక్రమ కేసులు బనాయించి జైళ్లలో కూర్చోబెడుతున్నారు. పాత్రికేయులపై ఆంక్షలు విధిస్తున్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీ అనేదిలేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు. యాభై యేళ్లక్రితం ఎమర్జెన్సీ కాలం ఎలా ఉందో ఇప్పుడూ అలానే ఉంది. దీనికన్న ఆనాటి రెండేళ్ల ఎమర్జెన్సీ కాలమే నయం. ఆ టైంలో ఇందిరాగాంధీ నిరుపేదలు, మధ్యతరగతి ప్రజల జోలికి పోలేరు. ఇప్పుడున్న మోడీ ప్రభుత్వం వీరిని వదలటం లేదు.

-మిథునం, హైదరాబాద్

### అందరు విజేతలు కాలేరు

రాజకీయ నాయకులు ఎన్నికల్లో, క్రీడాకారులు ఆటలో గెలుపొందాలని చాలా కష్టపడతారు. అయితే కష్టపడిన వారందరు గెలవలేరు. పోటీపడిన ఇద్దరిలోఒకరే గెలుస్తారు. మరొకరు ఓడతారు. గెలిచిన వారు పొంగిపోతారు. ఓడిన వారు కుంగిపోతారు. సహజంగా జరిగేది ఇదే. అయినా పోటీలో ఓడినా చెదరని చిరునవ్వుతో ప్రశాంతంగా ఉండేవారిని స్థితప్రజ్ఞులు అంటారు. ఇలాంటి వారికి ఎన్ని ఓటమిలు ఎదురైనా చెక్కు చెదరదు. ఆత్మవిశ్వాసాన్ని కోల్పోరు. ఏదో ఒక రోజు విజేతగా నిలుస్తామనే నమ్మకంతో ఉంటారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### పన్నుశ్లాబుల్లో మార్పులు ఉన్నాయా?

కేంద్రప్రభుత్వం మరో రెండు వారాల్లో ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టబోతున్నారు. ఈసారైనా పన్ను చెల్లింపుదారులకు ఊరట కలుగుతుందని ఆశిస్తున్నారు. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కల్పించే నిర్ణయాలు ఆర్థికమంత్రి ప్రకటిస్తారని కోటిఆశలతో చూస్తున్నారు. ప్రధానంగా డిమాండ్ చేస్తున్న అంశంపన్ను మినహాయింపు పరిమితిని రూ.8.5లక్షలకు పెంచాలని మధ్యతరగతి ప్రజలు ముఖ్యంగా ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగిస్తుందని అనుకుంటున్నారు.

-దాసం వెంకటరెడ్డి, కర్ణాటక

### ఈసారి అంత ఈజీ కాదు

పది సంవత్సరాలపాటు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ ఇష్టానుసారం పాలన చేసిన మోడికి ఇక ఇప్పుడు ఇలా చేయడానికి ఉండదు. ఎందుకంటే కేంద్రంలో ఏర్పడినది బిజెపి ప్రభుత్వం కాదు. సంకీర్ణ ప్రభుత్వం. ప్రభుత్వంతో ఉన్న మిత్రపక్షాల వారు చెప్పినట్టు నరేంద్రమోడీ నడుచుకోవలసి ఉంటుంది. వారి సలహాలు, సూచనలు పాటించవలసి ఉంటుంది. వారి డిమాండ్లను ఒప్పుకోవలసిఉంటుంది. లేకుంటే వారు అలకపాన్పు ఎక్కడం ప్రభుత్వానికి రాంరాం చెప్పటం ఖాయం. మిత్రపక్ష పార్టీల్లో స్థిరత్వం లేనివారు రంగులు మార్చే ఊసరవెల్లులు. నీతిమాలిన వారుకూడా ఉన్నారు. ఇలాంటి వారితో కలిసి ప్రభుత్వాన్ని నడపడం మోడీకి అంత సులభం కాదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఓటమికి ఇవిఎంలే కారణమా?

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తన పార్టీఓటమికి ఇవిఎంలు కారణమని ట్యాంపరింగ్ జరిగిందని అనుమానాలు వ్యక్తం చేయడం చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004, 2009 అసెంబ్లీ పార్లమెంట్ ఎలక్షన్లలో ఇవిఎంలనే వాడారు. అప్పుడు జగన్ మోహన్‌రెడ్డి తండ్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి రెండు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. అది ఆయన మరచినారా? 2019 ఎన్నికల్లో విభజన ఆంధ్రప్రదేశ్‌లో 15 సీట్లతో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. అది మరిచారా? ఈ ప్రజాస్వామ్యదేశంలో ప్రజలే న్యాయనిర్ణేతలు. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజాతీర్పును గౌరవించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, మునగాల, సూర్యాపేటజిల్లా

### విలీనం చేయాలి

ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన ఎయిడెడ్ పాఠశాలలు ప్రస్తుతం చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు లేక కళావిహీనంగా మారిపోయాయి. ప్రస్తుతం ఈపాఠశాలల్లో చదువుకోవడానికి ఎవరూ ఇష్టపడడం లేదు. ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వ పాఠశాలలో విలీనంచేయాలి. అలాగే బోధన, బోధనేతర సిబ్బందిని కూడా విలీనం చేయాలి. ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలి. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం లభిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలనే ప్రభుత్వ లక్ష్యం కూడా నెరవేరుతుంది. కనుక ప్రభుత్వం ఈ చర్య చేపట్టాలి.


-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# రాజకీయాలకు మాత్రమే పరిమితమవుతున్న పాలన

జోస్యుల వేణుగోపాల్

స్వాతంత్ర్యం వచ్చిన 77 సంవత్సరాల తర్వాత కూడా దేశవ్యాప్తంగా ఎన్నోరంగాల్లో పరిష్కరించబడని సమస్యలు 80శాతానికి మించేఉన్నాయన్నది జగమెరిగిన సత్యం. ఒకప్పుడు ఎన్నికలకు ముందువెనుక కలిపి ఆరునెలల సమయం మాత్రమే రాజకీయాల్లో గెలుపు ఓటముల గురించి చర్చించినా, వెచ్చించినా మిగతా సమయం ప్రతిపక్షం సమస్యలపైన, అధికార పక్షం, అధికార యంత్రాంగం పరిపాలనపైన దృష్టిసారించేది. దశాబ్దాలుగా అభివృద్ధి అనేది ఎప్పుడూ నత్తనడకే నడిచినా వ్యక్తిగత కక్షలకు తావుండేది కాదు. కానీ నేడు గ్రామీణ ప్రాంతాలు మొదలు, కేంద్రపాలిత ప్రాంతాల దాకా చిన్న పెద్ద రాజకీయ నాయకులందరూ కక్షలతో రగిలిపోతూ, గత ప్రభుత్వాల నిర్ణయాలను తిరగదోడడమే పనిగా, గతంలో జరిగిన తప్పిదాలను ఎత్తిచూపుతూ తమ వైఫల్యాలన్నింటిని కప్పిపుచ్చుతూ తమ వైఫల్యాన్ని గతపాలకులపై నెట్టడం, ఎన్నో కోట్లు ప్రజాధనం వెచ్చించి వారు నిర్మించినవన్నీ పడగొట్టడం, వీలైతే వారిని జైళ్లలో పెట్టడం. వారి పార్టీలను నిర్వీర్యం చేయడం, తాము శాశ్వతంగా అధికారంలో కొనసాగడంపైనే దృష్టి పెడుతూ, అది మాత్రమే తమ ఎజెండాగా పాలన సాగిస్తున్నారు. ప్రజలకు కేటాయించిన ఇళ్లు, పథకాలు, పింఛన్లు ప్రభుత్వం మారితే ఉంటాయనే గ్యారంటీ కూడాలేదు. అన్ని రాష్ట్రాల్లోను ఒకరు అధికారంలోకి వస్తే మరొకరు అరెస్ట్ అవుతారని పిల్లలు కూడా మాట్లాడుకునే స్థాయికి పరిస్థితులు దిగజారాయి. నోట్ల రద్దుతో బ్లాక్‌మనీ ఆగలేదు. జిఎస్టీతో ప్రజల జీవితాలు బాగుపడలేదు. కార్పొరేట్ సంస్థలేవీ ఈ దేశానికి కాసులు రాల్చిందేమీ లేదు. ఎన్నో కేంద్రప్రభుత్వ చట్టాలతో ఎవరికి ఒరిగిందేమీ లేదు. పెట్రోలు దగ్గర నుండి అన్ని నిత్యావసర వస్తువుల రేట్లు సామాన్యులకు అందుబాటులో లేవు. కనీసం మనిషికి ప్రాణాధారమైన మంచినీళ్లు కొన్ని ప్రాంతాల్లో ఎక్కువ రేటిచ్చి కొనుక్కుందామన్నా దొరకక, ఢిల్లీ లాంటి రాష్ట్రాల్లో నీటి కోసం కొట్టుకునే దుర్భరమైన పరిస్థితులు ఉండడం శుష్కవాగ్దానాలు, శూన్య హస్తాల పాలనా యంత్రాంగాలకు నిదర్శనం.



దేశాల్లోను, రాష్ట్రాల్లోనూ అన్నిశాఖలకు మంత్రి పదవులుంటాయి. ఎవరి బాధ్యతలను వారు నిర్వర్తించకుండా వ్యక్తిగత ఎజెండా మాత్రమే ప్రాధాన్యతనిస్తారు. ఉపన్యాసాలు ఉట్టెక్కుతాయి. కార్యాచరణకు కాళ్లు గడపదాటవు. గ్రామీణ ప్రాంతాల్లో బోర్‌పంపుల భూగర్భ జలాలే కాకుండా, కార్పొరేషన్ల పరిధిలో పంపుల్లో సప్లయి చేస్తున్న కలుషితమైన నీరు గత్యంతరం లేక తాగి వేలాది మంది ఆస్పత్రులపాలవుతున్న బర్నింగ్ ప్రాబ్లమ్స్‌కు తక్షణ చర్యలు లేవు. గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో నేటికి కిలోమీటర్ల దూరం వెళ్లి నీళ్లు తెచ్చుకునే పరిస్థితిని చక్కదిద్దేవాళ్లు లేరు. పట్టణ ప్రాంతాల్లో వ్యర్థాలన్నింటినీ కాలువల్లో వేయడం, వ్యవసాయంలో ఉపయోగించే రసాయనిక ఎరువులు, కాలువల్లో కలుస్తున్న ఫ్యాక్టరీల వ్యర్థాలు, ప్లాస్టిక్ ఇవన్నీ భగూర్భజలాల్లో మిళితమై ప్రభుత్వ స్థాయిలో పాక్షికంగా శుద్ధిచేయడం, లేక యధాతథంగా నీరు సప్లయ్ చేయడంతో విషపూరితమైన నీరు ప్రజల ప్రాణాలుతీస్తోంది. అధికారంలోకి రావడానికి కొత్తకొత్త పథకాలను రచించి వాటి అమలుకు నిధుల సమీకరణకు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ అదే సంపదగా రాష్ట్రాలను అప్పులపాలు చేస్తూ ప్రజల కనీస అవసరాలను విస్మరిస్తున్నారు. రాష్ట్రాలు కేంద్ర బడ్జెట్ కోసం, రాష్ట్రాల్లో పాలనాయంత్రాంగాలు రాష్ట్ర బడ్జెట్ కోసం ఎదురుచూస్తూ ఆ అంకెలగారడీ అర్థంకాక పనులకు నిధుల కేటాయింపులు లేక కుదేలైపోతున్న కాంట్రాక్టర్లు, సంస్థలతో విద్య, వైద్యం, పౌర సరఫరా, విద్యుత్ రంగాలు, పర్యావరణ పారిశుధ్య రంగాలు అనేక కులాల పేరుతో ఏర్పడ్డ కార్పొరేషన్లు అలంకారప్రాయంగా మారిపోయి ప్రజా సమస్యలన్నింటికీ దేవతా వస్త్రాల్లా కాగితాలపైనే పరిష్కారం చూపుతున్నాయి. వ్యవస్థీకృత నేరాలు, అవినీతి భాగోతాలు, సైబర్ నేరాలు, పేపర్ లీకులు, మతవాదాలు, మితవాదాలు, అనేక రాష్ట్రాల విభజన సమస్యలు, అత్యాచారాలు, రోడ్డుప్రమాదాలు, ఉగ్రవాదాలు, లాంటివెన్నో పాలకులకు చిత్తశుద్ధి ఉంటే, పరిపాలనపై అవగాహనాశక్తి కలిగిఉంటే బడ్జెట్ పెద్దగా కేటాయించవలసినవి కావు. పెరుగుతున్న జనాభాతోపాటు అన్ని రంగాల్లోనూ సమస్యలు ఇంకా 70 నుంచి 80 శాతం మిగిలి ఉండడం దేశానికి మంచిదికాదు. ●

# కాగితపు సంచులు కాలుష్యాన్ని ఆపుతాయా?

డి.జె.మోహనరావు

నేడు ప్రజలు దుకాణాల్లో కొనుగోలు చేసిన ఆహారం, బట్టలు వంటి వస్తువులను తీసుకెళ్లడానికి లక్షలాది ప్లాస్టిక్ సంచులను ఉపయోగిస్తున్నారు. ప్లాస్టిక్ సంచులు పర్యావరణాన్ని దెబ్బతీస్తాయని తెలిసినప్పటికీ వాటిని ఉపయోగిస్తున్నారు. ప్లాస్టిక్ సంచులు ఘనవ్యర్థాలుగా చెత్త వ్యవస్థలో ప్రధాన వస్తువులుగా మారాయి. ఇది మానవాళితోపాటు అనేక జంతువులకు హానిచేసే విధంగా తయారయ్యాయి. వీటికాలుష్యం కాలువలు, నదులు, ప్రవాహాలు, ప్రకృతి దృశ్యం వికృతీకరణ వంటి అనేక హానికరమైన పర్యావరణ ప్రభావాలకు దారితీస్తుంది. వన్యప్రాణులకు హానికలిగిస్తుంది. 19వ శతాబ్దపు మధ్యకాలంలో మొదటి పేపర్ బ్యాగ్‌ను యునైటెడ్ స్టేట్స్‌లో ఫ్రాన్సిస్‌వోల్ అనే పాఠశాల ఉపాధ్యాయుడు కనిపెట్టాడు. తమ విద్యార్థులు తమ పుస్తకాలను తీసుకువెళ్లడానికి మరింత సౌకర్యవంతమైన మార్గాన్ని సృష్టించాలనుకున్నాడు. ఈ కాగితపు సంచులు చేతితో తయారు చేయబడ్డాయి. ప్లీటెడ్ సైడ్‌లతో ఫ్లాట్ బాటమ్ పేపర్ బ్యాగ్‌లను ఉత్పత్తి చేయగలయంత్రం గురించి ఆలోచన చేశాడు. కాని మరో పేపర్ బ్యాగ్ ఆవిష్కర్త విలియం గూడాలే కాగితాన్ని కత్తిరించే విధంగా అనుకూలమైన యంత్రాన్ని రూపొందించారు. 1999లో శాన్‌ఫ్రాన్సిస్కో నగరం సూపర్ మార్కెట్లు, పెద్ద ఫార్మసీలలో ప్లాస్టిక్ బ్యాగ్‌ల వాడకాన్ని నిషేధించిన మొదటి నగరంగా మారింది. దీని తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర నగరాలు, దేశాలు కాగితపు సంచులపై ఆసక్తిని పెంచాయి. ఇది ప్రపంచ ఉద్యమానికి నాంది పలికింది. ప్లాస్టిక్ బ్యాగ్ వినియోగాన్ని నియంత్రించడంలో ఇతర పట్టణాలు, దేశాలు వీటిని అనుసరించాయి. విధానాలు ఈ మార్పు మరింత పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయంగా పేపర్ బ్యాగ్‌ల వాడకంలో పునరుజ్జీవనానికి దారి తీసింది. అయితే 20వ శతాబ్దం మధ్యకాలంలో ప్లాస్టిక్ వినియోగం పెరగడంతో ప్లాస్టిక్ సంచులు ఉత్పత్తి చేయడానికి చౌకగాను, మరింత సౌకర్యవంతంగా ఉండడంతో పేపర్ బ్యాగుల వినియోగం తగ్గుముఖం పట్టింది. ప్లాస్టిక్ సంచుల పర్యావరణ ప్రభావం గురించి అవగాహన పెరగడంతో పేపర్



బ్యాగ్ వాడకం తిరిగివచ్చింది. కాగితపు సంచులు పునరుత్పాదక వనరుల నుండి తయారవుతాయి. ఇవి పునర్వినియోగపరచదగినవి. జీవ అధోకరణం చెందుతాయి. ఉపయోగించ దగిన జీవితకాలం ముగిసినప్పుడు పర్యావరణానికి హాని కలిగించకుండా ప్లాస్టిక్ వాటికంటే పేపర్ బ్యాగ్‌లను రీసైకిల్ చేయవచ్చు. ఇవి భూమిలో క్షీణించడానికి కేవలం ఒక నెల మాత్రమే పడుతుంది. కాగితపు సంచులను ఉపయోగించడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాల్లో ఇది ఒకటి. ప్లాస్టిక్ వాటి కంటే తక్కువ శక్తితో సులభంగా వాటి ని రీసైకిల్ చేయవచ్చు. కాగితపు సంచులను ఐదు నుండి ఏడుసార్లు రీసైకిల్ చేయవచ్చు. వాటిని పునర్వినియోగం కోసం ఒక తెలివైన ఎంపికగా మార్చవచ్చు. కాగితపు సంచులలోని ఫైబర్‌లను విచ్ఛిన్నంచేసి కొత్త కాగితపు ఉత్పత్తులను తయారు చేయడానికి తిరిగి ఉపయోగించవచ్చు. కాగితపు సంచులను తిరిగి ఉపయోగించడంద్వారా పల్లపు ప్రదేశాలలో వ్యర్థాల పరిణామాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ఇది రీసైక్లింగ్ ప్రక్రియ నుండి విడుదలయ్యే కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. పేపర్ బ్యాగ్‌లు వస్తువులను ప్యాకేజింగ్ చేయడానికి, ఎక్కడికైనా వస్తువులు పదార్థాలు తీసుకెళ్లడానికి అనుకూలంగా ఉంటాయి. పేపర్ బ్యాగ్‌లు కార్బన్ డైఆక్సైడ్‌ను నిల్వచేస్తాయి. కాగితపు సంచులు జల నిరోధిత కాకపోవడంవల్ల వర్షం పడేటప్పుడు వీటిని ఉపయోగించలేము. ప్లాస్టిక్ సంచుల కంటే ఖరీదైనది. ప్లాస్టిక్ సంచుల కంటే కాగితం సంచులు ఎక్కువ నిల్వస్థలాన్ని తీసుకుంటాయి. ప్లాస్టిక్ సంచులకంటే చాలా బరువుగా ఉంటుంది. కాగితం తయారీ ప్రక్రియ అటవీ నిర్మూలన, నీటి కాలుష్యం, రసాయన వినియోగానికి దారితీస్తుంది. అలాగే పెద్దమొత్తంలో వ్యర్థాలను ఉత్పత్తిచేస్తుంది. కాగితాన్ని తయారు చేయడానికి ఎక్కువచెట్లను నరకవలసిఉంటుంది. సహజ వనరులు క్షీణించకుండా కాగితం ఉత్పత్తిని కొనసాగించాలంటే పునరుత్పాదక వనరులైన మొక్కలను ఎక్కువ సంఖ్యలో నాటాలి. అలాగే ఆహార పదార్థాల ప్యాకింగ్ సంచుల కొరకు జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన కాగితాన్నివాడాలి. ప్లాస్టిక్ బ్యాగ్‌లకంటే పేపర్ బ్యాగ్‌లను ఉపయోగించడంవలన పర్యావరణానికి ఎంతో ప్రయోజనం ఉంది. ప్లాస్టిక్ బ్యాగుకు ప్రత్యామ్నాయంగా కాగితపు సంచులను వినియోగించాలి. పర్యావరణంపై ప్లాస్టిక్‌సంచుల దుష్ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కలిగిఉండాలి. ●

# జూన్ 25న 'సంవిధాన్ హత్యా దివస్'

## ఎమర్జెన్సీకి నిరసనగా అమలు: కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన

**న్యూఢిల్లీ, జులై 12:** 1975 జూన్ 25న నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించిన రోజును ఇకపై యేటా సంవిధాన్ హత్యా దినంగా పాటించాలని కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా శుక్రవారం ప్రకటించారు. జూన్ 25ను సంవిధాన్ హత్యా దివస్‌గా కేంద్రం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అమిత్‌షా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో లక్షలాది మందిని కటకటాల్లోకి నెట్టారని బిజెపి ఆరోపిస్తోంది. ఎమర్జెన్సీ రోజులకు నిరసనగా సంవిధాన్ హత్యా దివస్‌ను పాటించాలని కేంద్రం నిర్ణయించింది. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించి దేశంలో చీకటి అధ్యాయానికి తెర లేపారని ప్రధాని నరేంద్రమోడీ సహా బిజెపి అగ్రనేతలు వీలుచిక్కినప్పుల్లా కాంగ్రెస్‌పై విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. రాజ్యాంగాన్ని ఏమాత్రం ఖాతరు చేయని కాంగ్రెస్ పార్టీ



ఇప్పుడు రాజ్యాంగంపట్ల ప్రేమ ఒలక బోస్తోందని పలు సందర్భాల్లో కాషాయ నేతలు కాంగ్రెస్‌పై భగ్గుమన్నారు. రాజ్యాంగానికి పలుమార్లు సవరణలు తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని, అలాంటి పార్టీ తాము రాజ్యాంగాన్ని మార్చేస్తామని అసత్యాలు ప్రచారం చేస్తోందని గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ లక్ష్యంగా బిజెపి నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. రాజ్యాంగం పట్ల ఏమాత్రం గౌరవం లేని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రాజ్యాంగ ప్రతులతో హడావుడి చేస్తోందని కాషాయపార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.

ఇదిలా ఉండగా ఇందిరాగాంధీని తొలగించేందుకు దేశవ్యాప్త ఉద్యమానికి జయప్రకాశ్ నారాయణ్ (జెపి) పిలుపునిచ్చారు. విపక్ష నేతలైన జెపి, ఎల్‌కె అద్వానీ, వాజ్‌పేయి, మొరార్జీ దేశాయ్ సహా అనేకమందిని ఎమర్జెన్సీ సమయంలో ఖైదు చేశారు. పత్రికాస్వేచ్ఛపై కోత సహా అనేక రకాలుగా ఆంక్షలకు కారణమైన ఎమర్జెన్సీని ముగిస్తూ ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు 1977 జనవరి 18న ఇందిరాగాంధీ ప్రకటించారు. ఆ యేడాది మార్చి 16 నుంచి 20 వరకు ఎన్నికలు నిర్వహించి, 21న అత్యయిక పరిస్థితిని ఎత్తివేశారు.




కొండచరియలు విరిగిపడి నదిలో పడిన రెండు బస్సులు

# 65 మందికిపైగా గల్లంతు

**కఠ్మాండు,జులై 12 :** నేపాల్‌లో శుక్రవారం తెల్లవారు జామున ఘోరప్రమాదం చోటుచేసుకుంది. నారాయణఘాట్-మగ్‌లింగ్ జాతీయ రహదారిపై తెల్లవారు జామున 3.30 సమయంలో కొండ చరియలు విరిగిపడ్డాయి. ఆ సమయంలో భారీగా వర్షం కురుస్తోంది. దాంతో అదే మార్గంలో దాదాపు 65 మందికి పైగా ప్రయాణికులతో వెళ్తున్న రెండు బస్సులపై కొండచరియలు పడడంతో ఆ రెండు బస్సులు పక్కనే ఉన్న త్రిశూన్ నదిలో పడ్డాయి. గల్లంతైన వారిలో ఏడుగురు భారతీయులు కూడా ఉన్నట్లు సమాచారం. వీరు ప్రాణాలు కోల్పోయినట్లు వార్తలొస్తున్నాయి. కానీ ఎటువంటి అధికారిక ధ్రువీకరణ రాలేదు. మరో బస్సుపై కొండచరియలు విరిగిపడటంతో డ్రైవర్ మృతిచెందాడు. 24 మంది ప్రయాణికులతో ఓ బస్సు కాట్మాండు వెళుతోంది. మరో బస్సు 41 మంది ఉన్నట్లు గుర్తించారు. వీటిని గణపతి డీలక్స్, ఎంజెల్ బస్సులుగా గుర్తించారు. వీటిల్లో గణపతి డీలక్స్‌కు చెందినదిగా భావిస్తున్న బస్సు నుంచి ముగ్గురు ప్రయాణికులు తప్పించుకొన్నారు. బస్సు ప్రమాదానికి గురికాకుండా వారు దానిలో నుంచి బయటకు దూకేసినట్లు కాట్మాండూ పోస్టు పేర్కొంది. అదే మార్గంలో మరోచోట కూడా బస్సుపై కొండచరియలు విరిగిపడటంతో దాని డ్రైవర్ తీవ్రంగా గాయపడి మృతిచెందారు. ఈ బస్సు బుట్వాల్ నుంచి కాట్మాండుకు వెళుతోంది. మృతుడిని మేఘనాథ్‌గా గుర్తించారు. ఈ ఘటనపై నేపాల్ ప్రధాని పుష్పకమల్ దహల్ విచారణ వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఎజెన్సీలు అక్కడ బాధితుల గాలింపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ దేశ సాయుధ దళాలు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి.

# బీహార్‌లో పిడుగుపాటుకు 24గం.లో 25మంది మృతి



**పాట్నా, జులై12 :** ఉత్తరభారత దేశాన్ని భారీ వర్షాలు వణికిస్తున్నాయి. ఒక్క బీహార్‌లోనే ఏకంగా 25 మంది పిడుగుపాటుకు మృతి చెందగా 39 మంది గాయపడ్డారు. మృతులకు సీఎం నితీష్‌కుమార్ శుక్రవారం మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. మరణించిన ప్రతి బాధిత కుటుంబానికి రూ.4 లక్షల పరిహారంఅందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మధుబని జిల్లాలో జరిగిన రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఈ మరణాలు నమోదయ్యాయి. ముందుగా ఫుల్పరాస్ బ్లాక్ పరిధిలోని బత్నాహా గ్రామంలో అరడజనుకు పైగా ప్రజలు వ్యవసాయ పొలాల్లో పనులు చేసుకుంటున్నారు. ఆ సమయంలో ఒక్కసారి పిడుగుపడింది. దీంతో మకున్‌సూఫీ, అషినా ఖాతూన్ అనే ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించగా.. మరో బాధితుడు ఖతౌనా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. మరో ఘటన బాబు బర్హి బ్లాక్ పరిధిలోని దుమారియా గ్రామంలో చోటు చేసుకుంది. అక్కడ సంగీతాదేవి, మంజు దేవి పిడుగుపాటుకు ప్రాణాలు కోల్పోయారు. భారీ వర్షాలు కురుస్తున్నందువలనా..పిడుగులు పడే ప్రమాదముందని ప్రజలు ఇళ్లలోనే ఉండాలని ఆయన కోరారు. మరణించిన 25మందిలో, మధుబనిలో ఐదుగురు, ఔరంగాబాద్‌లో నలుగురు,సుపాల్‌లో ముగ్గురు, నలందలో ముగ్గురు, లఖిసరాయ్, పట్నాలో ఇద్దరు, బెగుసరాయ్, జాముయి, గోపాల్‌గంజ్, రోహాస్, సమస్తిపూర్, పూర్ణియాలో ఒక్కొక్కరు మరణించారు. బీహార్ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ప్రకారం ఒక్క జులైలోనే పిడుగుపాటు కారణంగా 50 మంది మరణించారు. పిడుగుపడిన ఘటనలో 39మంది విద్యార్థులు గాయాలపాలయ్యారు. తరారీ బ్లాక్ పరిధిలోని బర్కాగావ్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో ఈ ఘటనచోటు చేసుకుంది. గాయపడిన విద్యార్థులు సదర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే, వారి ఆరోగ్యపరిస్థితి నిలకడగానే ఉందని, ప్రాణాపాయం ఏమీ లేదని వైద్యులు తెలిపారు. గాయపడిన విద్యార్థులు నిషాకుమారి, ప్రియ కుమారి, సుగుప్తా, ప్రియాంషుకుమారి, సంగీత కుమారి, రీటా కుమారి, ముస్కాన్ కుమారి, మధుకుమారి, నేహ కుమారి, రుక్సానా ఖాటూన్, అంజుకుమారి, కిస్నేకుమారి,అనీషా కుమారి, ముస్కాన్ కుమారి, అమృతకుమారి, శాంతికుమారి గుర్తించారు.



## స్వాతి మలివాల్ కేసు..

# ఢిల్లీ హైకోర్టులో బిభవ్‌కు చుక్కెదురు

**న్యూఢిల్లీ, జులై 12:** ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపి స్వాతి మలివాల్‌పై దాడి కేసులో బిభవ్‌కుమార్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. దాడి కేసులో బెయిల్ కోసం బిభవ్ కుమార్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా ధర్మాసనం తిరస్కరించింది. బిభవ్ ఢిల్లీ ముఖ్యమంత్రి సెక్రటరీ. అతను అధికారం ఉపయోగించి సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఇప్పుడు బెయిల్ ఇవ్వలేం అని జస్టిస్ అనుప్‌కుమార్ మెండిరట్ట నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. బిభవ్‌కుమార్ కస్టడీ పొడిగించడం అవసరంలేదని అతని లాయర్లు వాదించారు. బిభవ్ కస్టడీకి 54 రోజులు పూర్తయింది. ఇప్పటికే అవసరం ఉన్న విచారణ జరిగింది. వెంటనే బెయిల్ ఇవ్వాలి. లేదంటే అతనికి ముందస్తు శిక్షగా భావించాల్సి ఉంటుందని అతని న్యాయవాది ధర్మాసనానికి విన్నవించారు. ఢిల్లీ సిఎం సెక్రటరీ ఓ ఎంపిపై ఎందుకు దాడి చేస్తారని ప్రశ్నించారు. ఏ కారణం చేతనైనా ఈ కేసును ఊహించలేం. ఈగో వల్లే బిభవ్ మలివాల్‌పై దాడి చేశారా అని ప్రశ్నించారు. స్వాతి మలివాల్ దాడి కేసులో విచారణ కొనసాగుతోందని ఢిల్లీ పోలీసులు హైకోర్టు ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఈ నెల 16వ తేదీ లోపు చార్జిషీట్ దాఖలు చేస్తామని వివరించారు. బిభవ్ కుమార్‌కు బెయిల్ ఇవ్వవద్దని పోలీసులు కోరారు. ఇరువురి తరఫున వాదనలు విన్న ధర్మాసనం బిభవ్‌కు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.

# వైద్యపరీక్షలకు సిద్ధమే: జో బైడెన్

**వాషింగ్టన్, జులై 12 :** డాక్టర్లు సూచిస్తే వైద్య పరీక్షలకు తనా సిద్ధమని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. తన ఆరోగ్యం భేషుగ్గా ఉందని సర్టిఫికెట్ ఇచ్చుకొన్నారు. తన మానసిక స్థితి బాగుందని నిరూపించుకోవడానికి అవసరమైతే వైద్య పరీక్షలకు కూడా తాను సిద్ధమంటూ నాటో సదస్సు ముగిసిన సందర్భంగా జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అమెరికా అధినేత జో బైడెన్ ప్రకటించారు. ఆయన మానసిక స్థితిపై సొంత పార్టీ నుంచే విమర్శలు వస్తున్నవేళ ఈ ప్రకటన చేయడం గమనార్హం. మరోసారి న్యూరోలాజికల్ టెస్టులు చేయించుకోవాలని నా వైద్యులు సూచిస్తే.. నేను వారి సూచనను వ్యతిరేకించను తప్పనిసరిగా పాటిస్తాను' అని ప్రకటించారు. తన చుట్టూ చాలా



ప్రతిభావంతులైన వైద్యులు ఉన్నట్లు పేర్కొన్నారు. తనలో ఏమైనా సమస్యలున్నట్లు గుర్తించి ఎప్పుడైనా సూచించవచ్చని చెప్పారు. అదే సమయంలో తాను ఫిట్‌గానే ఉన్నట్లు బైడెన్ వెల్లడించారు. 'నేను ఏం చేసినా .. ఎవరూ సంతృప్తి చెందడం లేదు' అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే తాను అధ్యక్ష పదవి చేపట్టాక మూడుసార్లు న్యూరోలాజికల్ పరీక్షలు చేయించుకొన్నట్లు వెల్లడించారు. వీటల్లో ఒకటి ఇటీవలే ఫిబ్రవరిలో చేసినట్లు వివరించారు. తన న్యూరోజిలాజికల్ సామర్థ్యం సరిగ్గానే ఉన్నట్లు పేర్కొన్నారు. తాను రోజువారీ తీసుకునే నిర్ణయాలే మానసిక పరిస్థితిని తెలియజేస్తున్నాయన్నారు. తోటి డెమోక్రాట్ల నుంచే బైడెన్ అధ్యక్ష రేసు నుంచి వైదొలగాలని డిమాండ్లు పెరగడంతో నేడు ఆయన విలేకర్ల సమావేశానికి హాజరయ్యారు. తన అభ్యర్థిత్వాన్ని సమర్థించుకొన్నారు. బైడెన్ ఇన్ని చెప్పినా నేడు కూడా విలేకర్ల సమావేశంలో తడబడ్డారు. 'ఉపాధ్యక్షుడు ట్రంప్', 'ఉక్రెయిన్ అధ్యక్షుడు పుతిన్' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి.

# డ్రగ్స్‌కేసులో ఎంపి సోదరుడి అరెస్టు



**చండీగఢ్, జులై 12:** ఖలిస్థాన్ సానుభూతిపరుడు, ఎంపీ అమృత్‌పాల్ సింగ్ సోదరుడు హర్‌ప్రీత్ సింగ్(డ్రగ్స్) కేసులో అరెస్టు కావడం కలకలం రేపింది. పంజాబ్‌లోని జలంధర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హర్‌ప్రీత్ సింగ్, అతని స్నేహితుడు లవ్‌ప్రీత్ సింగ్‌తో కలిసి కారులో ప్రయాణిస్తుండగా పోలీసులు వారిని ఆపి తనిఖీలు చేశారు. అందులో డ్రగ్స్ కనిపించడంతో వాటిని స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేశారు. నిందితుడు హర్‌ప్రీత్ ఓ ట్రాన్స్‌పోర్టు కంపెనీలో పనిచేస్తుండగా పోలీసులు వారిని ఆపి తనిఖీలు చేశారు. అందులో డ్రగ్స్ కనిపించడంతో వాటిని స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేశారు. నిందితుడు హర్‌ప్రీత్ ఓ ట్రాన్స్‌పోర్టు కంపెనీలో పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. 'వారిస్ పంజాబ్‌దే' సంస్థకు నేతృత్వం వహిస్తున్న అమృత్‌పాల్ తన మద్దతుదారులతో గత ఏడాది ఫిబ్రవరి 23న తన అనుచరుడిని అంజల్ పోలీస్ స్టేషన్ నుంచి విడిపించేందుకు ప్రయత్నించారు. అప్పుడు జరిగిన ఘర్షణల్లో పోలీసులు అమృత్‌పాల్‌ను అరెస్టు చేశారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలకు పంజాబ్‌లోని ఖాదూర్ సాహిబ్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి కుల్బీర్ సింగ్ జీరాపై అమృత్‌పాల్ విజయం సాధించారు. గతవారం పెరోల్‌పై విడుదలై ఎంపీగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం అమృత్‌పాల్ అస్సాంలోని దిబ్రూగఢ్ జైల్లో ఉన్నారు.

## తడిసి ముద్దయిన ముంబయి..

# ప్రయాణికులకు ఇండిగో హెచ్చరిక!

**ముంబయి,జులై 12 :** రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ జలమయంగా మారాయి. ఇళ్లు,దుకాణాల్లో నీళ్లు చేరాయి. గతవారం రోజులుగా ముంబయి మహానగరం వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. రోడ్లన్నీ జలమయం కావడంతో ట్రాఫిక్ అంతరాయాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి నుంచి కురుస్తున్న వానలకు రోడ్లు, రైల్వేలైన్లు, దిగువ ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఇళ్లు, దుకాణాలు, కార్యాలయాల్లోకి నీరు వచ్చి చేరింది. ముంబయి,పాల్ఘర్ ప్రాంతాలకు భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మరో వైపు థాణె, నవీ ముంబయికి ఆరెంజ్ అలర్ట్ ఇచ్చింది. ఈ క్రమంలో ఇండిగో విమానయాన సంస్థ ఎక్స్ ఖాతాలో పోస్టు చేసింది. విమానయాన రాకపోకలపై ప్రభావం పడిందని ప్రయాణికులను అప్రమత్తం చేసింది.

# 16 రాష్ట్రాల సిఎస్‌లకు సుప్రీంకోర్టు సమన్లు

**న్యూఢిల్లీ, జులై 12:** న్యాయాధికారుల పెన్షన్లు, ఇతర రిటైర్‌మెంట్ ప్రయోజనాలకు సంబంధించిన అంశంలో సిఎస్‌లు, ఆర్థిక శాఖ కార్యదర్శులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. రెండో జాతీయ జ్యుడీషియల్ పే కమిషన్ సిఫారసులను అమలు చేయనందున 16 రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, ఆర్థిక శాఖ కార్యదర్శులు తమ ఎదుట హాజరు కావాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఆదేశాలిచ్చింది. ఎస్ఎన్‌జెపిసి సిఫారసులను అమలు చేయాలంటూ ఇప్పటికే ఏడుసార్లు ఆదేశాలిచ్చామని, ఆగస్టు 20 నాటికి ఎస్ఎన్‌జెపిసి సిఫారసులను అమలు చేసి 23వ తేదీన న్యాయస్థానం ఎదుట ఆ అధికారులు



హాజరుకావాలని, ఈ ఆదేశాలను అమలు చేయకుంటే కోర్టు ధిక్కరణ కింద పరిగణిస్తామని పేర్కొంది. ఈ జాబితాలో ఏపి, పశ్చిమబెంగాల్, చత్తీస్‌గఢ్, ఢిల్లీ, అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మిజోరం, హిమాచల్‌ప్రదేశ్, కేరళ, మేఘాలయ, మధ్యప్రదేశ్, తమిళనాడు, మణిపూర్, ఒడిషా, రాజస్థాన్ సిఎస్‌లు, ఆర్థిక శాఖ కార్యదర్శులు ఉన్నారు.

# నా భార్యకు పరిహారం దక్కాలి

## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య



**బెంగళూరు, జులై 12:** తమ భూమిని మైసూరు నగరాభివృద్ధి సంస్థ అక్రమంగా లాక్కుందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. తన భార్య పరిహారం పొందేందుకు అర్హురాలని వ్యాఖ్యానించారు. విపక్ష నాయకులవి అర్థం లేని ఆరోపణలు అని తోసిపుచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైసూర్‌లోని కెసరె గ్రామంలో సిద్ధరామయ్య సతీమణికి మూడు ఎకరాల భూమి ఉండేది. దానిని ఆమె సోదరుడు ఆమెకు కానుకగా ఇచ్చారు. అయితే అభివృద్ధి పనుల్లో భాగంగా 'ముడా' దానిని స్వాధీనం చేసుకుంది. పరిహారంగా 2021లో విజయనగర ప్రాంతంలో 38,283 చదరపు అడుగుల ప్లాట్లను కేటాయించింది. కెసరెలోని ల్యాండ్‌తో పోలిస్తే విజయనగరంలో భూమి మార్కెట్ ధర చాలా ఎక్కువగా ఉంది. అదే బిజెపి విమర్శలకు కారణమైంది. ఆ పార్టీ హయాంలోనే ఈ కేటాయింపు జరిగింది. ఈ ఆరోపణలపై సిద్ధరామయ్య మాట్లాడుతూ తనకు, తన రాష్ట్రానికి వ్యతిరేకంగా కమలం పార్టీ కుట్ర పన్నిందని దుయ్యబట్టారు. తమ భూమిని ముడా అక్రమంగా తీసుకుందన్నారు. తన సతీమణి పరిహారానికి అర్హురాలని అన్నారు. 2014లో తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆమె పరిహారం కోసం దరఖాస్తు చేసుకుందని గుర్తు చేశారు. అయితే తాను సిఎంగా ఉన్నంతకాలం ఆ పరిహారం ఇవ్వడం కుదరదని చెప్పారన్నారు. దాంతో 2021లో మరో దరఖాస్తు చేసుకోగా అప్పటి బిజెపి ప్రభుత్వం విజయనగరంలో భూమి కేటాయించిందని వెల్లడించారు. మార్కెట్ ధర ఎక్కువగా ఉందని బిజెపి భావిస్తే దానిని వెనక్కి తీసుకుని తన భార్యకు చెందాల్సిన పరిహారాన్ని ఇవ్వాలన్నారు.

# జార్ఖండ్‌లో ముందస్తు ఎన్నికలకు ఇసి కసరత్తు

## నవంబరు10 నుంచి డిసెంబరు20 మధ్యలో నిర్వహించాలని జెఎంఎం సూచన

**రాంచి, జులై 12:** జార్ఖండ్‌అసెంబ్లీకి ముందస్తు ఎన్నికలు జరుగుతాయని విస్తృత ప్రచారం తెరపైకి వచ్చింది. వాస్తవానికి వచ్చే ఏడాది జనవరి వరకూ అసెంబ్లీ కాలపరిమితి ఉన్నప్పటికీ రానున్న అక్టోబరులోనే ఇతర రాష్ట్రాల ఎన్నికలతో కలిపి జార్ఖండ్‌కు కూడా ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నట్లు సమాచారం. జెఎంఎం ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం కూడా అందుకు అనుగుణంగా కసరత్తులు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే జెఎంఎం అందుకు వ్యతిరేకంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సంఘం హర్యానా, మహారాష్ట్ర, జమ్ము కాశ్మీర్‌లతోపాటే జార్ఖండ్‌కు కూడా ఎన్నికలు ప్రకటిస్తే ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించింది. అయితే విశ్వసనీయ వర్గాలకథనం ప్రకారం జార్ఖండ్‌కు ఇతర నాలుగు రాష్ట్రాలతోపాటే ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. జార్ఖండ్ ఐదు విడతలుగా ఎన్నికలు జరిగాయి. 2014, 2019లో కూడా అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈసారి మాత్రం కేవలం రెండు దశల్లోనే ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధం అవుతోందని తెలుస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధి బృందం ఇందుకు సంబంధించి రెండురోజుల పాటు రాష్ట్రంలో పర్యటించింది. ఓటర్ల జాబితా అప్‌డేషన్; ఇంటింటికి తిరిగి పరిశీలన, డిజిటైజేషన్, పాత లామినేటెడ్ ఓటరు కార్డులను రెన్యువల్‌చేయడం, ఐడి కార్డుల పంపిణీ, పోలింగ్‌కేంద్రాల్లో కనీస వసతుల ఏర్పాటు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సమీక్ష, లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్‌శాతం వంటివి పరిశీలనచేసింది. సీనియర్ డిప్యూటి ఎన్నికల కమిషనర్ ధర్మేంద్రశర్మ, నితేశ్ వ్యాస్, ప్రిన్సిపల్ కార్యదర్శి అరవింద్ ఆనంద్ ఇతర అధికారులున్నారు. రాష్ట్ర సిఇఒ రవికుమార్ సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా సాగినందుకు ప్రధాన



కమిషనర్ తరఫున సిఇఒను అభినందించారు. జార్ఖండ్‌లోని 24 జిల్లాల్లో మొత్తం ఓటర్ల జాబితాలను పరిశీలించాలని ఆదేశాలు జారీచేసారు. ఈసందర్భంగా జెఎంఎం ప్రధాన కార్యదర్శి సుప్రియో భట్టాచార్య మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వాన్ని నిస్తేజ పరిచేందుకే కుట్రలుచేస్తున్నారని ఆరోపించారు. ముందస్తు అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ అంటేనే రాష్ట్రప్రభుత్వాన్ని నిర్వీర్యం చేసే కుట్రజరుగుతోందని అర్థం అవుతున్నదన్నారు. మొదట ఈడీని పంపించారు తర్వాత సిబిఐని పంపించారు. ఇపుడు ఎన్నికల సంఘం ఆ కూటమిలో చేరిందని భట్టాచార్య ఆరోపించారు. నవంబరు పదవ తేదీవరకూ దుర్గాపూజ, దివాలి, ఛత్‌పూజా వంటి పండుగలు ఉన్నాయి. ఈతరుణంలో ఎన్నికలు నిర్వహించడం మంచి పద్ధతి కాదన్నారు. అంతకంటే నవంబరు పది నుంచి డిసెంబరు 20తేదీలమధ్యలో ఎన్నికలు నిర్వహిస్తే మంచిదని సూచించారు. జార్ఖండ్ ముక్తిమోర్చా నేతలుచేస్తున్న ప్రకటనలపై బిజెపి కూడా ఘాటుగా స్పందించింది. అసెంబ్లీ ఎన్నికలకు రావాలంటే జెఎంఎంకు భయంపట్టుకుందని, ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించడమేమిటని విమర్శించింది. రాజ్యాంగ బద్ధమైన సంస్థలను అప్రతిష్టపాలు చేస్తున్నారని, రాజ్యాంగ వ్యవస్థలను శాసించడం అనేది జెఎంఎం డిఎన్ఎలోనే ఉందని రమాకాంత్ మహతో అన్నారు. ఈసందర్భంగా సోరెన్ జైలు నుంచి విడుదలయిన తర్వాత చేసిన ప్రకటనను గుర్తు చేసారు.

# రాజస్థాన్‌లో వెలుగులోకి వచ్చిన బోగస్ వర్సిటీ

## 43వేలకు పైగా జారీ చేసిన డిగ్రీలపై ప్రత్యేక దర్యాప్తు

**జైపూర్, జులై 12:** రాజస్థాన్‌లోని ఒక ప్రైవేటు యూనివర్సిటీ జారీచేసిన 43,409 డిగ్రీలపై ఇపుడు విచారణ జరుగుతోంది. ఆ యూనివర్సిటీకి యుజిసి గుర్తింపులేకపోయినప్పటికీ నడుస్తోందని విచారణలో తేలింది. రాజస్థాన్ పోలీస్ స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ ఈ బోగస్ డిగ్రీలవ్యవహారంపై విచారణ చేస్తోంది. ఓం ప్రకాష్ జోగేందర్‌సింగ్ యూనివర్సిటీ ఈ డిగ్రీలను జారీ చేసింది. రాజస్థాన్‌లోని చురులో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేసారు. 2013 నుంచి జారీచేసిన మొత్తం డిగ్రీలపై విచారణ చేయాలని నిర్ణయించారు. 2022లో 1300 మంది అభ్యర్థులు పిటిఐ పరీక్షలకు ఈ డిగ్రీలను అందచేసారు. 2016లో మాత్రమే యూనివర్సిటీకి ఈ కోర్సులపై అక్రెడిటేషన్ వచ్చింది. అందులోనూ కేవలం 100 సీట్లకే అనుమతి



ఉంది. 2020కి ముందున్న విద్యార్థులు మాత్రమే 2022 పిటిఐ పరీక్షకు అర్హులు. అలాగే ఈ వర్సిటీ సహేతుకమైన డిగ్రీలను జారీచేయలేదని కూడా పోలీసులు ప్రాథమిక విచారణలో తేలింది. యూనివర్సిటీ వ్యవస్థాపక యజమాని జోగేందర్‌సింగ్ దలాల్‌ను అరెస్టుచేసిన తర్వాత ఈ మొత్తం కుంభకోణం వెలుగులోకి వచ్చింది. అంతేకాకుండా కళాశాల వ్యవస్థాపకుడిపై ఎంట్రెన్స్ పరీక్షల్లో అవకతవకలు, పేపర్ లీకులు వంటి వాటిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. వీసా దరఖాస్తులకోసం వెనుకతేదీలతో డిగ్రీ సర్టిఫికేట్లు కూడా ఇచ్చినట్లు తేలింది. దీనిపై విద్యార్థుల నుంచి లెక్కలేనన్నిఫిర్యాదులు అందడంతో విచారణకు ఆదేశించారు. ఎస్ఒజి డిఐజి పారిస్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ 2013 నుంచి యూనివర్సిటీ మొత్తం 708 పిహెచ్‌డి డిగ్రీలు జారీచేసింది. 8861 మందికి ఇంజనీరింగ్ డిగ్రీలు, 1640 మందికి ఫిజికల్ ఎడ్యుకేషన్ డిగ్రీలు జారీచేసిందని తెలిపారు. అభ్యర్థులంతా ఈ బోగస్ డిగ్రీలతోనే ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తుచేసారు. పిటిఐ పరీక్షలు 4500 ఖాళీలు భర్తీచేసేందుకు నిర్వహించినట్లు వెల్లడి అయింది. యూనివర్సిటీకి 30 మంది ఉద్యోగులున్నారు. అతి తక్కువమంది ఉద్యోగులతో వర్సిటీని నడపడం సాధ్యంకాదని దేశ్‌ముఖ్ తెలిపారు. జూన్ 24వతేదీ రాజస్థాన్ ఉన్నతవిద్యా శాఖ ఈవర్సిటీలో కొత్త ప్రవేశాలను నిషేధించింది. అంతకుముందు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కూడా ఈసంస్థపై పిహెచ్‌డిలు చేసేందుకు స్కాలర్లను ఎన్‌రోల్ చేసుకోవడంపై నిషేధం ప్రకటించింది. గత ఏడాది డిసెంబరు నుంచి ఈ ఆంక్షలు కొనసాగుతున్నాయి.

# బద్రీనాథ్ హైవే మూసివేత

**న్యూఢిల్లీ, జులై 12:** బద్రీనాథ్ హైవేను అధికారులు మూసివేశారు. దీంతో మార్గమధ్యంలో 3 వేలమంది యాత్రికులు చిక్కుకుపోయారు. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జోషిమఠ్ వద్ద కొండచరియలు విరిగిపడడంతో రహదారిని మూసివేశారు. దాంతో అక్కడ దాదాపు 2 వేలమంది యాత్రికులు చిక్కుకుపోయారు. మరో 24 గంటల పాటు రోడ్డును బ్లాక్ చేయనున్నట్లు సమాచారం. ప్రయాణీకులను ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాల సహాయంతో సురక్షితంగా తరలిస్తున్నామని, ఆహారం, నీరు అందిస్తున్నామని అధికారులు తెలిపారు. ఉత్తరాఖండ్‌లో భారీవర్షాల కారణంగా ఛమోలీ జిల్లాలోని బహనీర్పానీ, జోషీమఠ్ రహదారిపై భారీగా కొండచరియులు విరిగిపడ్డాయి. దీంతో సదరు జాతీయ రహదారిపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. అలాగే బద్రీనాథ్ జాతీయ రహదారిపై పాతాళగంగా లంగసీ టనల్‌వద్ద భారీగా కొండ చరియలు విరిగిపడ్డాయి. ముందు జాగ్రత్త చర్యగా అధికారులు 260కిపైగా రోడ్లు మూసి వేశారు. దీంతో రహదారిపై రాకపోకలను నిలిపివేశారు. సుమారు 48గంటలపాటు ఈ రోడ్డును మూసివేస్తున్నట్లు ప్రకటించారు. బద్రీనాథ్ హైవేని వరుసగా మూడోరోజు మూసివేయడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హైవే మూసివేతతో బద్రీనాథ్, జోషిమఠ్, నీతి, మన, తపోవన్, మలారి, లత రాయిని, పాండుకేశ్వర్, హేమకుండ్ సాహిబ్‌లతో కనెక్టివిటీ తెగిపోయింది. సుమారు 2వేలమంది యాత్రికులు హైవేపై చిక్కుకుపోయారు.మరోవైపు 3వేల మందియాత్రికులు, ప్రయాణికులు అక్కడే చిక్కుకుపోయారు.రహదారిని క్లియర్ చేసేందుకు బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ అధికారులు శ్రమిస్తున్నారు.

# దుర్గమ్మకు కాణిపాకం వరసిద్ధి వినాయకుని సారె



**ఇంద్రకీలాద్రి, జూలై 12, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారికి కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామివార్ల దేవస్థానం నుండి పూతలపట్టు ఎమ్మెల్యే కె మురళీమోహన్, ఇఒ ఏ వేంకటేషు లు ఆషాడం సారెను తెచ్చి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావుకు శుక్రవారం అందించారు. వారికి



మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి వెంకట రమణకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

సకల లాంఛనాలతో మేళతాళాలతో, మంగళ వాయిద్యాలు, వేదమంత్ర పఠనాలతో స్వాగతం పలికి, దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లుచేశారు. అనంతరం మహామండపం లోని 6వ అంతస్తులో నెలవైయున్న శ్రీ అమ్మవారికి ఆషాడం సారెను సమర్పించి పూజాదికాలు నిర్వహించారు. అనంతరం కాణీపాకం నుండి సారెను తెచ్చిన ఎమ్మెల్యే, ఇఒలకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో కాణీపాకం, దుర్గమ్మ ఆలయాల వేదపండితులు, ఆలయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మను శుక్రవారం నాడు మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి వెంకటరమణ దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మకు పలు భక్తబృందా లవారు ఆషాడం సారెను శుక్రవారం సమర్పించుకున్నారు. చిన్న నందిగామ నుండి ఎం కమలకుమారి బృందం 85 మంది, మంగళగిరి నుండి ఆర్యవైశ్య మహిళా మండలి బృందం 50 మంది, అంబాపురం నుండి శ్రీ కనకదుర్గ సేవా మండలి బృందం 55 మంది, పామర్రు నుండి డి నాగమణి బృందం 30 మంది, బనగానపల్లి నుండి జి దుర్గాభవాని బృందం 75 మంది, గుంటూరు నుండి శ్రీ గణేశ్ మహిళా సంఘం బృందం 30 మంది, విజయవాడ నుండి పంచముఖ ఆంజనేయస్వామి ఆలయానికి చెందిన 30 మంది బృందం, భవానీపురం నుండి సాయి భారద్వాజ సేవా సమితి బృందం 40 మంది, విజయవాడ నుండి సిహెచ్ విజయలక్ష్మి బృందం 35 మంది, పి ఆనంద్ బృందం 50 మంది, టి శ్రీనివాసరావు బృందం 30 మంది, యు లాస్య బృందం 50 మంది, కృష్ణలంక నుండి బి వెంకటరావు బృందం 70 మంది, మరియు వివిధ ప్రాంతాలకు చెందిన మొత్తం 1000 మంది తో 30 బృందాలు వారు ఆషాడం సారెను వేడుకగా తీసుకురాగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు ఈ భక్తబృందాలవారికి మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్ళగా, దుర్గమ్మ దర్శనా నంతరం వారు మహామండపం లోని 6 వ అంతస్తు లోని దుర్గమ్మవారికి ఆషాడం సారెను సమర్పించారు. అక్కడ ప్రత్యేక పూజలు పూర్తయిన తరువాత భక్తబృందాల వారికి వేదాశీర్వచనాలు పండితులు అందించారు. ఆషాడమాసం శుద్ధ షష్టి సందర్భంగా దుర్గమ్మ ఆలయంలోని కళావేదికపై శుక్రవారం ఉదయం 9 గంటలకు శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల కళ్యాణోత్స వాన్ని నిర్వహించారు.

# పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా గుర్తించండి: మంత్రి లోకేష్‌కు యామిజాల వినతి

**విజయవాడ, జూలై 12, ప్రభాత'వార్త' :** పౌరహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా గుర్తించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య గౌరవాధ్యక్షుడు యామిజాల నరసింహమూర్తి కోరుతూ వినతిపత్రం సమర్పించారు. స్కిల్‌డెవలెప్‌మెంట్‌లో వైదిక స్కిల్స్ చేర్చాలని కోరారు. దేవదాయ, ధర్మ ఆదాయ ముఖ్య సలహాదారులుగా బ్రాహ్మణులను నియమించాలని కోరారు. కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్రఅధ్యక్షుడు పొదిల నారాయణ మూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శనం దుర్గాబాబు, కోశాధికారి రామాయణం మణిశంకరశర్మ, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలశాఖ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చెరుకూరి శ్రీధర్



**విజయవాడ, జులై 12, ప్రభాతవార్త :** రాష్ట్రపరిశ్రమలశాఖ సంచాలకులుగా నియమితులయిన ఐఏఎస్ అధికారి చెరుకూరి శ్రీధర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరిలోని ఏపిఐఐసి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన పరిశ్రమలశాఖ పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుతం అమలులో ఉన్న పారిశ్రామిక విధానాలను పరిశీలించి ప్రపంచస్థాయి దేశాలయిన వియాత్నం, థాయ్‌లాండ్, ఇండోనేషియా, దుబాయ్, అబుదాబి లతోపాటు మన దేశంలోని అభివృద్ధి చెందిన రాష్ట్రాలయిన తమిళనాడు, గుజరాత్, హరియాణా, మహారాష్ట్రలతో పోల్చే విధంగా మరింత మెరుగైన పాలసీలను రూపొందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యశిక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారి సహకారంతో విధివిధానాలను రూపొందించాలని ఆదేశించారు. సింగిల్ డెస్క్ ద్వారా పొందుతున్న అనుమతులను శాఖలవారీగా విశ్లేషించాలని, కర్నూల్, ప్రకాశం, గుంటూరు జిల్లాల మీదుగా అమరావతికి కొత్తకారిడార్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

# తిరుమల సమాచారం

## జాపాలిలో చెట్టుకొమ్మపడి భక్తురాలికి తీవ్రగాయాలు



**తిరుమల,జులై 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై జాపాలి ఆంజనేయస్వామి దర్శనానికి వెళుతున్న ఓ భక్త బృందంపై ఉన్నఫళంగా చెట్టుకొమ్మవిరిగి పడి భక్తురాలి తలకు బలమైన గాయాలయ్యాయి. ఈ సంఘటన గురువారం సాయంత్రం జరిగింది. తిరుమలలో స్థానికంగా పలు స్థానిక ఆలయాలు ఉన్నాయి. జాపాలిలోని ఆంజనేయాస్వామి ఆలయానికి భక్తులు వెళుతుంటారు. గురువారం సాయంత్రం కర్నాటక బెంగుళూరుకు చెందిన ఉమారాణి (45)భక్తురాలు భక్తబృందం ఆలయానికి వెళుతుండగా ఉన్నఫళంగా ఎండిన చెట్టుకొమ్మ విరిగి ఆమెతలపై పడింది. దీంతో ఆమె అక్కడిక్కడే పడిపోవడంతో మెడభాగంపై గాయాలయ్యాయి. ఆమెను స్థానికులు, విజిలెన్స్ సిబ్బంది తొలుత తిరుమలలోని అశ్వనీ ఆస్పత్రికి తరలించారు. ఆ తరువాత మెరుగైన వైద్యంకోసం తిరుపతి బర్డ్ ఆస్పత్రికి తరలించారు. ఆమెకు మెడ భాగం బలమైన గాయాలైనట్లు వైద్యులు తెలిపారు.

## ఆక్రమణలపై ఇఒ ఆగ్రహం

### - తిరుమలలో అనధికార తట్టలు, పట్టలు ఉండనీయొద్దు



**తిరుమల,జులై 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై భక్తులు ఆహ్లాదకర వాతావరణంలో షాపింగ్ చేసే విధంగా ఉండాలని, ఎక్కడా కూడా ఆక్రమణలు లేకుండా చూడాలని టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ అధికారులను టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆదేశించారు. అనధికారికంగా కొండపై తట్టలు,పట్టలు పేరుతో స్థలాలను ఆక్రమించుకుని వున్న వారిని సాగనంపాలని నిర్దేశం చేశారు. భక్తులు సాఫీగా నడచివెళ్ళేలా, నడచి వచ్చేలా చూడటంలో ఆక్రమణలు ఎక్కడా ఉండకూడదన్నారు. రోజురోజుకూ తిరుమలకు వస్తున్న యాత్రికుల సంఖ్యకు తగ్గట్లు మార్పులు జరగాలన్నారు. దుకాణాదారులు వారికి కేటాయించిన స్థలాల్లోనే వ్యాపారాలు పెట్టుకోవాలని, లైసెన్స్‌లో పేర్కొన్న విధంగా వస్తువులు అమ్ముకునేలా చూడాలన్నారు. టిటిడి ఇఒగా బాధ్యతలు చేపట్టిన తరువాత శుక్రవారం మధ్యాహ్నం జెఇఒ వీరబ్రహ్మం, ఎస్టేట్ అధికారిణి విజయలక్ష్మి, రెవెన్యూ విభాగం ఎఇఒ నారాయణచౌదరి, ప్రత్యేక అధికారి మల్లికార్జున, విఎస్ఒ నందకిశోర్, ఏవిఎస్ఒ సాయిగిరిధర్‌తో కలసి తిరుమలలోని ఎస్వీ షాపింగ్ కాంప్లెక్స్, ఆర్‌బిసి ప్రాంతాలను ఇఒ శ్యామలరావు తనిఖీ చేశారు. ఆయా ప్రాంతాల్లో నడుస్తున్న దుకాణాల లైసెన్స్‌లు, సంబంధిత ధృవీకరణ పత్రాలను పరిశీలించారు. షాపింగ్ కాంప్లెక్స్ వరండాలో సరుకులను నిల్వ ఉంచి, భక్తుల రాకపోకలకు అసౌకర్యం కలిగిస్తున్న దుకాణాదారులను, షాపింగ్ కాంప్లెక్స్ చుట్టూపక్కల అనధికారిక తట్టలు, హాకర్లను హెచ్చరించాలని విజిలెన్స్‌ను ఆదేశించారు. యాత్రికులు తిరిగేందుకు వీలులేకుండా దుకాణాదారులు ఆక్రమణలు చేయరాదని, భక్తులు షాపింగ్ చేసే ప్రాంతాల్లో సాఫీగా ఉండాలన్నారు. ఎక్కడా ఆక్రమణలు ఉండరాదని మరోసారి హెచ్చరించారు.

# వైఎస్సార్సీ పాలనలో కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేదు

### -కాంట్రాక్టర్లకు బిల్లులూ ఇవ్వలేదు - ఆర్అండ్‌బి సమీక్షలో సిఎం చంద్రబాబుకు వివరించిన అధికారులు

**అమరావతి, జూలై 12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో రోడ్ల పరిస్థితిపై సిఎం చంద్రబాబునాయుడు సమీక్ష చేశారు. గత ప్రభుత్వం రోడ్ల స్థితిగతులను పట్టించుకోలేదని, దీంతో వాహనాదారులు, ప్రజలు ఐదేళ్లపాటు నరకం చూశారని సిఎం అన్నారు. ఈ పరిస్థితిని మార్చే పనులు మొదలు కావాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. దెబ్బతిన్న రోడ్లను బాగుచేసే ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించారు. సచివాలయంలో ఆర్అండ్‌బి శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రోడ్ల దుస్థితి, నిధుల అవసరం, ప్రస్తుతం ఉన్న సమస్యలపై సిఎంకు అధికారులు వివరించారు. నాడు రోడ్ల మరమ్మతులపై కనీస మొత్తంలో కూడా నిధులు ఖర్చు చేయలేదని సిఎంకు అధికారులు తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదన్నారు. దీంతో కాంట్రాక్టర్లు కూడా నేడు పనులు చేసేందుకు ముందుకు రావటం లేదన్నారు. రాష్ట్రంలో 4,151 కిలోమీటర్ల మేర రోడ్లపై పాత్‌హోల్స్ (గుంతలు) సమస్యల ఉందని అధికారులు వివరించారు. తక్షణమే మరమ్మతులు చేయాల్సిన రోడ్లు మరో 2,936 కిలోమీటర్లు మేర ఉన్నాయని సిఎంకు తెలిపారు. మొత్తంగా రాష్ట్రంలో 7,087 కిలోమీటర్ల పరిధిలో తక్షణం పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. వీటి కోసం కనీసం రూ.300 కోట్ల నిధులు అవసరం ఉందని తెలిపారు. పాత్‌హోల్స్ పూడ్చే పనులు వెంటనే చేపట్టాలని అధికారులను సిఎం ఆదేశించారు. అత్యవసరంగా బాగు చేయాల్సిన రోడ్లపైనా దృష్టిపెట్లాలని సిఎం సూచించారు. వెంటనే టెండర్లు పిలిచి అత్యవసర పనులు చేపట్టాలని ఆదేశించారు. రోడ్ల మరమ్మతులు, నిర్మాణంలో కొత్త, మెరుగైన సాంకేతికతను వినియోగించే విషయంపై సమీక్షలో సిఎం చర్చించారు. తిరుపతి ఐఐటి, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు, ప్రభుత్వ అధికారులు, నిర్మాణ రంగ నిపుణులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. తక్కువ ఖర్చుతో, మన్నిక ఉండేలా రోడ్ల నిర్మాణానికి జరిగిన పరిశోధనల వివరాలను సమీక్షలో సిఎంకు తెలిపారు. సాంప్రదాయ పద్ధతిలో కాకుండా, పలు రకాల మెటీరియల్స్ ఉపయోగించి రోడ్ల నిర్మాణం చేపడితే కలిగే ప్రయోజనాలపై చర్చించారు. నేల తీరు, ట్రాఫిక్ రద్దీ, వర్షాలను దృష్టిలో పెట్టుకుని రోడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందన్నారు. వర్షాకాలంలో కూడా రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేపట్టే సాంకేతికపైనా నిపుణులు వివరించారు.



శుక్రవారం అధికారులతో సమీక్షా సమావేశంలో సిఎం చంద్రబాబునాయుడు

# ఏలూరుకు పామాయిల్ బోర్డు ఏర్పాటుకు కృషి చేస్తా

### ఎంపి పుట్టా మహేష్‌కుమార్

**ప్రభాతవార్త జూలై,12: ఏలూరు.** పొగాకు,కొబ్బరికి బోర్డులు ఉన్నట్లుగా పామాయిల్ బోర్డు ఏర్పాటుకు కృషిచేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గారు అన్నారు.ఏలూరు శాంతినగర్‌లోని ఎంపీ కార్యాలయంలో జరిగిన పామాయిల్ రైతుల సమావేశంలో మాట్లాడుతూ పామాయిల్‌కు బేసిక్ ధరగా రూ.17,000/- నిర్ణయించమని కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుదామన్నారు.ఆ ధర నుండి ప్రతి సంవత్సరం మరింత ధర లభించేలాగా ప్రయత్నిస్తానన్నారు. మొదటిగా పోలవరం తర్వాత పామాయిల్ రైతుల సమస్యల పరిష్కారం చేయడమే తన అజెండాగా పెట్టుకున్నానన్నారు.పామాయిల్ రైతులకు మేలు చేయటానికి ఎక్కడికైనా ఎంతవరకైనా వస్తానన్నారు.కేంద్ర మంత్రులతో మాట్లాడి పామాయిల్ రైతులకు ధరల ఇబ్బందులు లేకుండా చేస్తానన్నారు. ఈసారి మీటింగ్ ప్రభుత్వ అధికారులలో కలిపి పెట్టాలన్నారు.ఈ కార్యక్రమానికి పామాయిల్ రైతుల రాష్ట్ర అధ్యక్షులు బొబ్బర వీర రాఘవరావు గారు, జాతీయ కార్యదర్శి క్రాంతికుమార్ రెడ్డి, పెదవేగి ఆయిల్ ఫెడ్ అధ్యక్షులు ఉండవల్లి వెంకట్రావు, నవభారత్ అధ్యక్షులు ఆచంట సూర్యనారాయణ గాద్రేజ్ అధ్యక్షులు చింతమనేని హనుమంతరావు మరియు వందలాదిగా పామాయిల్ రైతులు పాల్గొన్నారు.

# శ్రీవారి ఆశీస్సులందుకున్నాం :శ్రీసిటీ ఛైర్మన్ శ్రీనివాస్‌రాజు

**తిరుమల,జులై 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు శ్రీసిటీ ఛైర్మన్ శ్రీనివాస్ రాజ తెలిపారు. స్వామివారి దయతో అంతామంచిజరుగుతుందని ఆకాంక్షించారు.శుక్రవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలుఅందుకున్నారు.



# వెంకన్న సేవలో సంగీత దర్శకుడు తమన్



**తిరుమల,జులై 12ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం బిజెపి నాయకుడు చికోటి ప్రవీణ్‌కుమార్, సినీ సంగీత దర్శకుడు తమన్, దర్శకుడు గోపీచంద్ కలసి దర్శించుకున్నారు. ఉదయం వీళ్ళు ఆలయం వద్దకు రాగానే అధికారులు స్వాగతం పలికారు. స్వామి వారితీర్థప్రసాదాలు అందుకున్నారు.

# ఇక అరికెపూడి గాంధీ వంతు!



ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

## కాంగ్రెస్‌లో చేరికకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే రెడీ

### ఆయనను బుజ్జగిస్తున్న బిఆర్ఎస్ అధిష్ఠానం

### ఎమ్మెల్యే గాంధీ రాకను వ్యతిరేకిస్తున్న జగదీశ్వర్‌గౌడ్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 12, ప్రభాతవార్త:** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పార్టీ మార్పుకు రంగం సిద్ధమైంది. గత శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన అరెకపూడి గాంధీ అధికార కాంగ్రెస్ పార్టీలో చేరికకు సిద్ధమయ్యారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని సమాచారం. గతకొన్ని రోజులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పార్టీ మారుతున్నారని జోరుగా ప్రచారం జరిగింది. చివరికి బిఆర్ఎస్ పార్టీకి చెందిన మరికొందరు ఎమ్మెల్యేలతో కలిసి ఆరెకపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారని తెలుస్తుంది. రాష్ట్రంలో కమ్మ సామాజిక వర్గంలో బలమైన నేతగా ఉన్న ఎమ్మెల్యే గాంధీని కాంగ్రెస్ పార్టీ వైపు వెళ్లడం కీలక పరిణామంగా మారుతుంది. గతంలో టిడిపిలో పనిచేసిన ఆరెకపూడి గాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం 2014లో టిడిపి అభ్యర్థిగా శేరిలింగంపల్లి నుంచి పోటీ చేసి భారీ విజయాన్ని అందుకున్నారు. అనంతరం జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో అత్యధిక స్థానాల్లో నాటి టిఆర్ఎస్ అభ్యర్థులు కార్పొరేటర్లుగా గెలుపొందడంతో ఎమ్మెల్యే గాంధీ సైతం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం వచ్చిన 2019 ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి శేరిలింగంపల్లి నుంచి అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. తాజాగా 2023లో సైతం బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేశారు. కాగా రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో అధికార కాంగ్రెస్ పార్టీలో గాంధీ చేరుతున్నారనే ఊహాగానాలు గతకొన్ని రోజులుగా వినిపించాయి. ఎట్టకేలకు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో ఎమ్మెల్యే గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని తెలుస్తుంది.

**ఫలించని ఎమ్మెల్సీ బుజ్జగింపు..**

కాగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ పార్టీ మార్పుపై సమాచారం అందుకున్న బిఆర్ఎస్ అధిష్టానం గాంధీని బుజ్జగించేందుకు ఖమ్మంకు చెందిన ఓ ఎమ్మెల్సీని రంగంలోకి దించింది. శుక్రవారం గాంధీని కలిసిన ఎమ్మెల్సీ పార్టీ మారవద్దని సూచించగా, గాంధీ ససేమిరా అన్నట్లు సమాచారం. నియోజకవర్గం కార్యకర్తల అభీష్టం మేరకు నడుచుకుంటానని గాంధీ తేల్చి చెప్పడంతో ఎమ్మెల్సీ దౌత్యం ఫలించలేదని తెలుస్తుంది. తన పార్టీ మార్పుపై ఎమ్మెల్యే గాంధీ ఇప్పటి వరకు అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు.

**వ్యతిరేకిస్తున్న జగదీశ్వర్‌గౌడ్ వర్గం..**

కాగా గత అసెంబ్లీ ఎన్నికల్లో గాంధీ ప్రత్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన జగదీశ్వర్‌గౌడ్ వర్గం ఎమ్మెల్యే చేరికను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరి, కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేసిన జగదీశ్వర్‌గౌడ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గాంధీకి గట్టిపోటీని ఇచ్చారు. ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా జగదీశ్వర్‌గౌడ్ వర్గం ఎమ్మెల్యే గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని వ్యతిరేకిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం ఎమ్మెల్యే గాంధీ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జగదీశ్వర్‌గౌడ్‌లతో జరిపారు.

# దోస్త్‌లో సీట్లు పొందినవారు కాలేజీల్లో చేరడానికి 18 వరకు గడువు

### 15 నుంచి మొదటి సంవత్సరం క్లాసులు

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024లో సీటు పొందిన విద్యార్థులు కాలేజీల్లో చేరడానికి గడువును పెంచారు. శుక్రవారం(జులై 12)తో కాలేజీల్లో చేరడానికి తుది గడువుగా ఉండగా.. గడువును కాస్త ఈ నెల 18 వరకు పెంచినట్టు తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం వరకు రాష్ట్రంలో 1,17,057 మంది విద్యార్థులు కాలేజీల్లో చేరినట్టు తెలిపారు. మిగిలిన వారు ఈ నెల 18 వరకు సీటు పొందిన కాలేజీల్లో చేరాలని సూచించారు. కాలేజీల్లో చేరకపోతే .. కేటాయించిన సీటు రద్దు అవుతుందన్నారు. మూడు విడతల్లో సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరడానికి 18 వరకు అవకావం కల్పించారు. ఇప్పటి వరకు మూడో విడతలో సీట్ల కేటాయింపు చేయగా.. వాటిలో సీట్లు పొందిన వారు ఇప్పటికే ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేశారు. అయితే సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన వారందరితోపాటు.. సీటు పొందిన విద్యార్థులందరూ కూడా ఆయా కాలేజీల్లో 18 వరకు చేరాల్సి ఉంటుంది. ఆయా కాలేజీల్లో చేరకపోతే.. విద్యార్థుల సీట్లు రద్దు అవుతాయని ఇప్పటికే దోస్త్-2024 అధికారులు ప్రకటించారు. మొదటి విడతలో 76,290 మందికి సీట్ల కేటాయింపు చేయగా.. రెండో విడతలో 41,533 మందికి సీట్ల కేటాయింపు చేశారు. ఇక మూడో విడతలో 73,662 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. దోస్త్-2024లో ఈ నెల 16 నుంచి 18 వరకు ఇంట్రా కాలేజెస్ యొక్క వెబ్ ఎంపికకి అవకాశం కల్పించారు. ఈ నెల 19న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన కాలేజీలో చేరిన విద్యార్థులకి మాత్రమే ఇంట్రా కాలేజెస్ ఫేజ్‌కి అవకాశం ఉంటుంది. డిగ్రీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ క్లాసులు ఈ నెల 15 నుంచి ప్రారంభించనున్నట్టు అధికారులు ప్రకటించారు. ఇప్పటి వరకు 1,17,057 మంది కాలేజీల్లో చేరారు.

# తెలంగాణ సిఇఒగా సుదర్శన్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 12:** రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిగా ఇంతకాలం పనిచేసిన వికాస్‌రాజ్ ఆ బాధ్యతల నుంచి శుక్రవారం తప్పుకున్నారు. ఆ స్థానంలో సుదర్శన్‌రెడ్డి నియమితులయ్యారు. చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన జిఏడీలో సర్వీసెస్,హ్యూమన్ రిసోర్స్ సర్వీసెస్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. దీనికి ముందు హైదరాబాద్ మెట్రో వాటర్ సర్వీసు ఎండీగా వ్యవహరించారు. గతంలో రాష్ట్ర సర్వీసులో ఉన్న వికాస్‌రాజ్ 2022 మార్చిలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన హయంలోనే అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికలతో పాటు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు,పట్టభద్రుల ఉప ఎన్నిక,రాజ్యసభ ఎన్నికలు జరిగాయి. దాదాపు రెండేండ్లకు పైగా సీఈవోగా పనిచేసిన వికాస్‌రాజ్ ఇప్పుడు ఆ బాధ్యతల నుంచి తప్పుకున్నారు.

# కవిత డిఫాల్ట్ బెయిల్ పిటిషన్, సిబిఐ అనుబంధ ఛార్జిషీట్‌పై విచారణ వాయిదా

**హైదరాబాద్, జులై 12, ప్రభాత వార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో శుక్రవారం నాడు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. కవిత దాఖలు చేసిన డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ తో పాటు సిబిఐ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌పై విచారించిన సిబిఐ ప్రత్యేక కోర్టు విచారణను వాయిదా వేసింది. లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహార్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌ఏ కవిత దాఖలు చేసిన డిఫాల్ట్ బె యిల్ పిటిషన్‌పై సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు)లో శుక్రవారం నాడు వాడి వేడిగా వాదనలు సాగాయి. కవిత తరపున ఆమె న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఈ స్కాంలో కవితకు ఎలాంటి పాత్ర లేకున్నా ఆమెను అన్యాయంగా అరెస్టు చేసి నాలుగు నెలలుగా జైల్లో వుం చారని, బెయిల్ కూడా ఇవ్వడం లేదని తెలిపారు. ఆఖరుకు సిబిఐ, ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో కూడా కవిత పాత్రపై ఎక్కడా ఆధారాలు లేకున్నా వేధించడం మా త్రమే వుందని ఆయన వాదిం చారు. అయితే ఈ వాదనలను సిబిఐ, ఈడీ తరపున వాదించిన న్యాయవాది తోసిపుచ్చారు. లిక్కర్ స్కాంలో కవిత పాత్రపై ఇప్పటికే అన్ని ఆధారాలతో కోర్టుకు వివరాలు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో అనుబంధ ఛార్జిషీట్‌ను కూడా దాఖలు చేశామని, దీనిని వెంటనే పరిగణనలోకి తీసుకోవాలని సిబిఐ, ఇడి తరపున వాదించిన న్యాయవాది కోర్టును కోరారు. ఈ స్కాంలో కవిత ముమ్మాటికీ నిందితురాలని ఆయన వాదించారు. కవితకు బెయిల్ ఇవ్వరాదని న్యాయవాది కోరారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి కావేరి బవేజా దీనిపై తదుపరి విచారణను ఈ నెల 22కు వాయిదా వేశారు.

# బిజెపిలోకి బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు

### ఢిల్లీ రాయబారంలో కీలక ఒప్పందం కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 12:** లోక్‌సభ ఎన్నికలు ముగిసినా తెలంగాణ రాజకీయాలు మాత్రం హాట్ హాట్‌గా సాగుతు న్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఘోర వైఫల్యం తర్వాత ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ఒక్కొక్కరుగా కారు దిగుతుండటంతో గులాబీ పార్టీ భవిష్యత్తు ఏమిటీ అనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ఈ క్రమంలో వలసలను నిలువరించడతో పాటు కవితకు బెయిల్ దక్కేలా అధినేత కెసిఆర్ బిజెపితో సీక్రెట్‌గా ఒప్పందం చేసుకునే ఆలోచనలో ఉన్నారని కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఇటువంటి తరుణంలో టిపిసిసి మీడియా కోఆర్డినేటర్,కాంగ్రెస్ పార్టీ స్పోక్ పర్సన్ సామ రామ్మోహన్ బిజెపిలో బిఆర్ఎస్ విలీనంపై శుక్రవారం ట్విట్టర్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు.

## 16న జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి రేవంత్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 12:** ఈనెల 16న జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం కానున్నారు. సచివాలయంలో 16వ తేదీన ఉదయం 9.30 గంటలకు సిఎం సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్లు,ఎస్పీలు,పోలీసు కమిషనర్లకు సిఎస్ శాంతికుమారి ఆదేశించారు. ధరణి,ప్రజాపాలన, ఖరీఫ్ సాగు,సీజనల్ వ్యాధులు, వనమహోత్సవం, విద్య, మహిళా శక్తి, డ్రగ్స్ నియంత్రణ, శాంతిభద్రతల నిర్వహణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. ఇటీవలే అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులతో సిఎం సమావేశం నిర్వహించారు. కొందరు కలెక్టర్లు కార్యాలయాలకే పరిమితమవుతున్నారని క్షేత్ర స్థాయిలో పాలన వ్యవస్థ మరింత పటిష్టం కావాలని చెప్పారు. తాను వారానికో జిల్లా పర్యటించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించనున్నట్లు తెలిపారు. ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించిన సిఎం రేవంత్ త్వరలో కరీంనగర్ జిల్లాకు వెళ్లే ఆలోచనలో ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతాం

### ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్యాదేవరాజన్



దివ్యాంగురాలి సమస్య తెలుసుకుంటున్న ప్రజావాణి ప్రత్యేకఅధికారి దివ్యాదేవరాజన్

**హైదరాబాద్ (బేగంపేట) జులై 12, ప్రభాతవార్త :** ప్రజావాణికి వివిధ సమస్యలపై వస్తున్న దరఖాస్తుల పరిష్కారానికి చొరవ చూపుతామని ప్రజా వాణి ప్రత్యేక అధికారి దివ్యా దేవరాజన్ అన్నారు. శుక్ర వారం మహాత్మా జ్యోతి బాపూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజా వాణీ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాలతోపాటు జంట నగరాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర ఖాస్తులను అందజేసారు. శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 546 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 115,పౌరసరఫరాల శాఖకు సంబంధించి 79,విద్యుత్‌శాఖకు సంబంధించి 50, హౌసింగ్‌కు సంబంధించి 64 దర ఖాస్తులు, మైనారిటీ సంక్షేమ శాఖకు సంబంధించి 41దరఖాస్తులు ఇతర శాఖలకు సంబంధించి 197 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

## ట్రాన్స్‌జెండర్ దారుణహత్య



శీల (ఫైల్)

**హైదరాబాద్ (సంజీవ్‌రెడ్డినగర్), జులై 12, ప్రభాతవార్త:** ట్రాన్స్‌జెండర్ దారుణ హత్యకు గురైన సంఘటన సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సనత్‌నగర్ ఇన్స్‌పెక్టర్ పురేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఫతేనగర్ పిట్టల బస్తీలో గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్‌జెండర్ శీల (27) శరీరంపైన, కాళ్లు, చేతులపైన కత్తు లతో గేసి, ముక్కలుగా నరికి చంపి నిర్మా నుష్య ప్రాంతంలో పడవేసి వెళ్ళిపోయారు. స్థానికుల సమాచారం మేరకు సనత్‌నగర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ పురేందర్‌రెడ్డి మాట్లాడుతూ జీడిమెట్లలో నివాసముంటున్న ట్రాన్స్‌జెండర్ శీల సనత్‌నగర్ పరిసర ప్రాంతాల్లో వసూళ్లకు రాగ శీల నుండి వసూళ్ల చేసిన డబ్బుల కోసం బాలానగర్‌కు చెందిన రౌడీ షీటర్లు ఈ హత్య చేసి ఉండవచ్చునని అనుమానిస్తున్నారు.

## అధికారుల ఒత్తిడి తాళలేక ఫారెస్టు ఉద్యోగి మృతి

**చౌటకూరు, జులై 12, ప్రభాతవార్త:** అధికారుల ఒత్తిడి తాళలేక ఫారెస్టు డిపార్టుమెంట్‌లో ఫ్లాంటేషన్ వాచర్‌గా విధులు నిర్వహిస్తున్న పుల్కల్ మండల పరిధిలోని మిన్పూర్‌కు చెందిన బేగరి బాలేష్ (50) గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. బాలేష్‌కు ఇటీవల కాలుకు చిన్నగాయం కావడంతో విధులకు రావద్దని పై అధికారులు బాలేష్‌కు హుకుం జారీచేశారు. దాంతో మనోవేదనకు గురైన బాలేష్ గురువారం డ్యూటీకి వెళ్లగా పైఅధికారుల ఒత్తిడి పెరగడంతో మనస్తాపానికి గురయ్యాడు. చికిత్స నిమిత్తం పుల్కల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు. విషయం తెలుసుకున్న అటవీశాఖ డివిజన్ మేనేజర్ విజయభారతి సిబ్బందితో శుక్రవారం బాలేష్ ఇంటికి చేరుకుని మృతదేహానికి నివాళులు అర్పించారు. దహన సంస్కారాలకు రూ. 7500 లను అందించారు. కుటుంబలో ఒకరికి ఉద్యగం వచ్చేలా తన వంతు కృషి చేస్తానన్నారు.



మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు

## అంతర్‌జిల్లా దొంగల ముఠా గుట్టురట్టు

### 43 తులాల బంగారం, 5 కిలోల వెండి, రెండు బైకులు స్వాధీనం

### మీడియాతో జిల్లా ఎఎస్పీ సంజీవరావు

**సంగారెడ్డి టౌన్, జులై 12, ప్రభాతవార్త:** వరుస దొంగ తనాలకు పాల్పడుతూ అటు ప్రజలకు, ఇటు పోలీసులకు కంటి మీద కునుకు కరువయ్యేలా చేస్తున్న అంతర్‌జిల్లా దొంగల ముఠాకు సంగారెడ్డి పోలీసులు చెక్ పెట్టారు. సంగారెడ్డిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియాకు జిల్లా అదనపు ఎస్‌పి ఎ.సంజీవరావు వివరాలు వెల్లడించారు. నిందితులు సిర్గాపూర్ మండలం బిబ్లియ తండాకు చెందిన జాదవ్‌జైరాం(38), జాదవ్‌శంకర్,(38), నారాయణఖేడ్ మండలం చందర్‌నాయక్‌తండాకు చెందిన ఇప్పాసింగ్(37)లు ముఠాగా ఏర్పడి సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, సిరిసిల్ల తదితర జిల్లాల్లోని శివారు ప్రాం తాల్లోని తాళం వేసిన ఇళ్లను ఎంచుకుని రాత్రికి దొంగతనాలకు పాల్పడుతూ వస్తున్నారు. గత నెల 8న అందోల్ మండలం ఎర్రారంలో తాళం వేసి ఉన్న 8 ఇండ్లలో, మాసాన్‌పల్లిలో 4 ఇండ్లలో, 14న చౌటకూరులో 5 గృహాల తాళాలు పగలగొట్టి బంగారం, వెండి ఆభరణాలు, నగదును చోరీ చేశారన్నారు. సంగారెడ్డి డిఎస్‌పి సత్యయ్యగౌడ్, జోగిపేట సిఐ అనిల్ కుమార్, పుల్కల్ ఎస్ఐ శ్రీకాంత్, జోగిపేట ఎస్ఐ అరుణ్‌కుమార్ తమ సిబ్బందితో బృందాలుగా ఏర్పడి నెలరోజులుగా గాలింపులు చేపడుతుండగా ఈ నెల 12న బిబియా నాయక్‌తండాలో దొంగలను పట్టుకున్నారు. దోపిడి సొత్తును స్వాధీనం చేసుకుని బిబియా తండాకు చెందిన జాదవ్ మాలిబాయి, రాథోడ్ రాఖలీబాయి ఉపయోగించిన బైక్, సెంట్రింగ్ రాడ్, గ్లౌస్‌లను రికవరీ చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు అదనపు ఎస్‌పి వివరించారు.

## దేశ సాంస్కృతిక పటంలో తెలంగాణ వెల్లివిరియాలి

### నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

### తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ప్రముఖ నాట్యగురువు అలేఖ్య పుంజాల



బాధ్యతలు స్వీకరిస్తున్న అలేఖ్య పుంజాల, చిత్రంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మామిడి హరికృష్ణ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 12, ప్రభాతవార్త :** ఈరోజు తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ప్రఖ్యాత నాట్యగురువు, నృత్యకళాకారిణి, అనేక జాతీయ అవార్డులు అందుకున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ డా. అలేఖ్య పుంజాల తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశ సాంస్కృతిక పటంలో వెల్లివిరియజేస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచిన నీటిపారదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమకుమార్‌రెడ్డి అలేఖ్య నేతృత్వంలో అకాడమీ తెలంగాణ సంస్కృతి, కళారూపాలను నిలబెట్టేందుకు, ప్రోత్సహిం చేందుకు అనేక కొంగ్రొత్త విభిన్న కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

ముందుగా అలేఖ్య పుంజాల వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య దైవపూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డితోపాటు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, పద్మావతిరెడ్డి, ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ లతోపాటు వివిధ ప్రముఖ సాంస్కృతిక సంస్థల అధ్యక్షులు, నాటక, వివిధ కళల కళాకారులు పెద్దసంఖ్యలో పాల్గొని అలేఖ్య పుంజాలకు శుభాభినందనలు తెలిపారు.

అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన ఆచార్య అలేఖ్య పుంజాల తన స్పందనలో ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, సాంస్కృతిక, పర్యాటక, యువజన సర్వీసులశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, విచ్చేసిన మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దుద్దిళనఅల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, పద్మావతిరెడ్డి, డా. మామిడి హరికృష్ణ, ఎం.మహేష్‌యాదవ్ తదితర ప్రముఖులకు కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ కళారంగాన్ని, కళలను ఇతోధికంగా ప్రోత్సహించి విశ్వవ్యాప్తం చేయడానికి, అందరు కళాకారులను ప్రోత్స హించడం, కొత్తగా చిన్నారులను అత్యుత్తమ భావికళాకారులు తీర్చిదిద్దడానికి తన శాయసక్తులా కృషిచేస్తానని హామీనిచ్చారు.

## నేడు ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలతో సిఎం సమావేశం

### కాలేజీల సమస్యలతోపాటుతో అకడమిక్ అంశాలపై చర్చ

### నాణ్యమైన ఇంజినీరింగ్ విద్య అందించడంపై కూడా..

### రీయింబర్స్‌మెంట్ బకాయిలు సిఎం దృష్టికి తేనున్న యాజమాన్యాలు

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరు వాత మొదటిసారి ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాలతో భేటీ కానున్నారు. నేడు (శనివారం) కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూలో ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు. విద్యా శాఖ కూడా తనదగ్గరే ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ సమావేశాన్ని నిర్వహించనున్నారు. జేఎన్‌టీయూ కొత్తగా నిర్మించిన భవనాలను ప్రారంభించిన అనంతరం యాజమాన్యాలతో సీఎం సమావేశం నిర్వహించనున్నారు.

తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారిగా ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలతో రేవంత్ రెడ్డి భేటీ అవుతున్నారు. ఈ సందర్భంగా ప్రైవేటు కాలేజీలు నాణ్యమైన ఇంజినీరింగ్ విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అలాగే ఇంజనీరింగ్ కాలేజీల్లో విద్య బోధనతోపాటు.. ఇతర సమస్యలను వారితో చర్చించే అవకాశం ఉంటుందని కాలేజీ యాజమాన్యాలు అంచనా వేస్తున్నాయి. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ఇప్పటికే నిర్ణయించిన నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాల అభిప్రాయాలను కూడా తీసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్లను అమ్ముకోవడం ప్రతి ఏడాది సమస్యగా పత్రికల్లో వార్తలు వస్తున్న నేపథ్యంలో వాటిపై కూడా సీఎం కాలేజీ యాజమాన్యాలతో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కోర్సు పూర్తి కాగానే వెంటనే ఉపాధి లభించేలా కోర్సులు ఉండేలాగా .. కోర్సుల రూపకల్పనపై కూడా కాలేజీ యాజమాన్యాలతో చర్చించి.. వాటి సిలబస్ గురించి కూడా చర్చించే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు కూడా తమకు ఉన్న సమస్యలను నేరుగా సీఎం దృష్టికి తీసుకొచ్చే అవకాశం ఉంది. ఫీజురీయింబర్స్‌మెంట్ సమస్య తీవ్రంగా ఉంది. మొత్తం ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో సుమారు 70 శాతం వరకు ఇంజనీరింగ్ కోర్సులకే ఉంటుంది. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 6800 కోట్ల బకాయిల్లో ఇంజనీరింగ్ విద్యార్థులకి సంబంధించిన రీయింబర్స్‌మెంట్ సుమారు రూ. 3000 కోట్ల నుంచి రూ. 3500 కోట్ల వరకు ఉంటుంది. ఈ నేపథ్యంలో దీని గురించి యాజమాన్యాలు సీఎంతో మాట్లాడే అవకాశం ఉంటుంది. అలాగే ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల నిర్వహణలోనూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలాగా చూడాలని సీఎం ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలను కోరే అవకాశం ఉంటుంది.

## ఆరోరోజు కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలకు 89.84 శాతం హాజరు

### 16 వరకు కొనసాగనున్న పరీక్షలు

### కన్వీనర్ పాండురంగారెడ్డి

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 7 సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న యూనివర్సిటీలతోపాటు సాంకేతిక కోర్సులను అందిస్తున్న జేఎన్‌టీయూలోనూ పీజీ, పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్-2024 పరీక్షలు ఆరో రోజు ప్రశాంతంగా జరిగాయి. పరీక్షలు ఈ నెల 6 నుంచి ప్రారంభం కాగా.. శుక్రవారం ఆరో రోజు పరీక్షలు కొనసాగాయి.

ఆరో రోజు పరీక్షలకి 89.84 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో రోజు పరీక్షలకి 18,411 మందికి కేటాయించగా వారిలో 16,542 మంది హాజరయ్యారు. పరీక్షలకి కేటాయించిన వారిలో 89.84 శాతం మంది హాజరయ్యారు. పరీక్షలను మూడు సెషన్లలో నిర్వహిస్తున్నారు. సీపీజీఈటీ-2024ని ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తోంది.

రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీని నిర్వహిస్తున్నారు. వాటిలో ఎంఏ, ఎంకామ్, ఎంఎస్‌సీ, ఎంసీజీ, ఎంఎల్ఐబీఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, పీడీ డిప్లమా కోర్సులు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

47 పీజీ కోర్సులతోపాటు 4 ఇంటిగ్రేటెడ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ-2024ను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 294 కాలేజీల్లో సుమారు 47000 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటలకు ఒక సెషన్, రెండో సెషన్ మధ్యాహ్నం 1 గంటల నుంచి 2.30 గంటల వరకు.. మూడో సెషన్ సాయంత్రం 4.30 గంటల నుంచి 6 గంటల వరకు మూడు సెషన్‌లలో నిర్వహిస్తారు. ఈ పరీక్షలు ఈ నెల 16 వరకు కొనసాగనున్నాయి. మొత్తం 45 సబ్జెక్టుల్లో ప్రవేశాలకు పరీక్షలను నిర్వహిస్తున్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ పరీక్ష మరింత కఠినం

### ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ నిర్వహణకు అధికారుల సన్నాహాలు

### ట్రాక్‌పై కృత్రిమ ట్రాఫిక్ సృష్టించి అవగాహన

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త :** తెలంగాణలో ఫోర్ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియ మరింత కఠినం కానుంది. ప్రస్తుతం ఉన్న విధానాన్ని ఆధునీకరించాలని ఆర్టీఏ అధికారులు నిర్ణయించారు. డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీకి సంబంధించి కొనసాగుతున్న మాన్యువల్ విధానం కంటే మరింత ప్రామాణికంగా డ్రైవింగ్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకోసం ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. డ్రైవింగ్‌పై పూర్తి అవగాహన లేకుండా లైసెన్స్ పొందే వారిని అడ్డుకునేందుకు ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇటీవలి కాలంలో కారు, ఇతర భారీ వాహనాల కారణంగా ప్రమాద ఘటనలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. వాహన చోదకులు డ్రైవింగ్‌లో పూర్తి పర్‌ఫెక్ట్ కాకుండానే రోడ్లపైకి వస్తుండటంతో వారితో పాటు ఇతరుల ప్రాణాలకూ ముప్పు ఏర్పడుతోంది. అయితే, అందుబాటులోకి తీసుకురానున్న కొత్త పద్ధతిలో రహదారులపై నిత్యం ఎదురవుతున్న ఇబ్బందులను టెస్ట్ ట్రాక్‌పై కృత్రిమంగా కల్పించడమే ఈ కొత్త విధానం లక్ష్యం. ఇకపై లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వాళ్లు తప్పనిసరిగా పరీక్ష రాయాల్సిందే. ట్రాక్ మీద వాహనం నడిపిన తరువాతే లైసెన్స్ పొందుతారు. ట్రాక్ మీద వాహనం నడిపేటప్పుడు కంప్యూటర్‌లో రికార్డు అవుతుంది. ఏదైనా చిన్న తప్పు చేసినా పరీక్ష ఫెయిల్ అయినట్లుగానే పరిగణిస్తారు. కాగా, కొత్తగా ఆర్టీయే అమలు చేయబోయే ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్ట్‌లో 5 ట్రాక్‌లు ఏర్పాటు చేస్తారు. ముందుగా హెచ్ ట్రాక్‌లో ఆర్టీయే ప్రమాణాల్లో పేర్కొన్న విధంగా వాహనాన్ని రివర్స్ చేయాల్సి ఉంటుంది. ఆ తరువాత ఎస్ అనే ట్రాక్‌లో ఒక మూల నుంచి మరో మూలకు వెహికిల్‌ను టర్న్ చేయాలి. అలాగే, కె అనే ట్రాక్‌లో బాగా మలుపులు, ఎత్తుపల్లాలు, ఎత్తయిన ప్రదేశాలు, చిన్న లోయలు వంటివి ఏర్పాటు చేస్తారు. ఆ ట్రాక్‌లో వాహనాన్ని నడిపి చివరగా బండిని పార్కింగ్ చేసి చూపించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ అంతా కంప్యూటర్లో రికార్డ్ అవుతుంది. ట్రాక్‌పై వాహనాన్ని నడిపేటప్పుడు ఏ చిన్న మిస్టేక్ చేసినా మరో నెల పాటు శిక్షణ తీసుకుని మళ్లీ రమ్మంటారు. పూర్తి కంప్యూటరీకరణ కావడంతో ఇక్కడ అధికారులు, సిబ్బంది నిర్వహణకు అవకాశం ఉండదనీ, బ్రోకర్లకు కూడా అవకాశం ఉండదని రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

## త్వరలో బిఆర్ఎస్ శాసనసభా పక్షం కాంగ్రెస్‌లో విలీనం

### ఎమ్మెల్యే దానం నాగేందర్

**హైదరాబాద్ (పంజగుట్ట), జులై 12, ప్రభాతవార్త:** **త్వరలోనే బీఆర్ఎస్** శాసనసభాపక్షం కాంగ్రెస్‌లో విలీనం కానుందని ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులపై విరుచుకు పడ్డారు. బీఆర్ఎస్‌నుండి ఇంకా వలసలు కొనసాగుతాయని ఆ పార్టీలో నలుగురు ఎమ్మెల్యేలు తప్ప మిగిలే పరిస్థితి లేదని నాగేందర్ అభిప్రాయపడ్డారు. బిఆర్ఎస్‌ను కేటీఆర్ ఓ కార్పొరేట్ కంపెనీలా నడిపారని విమర్శించారు. ఎమ్మెల్యేలకు కేసీఆర్ అపాయింట్‌మెంట్ కూడా దొరికేదికాదని, ఒకవేళ దొరికినా గంటల తరబడి నిలబెట్టేవారన్నారు. బీఆర్ఎస్ నాయకత్వంపై నమ్మకంలేకనే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. ఆ పార్టీలో ఎమ్మెల్యేలను పురుగుల్లా చూసేవారు, విలువలేని చోట ఉండలేకనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో అందరికి విలువ ఉంటుందని, గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎమ్మెల్యేలకు ప్రత్యేక నిధి ఉండేదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యేలకు నిధులే కాదు గౌరవం కూడా కొరవడిందని అన్నీ కేటీఆర్ బినామీలే వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు.

కేటీఆర్ అతని బినామీలు దోచుకున్న వివరాలు తనదగ్గర ఉన్నాయని ఆ వివరాలు త్వరలోనే బయట పెడతానన్నారు. ఎమ్మెల్యేలను కాపాడుకోవడానికి బీఆర్ఎస్ నేతలు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారన్నారు. రెండు రోజుల్లో మరో ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరనున్నారని, మరో 15 రోజుల్లో బీఆర్ఎస్ మెర్జ్ అవుతుందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అక్రమాలన్నీ బయటకు తీయడమే కాకుండా కేటీఆర్ ఫ్రెండ్స్ కథలన్నీ బయట పెడతానన్నారు. గుండు శ్రీధర్,సత్యం రామలింగరాజు కొడుకుతోపాటు రాజేష్‌రాజు లాంటి వారు ఎన్ని వందల కోట్లు సంపాదించారో లెక్కలన్నీ బయటకు తీస్తామని హెచ్చరించారు. ఆత్మగౌరవం ఉన్నవారు ఎవరూ బీఆర్ఎస్‌లో ఉండరని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం నాయకత్వం ఎమ్మెల్యేలకు గౌరవం ఇస్తుందని మరో ప్రశ్నకు సమాధానంగా వ్యాఖ్యలు చేశారు. నామీద యాంటీడిఫెక్షన్ విషయం కోర్టులోనే తేల్చుకుంటానని, ఈ విషయం తేలేలోపు ఆ పార్టీ ఉంటదో ఉండదోనని ఆయన వ్యాఖ్యానించారు.

## 46 మందిని బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకొన్నది తప్పని నిరూపించగలవా?

### కెటిఆర్‌కు సవాల్ విసిరిన షబ్బీర్‌అలీ

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ హయాంలో 46మందిని కాంగ్రెస్ ఇతర పార్టీలకు చెందినవారిని పార్టీలో చేర్చుకున్నారని ఇది తప్పని నిరూపిస్తే రాజకీయాలనుంచి తప్పుకుంటానని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ ఒక పత్రికా ప్రకటనలలో పేర్కొన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్‌కు కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ సవాల్ విసిరారు. తలసానని టిడిపికి రాజీనామా చేయకుండానే మంత్రి చేసింది కెటిఆరే అని ఆయన పేర్కొన్నారు. మండలిలో తాను ప్రతిపక్షనేతగా ఉన్నా దాన్ని లేకుండా చేసింది కెటిఆరే అని అన్నారు. తేదిల వారిగాకెటిఆర్ ఎం ఎల్ ఏలను చేర్చుకున్నలిస్ట్ చెప్పడానికి నేను రడీఅనిఆయన అన్నారు. కోనేరు కోనప్ప, ఇంద్రకరణ్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, ఇలా వరుసబెట్టి చేర్చుకున్నది కెటిఆరే అని ఆయన అన్నారు. తానుచెప్పింది తప్పని చెబితే రాజకీయాలనుంచి తప్పుకుంటా అని ఆయన అన్నారు. నువ్వు ఇది నిజమైతే ఏంచేస్తావో చెప్పు అని ప్రశ్నించారు.

## నాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద గొడ్డలి, కత్తితో జేబుదొంగల హల్‌చల్

### పోలీసు కాల్పుల్లో దొంగకు గాయాలు

**హైదరాబాద్, (గోషామహల్) జులై 12, ప్రభాతవార్త:** నగరంలోని నాంపల్లి రైల్వేస్టేషన్ వద్ద గురువారం అర్ధరాత్రి గొడ్డలి, కత్తితో తనిఖీల్లో వున్న పోలీసులపై దాడికి దిగిన ఇద్దరు జేబుదొంగలపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక దొంగ కాలికి గాయం కాగా పారిపోయిన మరో దొంగను పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. పోలీసులపై దాడికి దిగిన ఇద్దరు జేబు దొంగలుగా గుర్తించారు. వీరిద్దరు మాంగార్ బస్తీకి చెందిన వారుగా, ఫుట్‌పాత్‌లపై నిద్రపోయే వ్యక్తులపై రాత్రి వేళల్లో దాడిచేసి వారి వద్ద వుండే నగదు, సెల్‌ఫోన్లను దోచుకునే దొంగలుగా గుర్తించారు. కాల్పు ల్లో గాయపడ్డ నేరగాడిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా అతని పరిస్థితి బాగానే వుందని వైద్యులు తెలిపారు.

వివరాలను సెంట్రల్ జోన్ డిసిపి అక్షాంశ్ యాదవ్ శుక్రవారం మీడియాకు వెల్లడించారు. గడచిన నెల రోజుల వ్యవధిలో మొదట సికిందరాబాద్‌లోని గోపాలపురం వద్ద, ఆ తరువాత సైదాబాద్ వద్ద నేరగాళ్లను పట్టుకునే క్రమంలో గస్తీ పోలీసులు కాల్పులకు పాల్పడడం విదితమే. మాంగార్ బస్తీకి చెందిన రాజు(19), మహమ్మద్ ఖాజా అలియాస్ అయాన్ (19) గొడ్డలితోపాటు కత్తిని దాచుకుని వెళుతుండగా గస్తీ కానిస్టేబుళ్లు ఆపి సోదా చేశారు. రాజు తన వద్ద వున్న గొడ్డలితో గస్తీ కానిస్టేబుళ్లపై దాడికి యత్నించగా అయాన్ కొంతదూరం వెళ్లి అక్కడ వున్న రాళ్లతో దాడిచేశాడు. గస్తీ కానిస్టేబుళ్లు ఇద్దరు జేబు దొంగలను లొంగిపొమ్మని హెచ్చరించినా రాజు అనే దొంగ గొడ్డలితో రెచ్చిపోగా వెంటనే తేరుకున్న కానిస్టేబుళ్లు తుపాకితో అతనిపై కాల్పులు జరపగా రాజు కుడి తొడకు గాయం అయ్యింది. అయాన్ పారిపోయాడు. కాగా కాల్పుల్లో గాయపడ్డ జేబుదొంగ రాజును పోలీసులు వెంటనే ఉస్మానియా ఆసుపత్రికి తరలించి దీనిపై పై అధికారులకు స మాచారం అందించారు. జేబు దొంగలపై కాల్పుల విషయం తెలిసిన వెంటనే నాంపల్లి పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేబట్టారు. గాయపడ్డ దొంగకు ఉస్మానియా ఆసుపత్రిలో వైద్యం అందించగా అతను కోలుకుంటున్నాడు.

## కళా సంస్థలకు అండగా త్యాగరాయ గానసభ

### 'కళామారుతి' పేరుతో నూతన వేదిక ప్రారంభం



ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కళావిఎస్.జనార్దనమూర్తి, యు.విద్యాసాగర్, జంగంరావుగౌడ్,సిహెచ్‌వి.ప్రసాద్, తాళ్ళపల్లి చక్రపాణి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 12, ప్రభాతవార్త:** త్యాగరాయ గానసభ కళాసంస్థలకు అండగా ఉంటూ వారికి తోడ్పాటును అందిస్తామని గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అన్నారు. జంటనగరాల్లో ప్రసిద్ధి పొందిన శ్రీ త్యాగరాయ గానసభ గతంలో నాలుగు వేదికలపై సంగీత, నృత్య, నాటక, సాహిత్య కార్యక్రమాలు జరిగేవి, వీటికి తోడుగా మరో కళావేదిక శుక్రవారం ప్రారంభించారు. గానసభ మొదటి అంతస్తులో 'కళామారుతి' పేరుతో నూతన వేదికను ప్రారంభించారు. కళాకారులకు వేది కలు తగిన సౌకర్యాలతో అందిస్తున్నామని జనార్ధనమూర్తి అన్నారు. హాస్యావధాని శంకరనారాయణ, ప్రముఖ పాత్రికేయుడు శంకరనారాయణ మాట్లాడుతూ వేదికలు ఎన్ని ఉన్నా కొరత ఉందని కళాకారులు గానసభ వేదికలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ హాల్‌ను 365 రోజులు ఉచితంగా అందిస్తామని జనార్ధనమూర్తి వివరించారు. గానసభ పాలక మండలి ఉపాధ్యక్షుడు గుండవరపు యు.విద్యాసాగర్, కె.జంగరావుగౌడ్, గానసభ సంయుక్త కార్యదర్శి తాళ్ళపల్లి చక్రపాణి, సిహెచ్‌వి.ప్రసాద్, బండి శ్రీనివాస్, బమిడి ఉష, బండి నాగజ్యోతి, కళా శ్రీ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సంఘటనా స్థలంలో విచారణ చేస్తున్న పోలీసులు

## ఉప్పల్‌లో భార్యను హత్య చేసి భర్త పరార్

### శవాన్ని బాత్‌రూమ్‌లో మూటకట్టి పడేసిన వైనం

**హైదరాబాద్ (ఉప్పల్), జులై 12, ప్రభాతవార్త :** ఒడిశాకు చెందిన ఓ వ్యక్తి భార్యను హత్యచేసి పరారైన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎసిపి ఎ.చక్రపాణి, సిఐ ఎలక్షన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాలోని కేంద్రపర మండలం, అయాబాకు చెందిన ప్రదీప్‌బోలా(40) నగరానికి వలసవచ్చి ఉప్పల్ న్యూభరత్‌నగర్‌లో అద్దెఇంట్లో నివాసం ఉంటు న్నాడు. ఇతనికి భార్య మధుస్మిత(32), కూతురు జ్యోతి(2)ఉంది. ఇదే ప్రాంతంలోని కోణార్క్ టిఫిన్ సెంటర్‌లో ప్రదీప్‌బోలా వంట మాస్టర్‌గా పని చేస్తున్నట్లు తెలిపారు. ఇదే ఇంట్లో బీహార్, ఒడిశా చెందిన పలువురు వ్యక్తులు కూడా అద్దెకు ఉంటున్నారు. శుక్రవారం ఉదయం ప్రదీప్ బోలా ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు గమనించి ఇంటియజమానికి ఫిర్యాదు చేశారు. యజమాని వచ్చి తాళాలు పగలగొట్టి చూడగా ఇంటి బాత్‌రూమ్‌లో గోనె సంచిలో చుట్టిపడేసిన మధుస్మిత మృతదేహం కనిపిం చింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ప్రదీప్‌బోలా ఈనెల 6 నుంచి టిపిన్ సెంటర్‌కు రావడం లేదని పోలీసులు తెలిపారు. అతని కుమార్తెను తీసుకుని పరారీ అయి ఉండవచ్చని పోలీసులు పేర్కొంటున్నారు. కుటుంబ సమస్యలతోపాటు, భార్యపై అనుమానంతో గొడవ పడుతుండేవారని పోలీ సులు తెలిపారు. మధుస్మితను చున్నీతో గొంతునులుమి హత్యచేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సినీ కెరీర్‌లో నందమూరి 50యేళ్లు పూర్తి

నందమూరి బాలకృష్ణ 30.8.1974న విడుదలైన తెలుగు చిత్రం 'తాతమ్మ కల'తో తన సినీ కెరీర్ను హీరోగా ప్రారంభించి, హీరోగా తన కెరీర్లో 50యేళ్ల తర్వాత కూడా, సినిమా ఇండస్ట్రీలో హాట్రిక్‌లతో హీరోగా కొన సాగుతున్నాడు. 50యేళ్లుగా తెలుగుచిత్ర పరిశ్రమలో వైవిధ్యమైన పాత్రల్లో హీరోగా కొనసాగుతున్న ప్రపంచం



లోనే ఏకైక కళాకారుడు శ్రీ నందమూరి బాలకృష్ణ. ఆయన గోల్డెన్ జూబ్లీ సిని హీరో. రాజకీయ రంగంలో ఆయన వరుసగా మూడు పర్యాయాలు ఎ.పి. శాసనసభకు ఎన్నికైక హిందూపూర్ ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించారు. ఇప్పుడు సిల్వర్ జూబ్లీ జరుపుకుంటున్న హైదరాబాద్‌లోని బసవ తారకం ఇండో-బ్రిటీష్ కేన్సర్ హాస్పిటళుకు ఆయన చైర్మన్‌గా ఉన్నారు. ఈ ఆసుపత్రిని అభివృద్ధి చేసేందుకు ఆయన చేసిన అవిశ్రాంత కృషి మరువలేనిది. ఇక్కడ కేవలం భారతదేశం నుంచి వచ్చిన రోగులు మాత్రమే కాకుండా విదేశాల నుంచి వచ్చిన రోగులు కూడా చికిత్స పొందుతున్నారు. బాలకృష్ణ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. సినీ పరిశ్రమలో, రాజకీయ రంగంలో ఎమ్మెల్యేగా అలాగే ప్రజాసేవలో ఆయన చేసిన సేవలు అందరి ప్రశంసలు అందుకుంటున్నాయి. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ తన సినీ కెరీర్కి 50యేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ.కె.ఎల్ దామోదర్ ప్రసాద్, తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి గౌరవ కార్యదర్శి, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు. శ్రీ సునీల్ నారంగ్, తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు, శ్రీ టి.ప్రసన్న కుమార్, గౌరవ కార్యదర్శి, కోశాధికారి తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి, తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ 24 క్రాఫ్ట్స్ ప్రెసిడెంట్ శ్రీ వల్ల భనేని అనిల్ ఆయనను కలిసి శుభా కాంక్షలు తెలియచేస్తూ సినీ పరిశ్రమ లోని ప్రముఖ వ్యక్తులు 01సెప్టెం బరు 2024న తెలుగు చలన చిత్ర పరిశ్రమ ఆయనకు సన్మానం చేయబోతోం దనీ, అందుకు అంగీకరించా ల్సిందిగా అభ్యర్థిం చారు. భారతీయ సినిమా, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు కూడా ఈ సన్మాన సభ లో పాల్గొంటా రు. శ్రీ నంద మూరి బాల కృష్ణ అభ్య ర్థనను అంగీ కరించారు. తదుపరి వీరిం దరూ శ్రీ నంద మూరి బాల కృష్ణకి ధన్య వాదాలు తెలి య చేశా రు.

# అందరికి నచ్చే మూవీ 'డార్లింగ్'

## డైరెక్టర్ అశ్విన్ రామ్

ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ కె.నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఎంటర్‌టైనింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. డార్లింగ్ జులై 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ అశ్విన్ రామ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. **డార్లింగ్ సినిమాకి అపరిచితుడు మూవీ ఇన్స్‌ప్రెషన్ అనుకోవచ్చా?** లేదండి. స్ప్లిట్ పర్సనాలిటీ కామన్‌గా కనిపించవచ్చు. కానీ కథ, కాన్ ఫ్లిక్ట్ పరంగా ఈ రెండు డిఫరెంట్ మూవీస్.

**డార్లింగ్ పేరుతో సూపర్ హిట్ సినిమా వచ్చింది. ప్రభాస్ గారిని అందరూ డార్లింగ్ అని పిలుస్తారు. ఈ సినిమాకి అదే టైటిల్ పెట్టడం ఎలా అనిపించింది?** ప్రభాస్ గారి డార్లింగ్ కల్ట్ హిట్ మూవీ. ప్రభాస్ గారిని అందరూ డార్లింగ్ అంటారని మా యూనిట్ అందరికీ తెలుసు. అయితే ఈ కథకు డార్లింగ్ అనే టైటిల్ యాప్ట్. **డార్లింగ్ నవ్విస్తుందా? ఎమోషనల్ టచ్‌తో మెసేజ్ కూడా ఉందా?** నాకు సందేశాలు ఇవ్వడం ఇష్టం ఉండదు. సినిమా చూపినప్పుడు ఎంటర్ టైనింగ్‌గా ఉండాలనేది చూస్తాను. ఎంటర్ టైనింగ్ ఉంటూనే ఒక సోషల్ రెస్పాన్స్ బిలిటీతో కూడిన సినిమాలు చేయడానికి ఇష్టపడతాను. డార్లింగ్ కూడా అలా చేసిన సినిమానే.

**ట్రైలర్ చూపినప్పుడు డార్లింగ్ చాలా క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనిపించింది. మరి సెన్సార్ బోర్డ్ యు/ఎ సర్టిఫికేట్ ఇవ్వడానికి కారణం?** ఇందులో స్ప్లిట్ పర్సనాలిటీ డిస్‌ఆర్డర్‌తో డీల్ చేశాం. అది సెన్సిటివ్ డిస్‌ఆర్డర్. ఆ కారణంగానే యు/ఎ ఇచ్చారు. ఒక్క కట్ కూడా చెప్పలేదు. చాలా క్లీన్ ఫిల్మ్ ఇది. పెద్దల సమక్షంలో పిల్లలు చూడొచ్చు.

**ఈ మధ్యకాలంలో వైఫ్ అండ్ హస్బెండ్ కథలు పెద్దగా రాలేదు కదా.. డార్లింగ్ విషయంలో మీకు అంచనాలు ఏమిటి?** వైఫ్ అండ్ హస్బెండ్ అంటే సిమిలర్ టు లవ్ స్టోరీ. మ్యారేజ్‌ని హ్యాండిల్ చేయడంలో డిఫరెంట్ పర్స్పెక్టివ్ చూపించే కథ ఇది. డెఫినెట్‌గా అందరినీ ఎంటర్‌టైన్ చేస్తుంది.

**వైఫ్ అండ్ హస్బెండ్ 'రాజారాణి' గుర్తుకువస్తుంది. ఆ సినిమా పోలికలు ఇందులో ఉంటాయా?** రాజారాణికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాను. రొమాంటిక్ కామెడీకి రాజారాణి పర్ఫెక్ట్ ఎగ్జాంపుల్. ఆ సినిమా నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. డార్లింగ్‌లో వైఫ్ అండ్ హస్బెండ్‌కి సంబంధించిన డిఫరెంట్ పర్స్పెక్టివ్‌ని ప్రెజెంట్ చేస్తున్నాం.

**హీరో ప్రియదర్శి గురించి?** డార్లింగ్‌కి పెర్ఫెక్ట్‌గా హీరో ప్రియదర్శి. ఓ సినిమా షూటింగ్‌లో మేము కలిశాం. చాలా క్లోజ్ ఫ్రెండ్స్ అయ్యాం. ఆయన వలనే ఈ ప్రాజెక్ట్ సాధ్యపడింది.

**స్ప్లిట్ పర్సనాలిటీ అనంటే విక్రమ్ గుర్తుకు వస్తారు..ఇలాంటి క్యారెక్టర్‌ని నభా నటేష్ ఎలా చేశారు?** డార్లింగ్ స్క్రిప్ట్ వెరీ ఛాలెంజింగ్. తన క్యారెక్టర్‌ని ఎలా మ్యాచ్ చేయగలననే దానిపైనే నభా దృష్టిపెట్టారు.

**అనన్య నాగేళ్ల క్యారెక్టర్ గురించి?** అనన్య నాగేళ్లది వెరీ ఇంపార్టెంట్ రోల్. ఆమెకు కథ అంతా చెప్పాను. ఆ పాత్రని చాలా ఇష్టపడి చేశారు.

**తెలుగులో దర్శకుడిగా పరిచయం కావడం ఎలా అనిపిస్తోంది?** చిన్నప్పటి నుంచి తెలుగు సినిమాలు చూసి చాలా ఎంజాయ్ చేశాను. తెలుగు సినిమాలపై నాది వన్ సైడ్ లవ్. ఎప్పటి నుంచో తెలుగు సినిమా చేయాలని ఉండేది. ఈ సినిమాతో ఆ కల తీరినందుకు చాలా ఆనందంగా ఉంది. **ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌లో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ చాలా విజనరీ ప్రొడ్యూసర్స్. వారికి కంటెంట్ పైనే పూర్తి నమ్మకం. నిరంజన్, చైతన్య మేడంకి కంటెంట్ నచ్చితే మరో ఆలోచన లేకుండా ఎక్కడా రాజీపడకుండా నిర్మిస్తున్నారు.

**వివేక్ సాగర్ మ్యూజిక్ గురించి?** వివేక్ సాగర్ మ్యూజిక్‌కి నేను పెద్ద ఫ్యాన్ ని. కానీ వివేక్ ఎక్కువ సినిమాలు చేయరు. అయితే కంటెంట్ వినమని ఈ సబ్జెక్ట్ చెప్పాను. ఆయనకి సబ్జెక్ట్ నచ్చి ఓకే అన్నారు. ఈ సినిమాకి పర్ఫెక్ట్ మ్యూజిక్ ఇచ్చారు. రీ రికార్డింగ్ కూడా ఎక్స్‌ట్రార్డినరీ చేశారు.

**నెక్ట్స్ మూవీస్ గురించి?** చాలాకథలు ఉన్నాయి. మీఅందరి సపోర్ట్‌తో తెలుగు సినిమాల్లోనే ఉండాలని ఉంది.



# 'తుఫాన్' ఆగస్టు 2న విడుదల

హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'తుఫాన్'. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్‌పై కమల్ బోరా, డి.లలితా, బి.ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జానర్‌లో తుఫాన్ సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. తుఫాన్ సినిమాను ఆగస్టు 2న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. తనను చిన్న చూపు చూసే సమాజం భవితను మార్చిన ఓ వ్యక్తి కథ ఇది. ఓ దీవి నేపథ్యంగా సాగే ఈ సినిమా షూటింగ్‌ను అండమాన్, డయ్యూ డమన్‌లలో జరిపారు. తుఫాన్ సినిమా నుంచి రిలీజ్ చేసిన పాటలు, ట్రైలర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. సినిమాకు కూడా ఇదే పాజిటివ్ రెస్పాన్స్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు మూవీ టీమ్. నటీనటులు: విజయ్ ఆంటోనీ, శరత్ కుమార్, సత్యరాజ్, డాలీ ధనుంజయ, మేఘా ఆకాష్, మురళీ శర్మ, పృథ్వీ అంబర్, శరణ్య పొన్వన్నన్, తలైవాసల్ విజయ్ తదితరులు. టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్స్: షిమోనా స్టాలిన్, డిజైనర్: తండోరా చంద్రు, యాక్షన్ కొరియోగ్రాఫర్: సుప్రీమ్ సుందర్, ఆర్ట్ డైరెక్టర్: అరుముగస్వామి, ఎడిటింగ్: ప్రవీణ్ కెఎల్, మ్యూజిక్: అచ్చు రాజమణి, విజయ్ ఆంటోనీ, డైలాగ్ రైటర్: భాష్య శ్రీ, పిఆర్ఒ: జిఎస్‌కె మీడియా (సురేష్-శ్రీనివాస్), నిర్మాతలు: కమల్ బోరా, డి.లలితా, బి.ప్రదీప్, పంకజ్ బోరా, రచన, సినిమాటోగ్రఫీ, డైరెక్షన్: విజయ్ మిల్టన్ తదితరులు.



# 'కపుల్ ఫ్రెండ్లీ' టైటిల్ లుక్ రిలీజ్

ప్రముఖ నిర్మాత సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో సంతోష్ శోభన్ హీరోగా యువి కాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తున్న మూవీ 'కపుల్ ఫ్రెండీ'. హీరో సంతోష్ శోభన్ పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు బర్త్ డే విషెస్ తెలియచేస్తూ స్పెషల్ గ్లింప్స్‌తో పాటు ఈ సినమా టైటిల్ లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్రంలో మిస్ ఇండియా మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తోంది. లవఖ అండ్ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు అశ్విన్ చంద్రశేఖర్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అజయ్ కుమార్ పి. కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది. వచ్చే యేడాది ఫిబ్రవరి 14వ తేదీన వాలెంటైన్స్ డే సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేయబోతున్నారు. కపుల్ ఫ్రెండ్లీ టైటిల్ లుక్‌లో చెన్నై సెంట్రల్ స్టేషన్ దగ్గరలోని ఓ రెసిడెన్షియల్ ఏరియాను చూపించారు. చెన్నై డ్రాప్‌లో సాగు ఇంట్రెస్టింగ్ మూవీగా కపుల్ ఫ్రెండ్లీ ఉండబోతోంది. నటీనటులు: సంతోష్ శోభన్, మానస, వారణాసి, తదితరులు. టెక్నిలకల్ టీమ్: ఆర్ట్ డైరెక్టర్: మైఖేల్, ఎడిటర్: గణేష్ శివ, సినిమాటోగ్రఫీ: దినేష్ పురుషోత్తమన్, మ్యూజిక్ ఆదిత్య రవీంద్రన్, పిఆర్ఒ: జిఎస్ కె మీడియా, కో ప్రొడ్యూసర్: అజయ్ కుమార్ పి., సమర్పణ: యూవీ క్రియేషన్స్, నిర్మాణం: యూవీ కాన్సెప్ట్స్, రచన దర్శకత్వం: అశ్విన్‌చంద్రశేఖర్ తదితరులు.




# ఆగస్టు 2న 'తిరగబడరసామీ'

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవి కుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్ టైనర్ 'తిరగబడర సామీ'. మాల్వీ మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్ మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూత్‌ని ఆకట్టుకునే రోమాన్స్‌తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్‌ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందించారు. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్‌చేశారు మేకర్స్. ఆగస్టు 2న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి బజ్ క్రియేట్ చేసి సినిమాపై క్యురియా సిటీని పెంచాయి. సెన్సేషనల్ బ్యూటీ మన్నారా చోప్రా ఈ చిత్రంలో ఓ డిఫరెంట్ క్యారెక్టర్‌తో పాటు ఒక స్పెషల్ సాంగ్‌లో అలరించబోతోంది. మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘుబాబు, అంకిత ఠాకూర్, పృధ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి ఇతర కీలక పాత్రలు పోషించారు. తారాగణం: రాజ్ తరుణ్, మల్వీ మల్హోత్రా, మన్నారా చోప్రా, మకరంద్ దేశ్‌పాండే, రఘుబాబు, జాన్ విజయ్, అంకిత ఠాకూర్, పృధ్వీ, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి. రచన, దర్శకత్వం: ఎఎస్ రవికుమార్ చౌదరి, నిర్మాత: మల్కాపురం శివ కుమార్, బ్యానర్: సురక్ష్ ఎంటర్‌టైన్ మెంట్ మీడియా, సంగీతం: జెబిఅండ్‌భోలే షావలి, డివొపి: జవహర్ రెడ్డిఎం.ఎన్, ఎడిటర్: బస్వా పైడిరెడ్డి, పిఆర్ఒ: వంశీ శేఖర్.



# 'ప్రొడక్షన్ నం 58' షూటింగ్ షురూ

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ ప్రొడక్షన్ హౌస్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌కి సంక్రాంతి సెంటిమెంట్ ఉంది. వీరి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్స్‌ను పూర్తి చేసేందుకు ముగ్గురూమూడోసారి కలిసి పనిచేస్తున్నారు. ఎస్‌విసి ప్రొడక్షన్ నం.58 సంక్రాంతి పండుగ సందర్భంగా థియేటర్స్‌లో రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. కొద్ది రోజుల క్రితం గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్ ప్రారంభమైంది. ప్యాలెస్‌లో జరుగుతున్న షూటింగ్‌లో సినిమా మెయిన్ కాస్ట్ పాల్గొంటున్నారు. మేకర్స్ విడుదల చేసిన మేకింగ్ విడియో వర్కింగ్ ఎట్మాస్పియర్‌ని చూపిస్తుంది. సినిమాలో క్రైమ్ ఎలిమెంట్స్‌ని సూచించే మ్యాసివ్ గన్స్ సెట్‌లో చూడవచ్చు. ఈ న్యూ మూవీ హీరో, అతని ఎక్స్ గర్ల్ ఫ్రెండ్, అతని ఎక్స్‌లెంట్ వైఫ్..ఈ మూడు పాత్రల చుట్టూ తిరిగే ఎక్స్‌ట్రార్డినరీ ట్రైయాంగిల్ క్రైమ్ ఎంటర్‌టైనర్. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమా కోసం పని చేస్తున్నారు. ఇన్-ఫార్మ్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియా సంగీతం అందించగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్, తమ్మిరాజు ఎడిటర్. ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ కో-రైటర్స్, వి వెంకట్‌యాక్షన్ డైరెక్టర్. నటీనటులు: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్ గౌడ, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కాబ్రా, చిట్టి. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్‌రాజు, బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాత: శిరీష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియా, డివొపి: సమీర్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: ఎఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, కో-రైటర్స్: ఎస్.కృష్ణ, జి ఆదినారాయణ, యాక్షన్ డైరెక్టర్: వి.వెంకట్, విఎఫ్ఎక్స్: నరేంద్ర లోగిసా, పీఆర్వో: వంశీ-శేఖర్.






# మరోసారి తన సేవా గుణం చాటుకున్న ఎస్ కెఎన్

ఛారిటీ యాక్టివిటీస్‌లో ముందుండి మంచి పేరు తెచ్చుకున్నారు యంగ్ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కెఎన్. సోషల్ మీడియా ద్వారా తన దృష్టికి వచ్చే విషయాలపై స్పందించి సాయం చేస్తుంటారు. తాజాగా ఆయన పిఠాపురంకు చెందిన మరియమ్మ అనే మహిళకు ఆటో కొని బహుమతిగా ఇచ్చారు. ఏప్రిల్‌లో ఎన్నికల సమయంలో పిఠాపురంకు చెందిన మరియమ్మ అనే మహిళ పవర్ కళ్యాణ్ గెలిస్తే తన భర్త రిక్షా నడపగా వచ్చిన డబ్బులతో ఊరిలోని వారికి పార్టీ ఇస్తానని ఓ మహిళ సంతోషంగా యూట్యూబ్ ఛానెల్‌తో చెప్పింది. ఆమె మాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యి ఎస్ కెఎన్ దృష్టికి వచ్చాయి. ఆయన స్పందించి ఆమె కోరుకున్నట్లు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ పిఠాపురంలో గెలిస్తే మరియమ్మకు తన డబ్బులతో ఆటో కొనిస్తానని మాటిచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ఈ రోజు పిఠాపురం వెళ్లి మరియమ్మకు ఆటో కొని బహుమతిగా ఇచ్చారు. మరియమ్మకు ఎస్కెఎన్ ఆటో కొనివ్వ డం, ఆ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పవర్ స్టార్ ఫ్యాన్స్‌తో పాటు నెటిజన్స్ ఎస్‌కెఎన్ సేవాగుణాన్ని ప్రశంసిస్తున్నారు.



# ఒక బ్రాండ్‌కు సృష్టికర్తలయ్యారు..




**ఒకప్పుడు వారంతా గృహిణులు. రోజూ కేలీకి వెళితేనే ఆ సంసారాలు గడిచేవి. ఇప్పుడు వారే.. ఒక బ్రాండ్‌కు సృష్టికర్తలయ్యారు. ఒడిశా రాష్ట్ర సంప్రదాయ పానీయం 'టంకాపానీ' తయారీతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నారు.**



తమ లాంటి మహిళలకూ ఉపాధిని కల్పిస్తున్న 'ఆల్ విమెన్ శాంతి ప్రొద్యుసర్(గ్రూపు)' సాధించిన విజయం ఇది.. ఒడిశాలో తరతరాలుగా ప్రతి ఇంట్లో 'టంకాపానీ' సొంతంగా తయారుచేసుకొని తీసుకపోవడం సంప్రదాయం, పులిసిన అన్నం, పెరుగు, అల్లం తదితర పదార్థాలతో చేసే దీన్ని 'పఖాలా' అని కూడా పిలుస్తారు. ఆరోగ్య సంరక్షణలో భాగంగా దీన్ని విరివిగా తీసుకుంటారు. ఇందులోని పోషకాల శాతాన్ని గుర్తించాలని లాక్‌డౌన్ సమయంలో భువనేశ్వర్ ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ దీనిపై పరిశోధన చేపట్టగా, యాంటీ ఆక్సిడెంట్లూ, పోషకాలు మెండుగా ఉన్నాయని తేలింది. దీంతో ఈ సంప్రదాయ పానీయంపై అందరిలో మరింత అవగాహన పెంచాలనుకుంది రాష్ట్రప్రభుత్వం. జాతీయ స్థాయిలో ఈ సంప్రదాయ పానీయానికి గుర్తింపు తేవాలనుకుంది. ఈ పథకంలో భాగంగా గ్రామీణ మహిళలకు ఉపాధినీ కల్పించాలనుకుంది. అలా ఒడిశా గ్రామీనాభివృద్ధి మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ పానీయం తయారీలో పూర్తిగా మెలకువలు నేరనపడానికి కుహుందా గ్రామంలో 55మందిఉండే 'ఆల్ విమెన్ శాంతి ప్రొద్యుసర్ గ్రూపు (ఎస్పీజీ)ను ఎంపిక చేసింది.

**50 లక్షల లీటర్లు....** ఎస్పీజీ గ్రూపు ఈ పానీయం తయారీలో శిక్షణ పూర్తిచేసిన తర్వాత ప్రభుత్వం 2023లో ప్లాంట్ నిర్మించి అందించింది. తయారీ తర్వాత అందులో కొవ్వు,కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, చక్కెర, విటమిన్ బి2, బి 12 సహా యాంటీఆక్సిడెంట్ల శాతాన్నీ మరోసారి పరిశీలించిన తర్వాతే మార్కెట్‌లోకి టంకాపానీ విడుదలైంది. మూడు నెలలపాటు నిల్వ ఉండే దీనికి తొలినాళ్లలోనే మార్కెట్‌లో మంచి పేరొచ్చింది. మొదట్లో అయిదారువేల లీటర్ల పానీయం మాత్రమే తయారయ్యేది. క్రమేపీ డిమాండ్ పెరిగి, ప్రస్తుతం రోజుకి 30 నుంచి 40 వేల లీటర్ల పానీయాన్ని తయారుచేసునతన్నారు. దీంతో మరికొందరికి ఈ తయారీలో శిక్షణనందించారు. ఒడిశాలోని కటక్, జగత్‌సింగ్‌పూర్ తదితర జిల్లాల్లో 80మందికిపైగా డిస్ట్రిబ్యూటర్లు ఈ ఉత్పత్తిని రవాణా చేస్తున్నారు. ఒడిశాలో ఘనంగా నిర్వహించిన రథ యాత్రకు 50 లక్షల లీటర్ల పానీయాలు తయారుచేశారు. ఈ యాత్రకు 30 స్టాళ్ల ద్వారా విక్రయాలు చేశారు. ఒకప్పుడు రోజూ కూలిపనులకు వెళ్తేనే మా సంసారాలు గడిచేవి. ఈ తయారీ ప్రారంభించినప్పటి నుంచి నెలకు తలా రూ.12 వేలు ఆదాయాన్ని అందుకుంటున్నామని బృందం కార్యదర్శి స్మృతిమాయీ బెహూరియా చెబుతుండగా, వచ్చే ఏడాదికి ఈ పానీయం తయారీతో మరెందరో మహిళలు ఉపాధిని పొందనున్నారు. □

# నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటుతూ..



**ఇంట్లో మగ్గం ఉంది, చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంది. నా గ్రామం నుంచి విదేశాలతో అనుసంధానం కావడానికి ఇవిచాలు. నేను చేసిన చీరను ఈ కామర్స్ వేదికల ద్వారా నేనే మార్కెట్ చేసుకోగలుగుతున్నాను. నా చేతుల్లో తయారైన చీరను ధరించే వారి చేతికి చేర్చే సాంకేతిక మార్గాలను నేర్చుకున్నాను. వందల మంది మహిళలం సంఘటితమయ్యాం. మాలోని నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటుతున్నాం. మేము గౌరవప్రదమైన ఉపాధిని పొందుతున్నాం అంటోంది తమిళనాడుకు చెందిన ముత్తులక్ష్మి. ఆమె మాటలు అక్షరసత్యాలు దాని గూర్చి తెలుసుకుందాం..**

వైవిధ్యతే.. బాషలు, వస్త్రధారణ, ఆహారపు అలవాట్లలో మాత్రమే కాదు మనదేశంలో ఉన్న వైవిధ్యత..కళలు, కళాత్మకతల్లోనూ ఉంది. దాదాపుగా ప్రతి ఇంట్లోనూ ఆ కళాత్మకత ఉంటుంది. స్థానికంగా లభించే వస్తువులతో మహిళల చేతిలో రూపుదిద్దుకునే అనేక వస్తువులు ఇప్పుడు వారికి ఉపాధిమార్గాలవుతున్నాయి. దేశంలో దాదాపుగా ఏడు కోట్ల మంది చేతిలో కళ ఉంది. ఆ చేతుల్లో అందమైన హస్త కళాకృతులు తయారవుతున్నాయి. అందులో సగానికి పైగా మహిళలే. ఒకప్పుడు ఆ పని తమకు ఉపాధినిస్తుందని, గుర్తింపును తెస్తుందని తెలియదు వాళ్లకు. తెలిసినా సరే, మధ్య దళారుల దోపిడికి గురవుతూ అరకొరగా లభించే రుసుముతోనే సంతృప్తి చెందేవాళ్లు. ఇప్పుడు మహిళలు చురుగ్గా ఉన్నారు. తమ ఉత్పత్తులను మార్కెట్‌లోకి ప్రవేశ పెట్టే మాధ్యమాల పట్ల అవగాన పెంచుకుంటున్నారు. హస్తకళాకృతులు తయారు చేసే కుటుంబాల్లోని మగవారు మెరుగైన ఉపాధి కోసం ఆ వృత్తులను వదిలేస్తున్న తరుణంలో ఆ ఇళ్లలోని మహిళలు తమ వారసత్వ కళను కొనసాగిస్తూ తమకంటూ ప్రత్యేకమైన గౌరవాన్ని, అదే స్థాయిలో ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు.

ముత్తులక్ష్మి ఇంట్లో పవర్‌లూమ్ ఉంది. ఆ మరమగ్గం మీద ఆమె నెలకు పది చీరలను నేయగలుగుతోంది. తమిళనాడులోని అరుపోకోటాయ్ బ్లాక్ చేనేత చీరలకు ప్రసిద్ధి. అక్కడ నేసే చీరలను కూడా ఫొటో తీసి తానే స్వయంగా అమెజాన్, పిల్ప్‌కార్ట్‌వంటి ఈ కామర్స్ వెబ్‌సైట్‌లలో అప్‌లోడ్ చేస్తుంది. ఉత్పత్తిదారులకు వినియోగదారులకు మధ్య మరో వ్యక్తి అవసరం లేదని, సాంకేతికతను ఒంట పట్టించుకోవడానికి పెద్ద చదువులు అక్కరలేదని నిరూపిస్తోంది.



**సాధికారత సాధించాం! ....** ఒక్కో ప్రాంతంలోని మహిళల్లో ఒక్కో కళ ఉంటుంది. మా దగ్గర మహిళలు చేనేతతోపాటు తాటి, కొబ్బరి ఆకులతో బుట్టలు అల్లుతారు. కర్ణాటక, రాయచూర్ వాళ్లు అందమైన దండలు, ఊలు, క్రోషియా వైర్‌తో ఇంటి అలంకరణ వస్తువులు అల్లుతారు. గుజరాత్,దహోద్ వాళ్లు ముత్యాల ఆభరణాలతో పాటు వెదురుతో రకరకాల వస్తువులు తయారు చేయడంలో నిష్ణాతులు. వాళ్లందరికీ డిజిటల్ లిటరసీ, ఫైనాన్షియల్ లిటరసీ, ఎంటర్ ప్రెన్యూరల్ స్కిల్స్‌తోపాటు ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పిస్తే అద్భుతాలు చేయగలరని నమ్మాను. అది నిజమైంది కూడా. ఇప్పుడు మొత్తం తొమ్మిది వందల మందిమి నాస్కామ్ నిర్వహించిన పదిరోజుల నైపుణ్య శిక్షణకార్య క్రమంలో పాల్గొని సొంతంగా అన్ని పనులూ చక్కబెట్టుకోగలుగుతున్నాం. మహిళా సాధికారత సాధనకు మా చేతిలో ఉన్న పని, సాంకేతిక పరిజ్ఞానం తోడైంది అన్నది ముత్తులక్ష్మి. □

# అసనాలు వేసేలా.. క్యాజువల్ వేర్‌కు స్టైల్‌గా..





యోగా.. ఇది ఈనాటిదా? అయిదు వేల ఏళ్ల క్రితం నుంచే మనదేశ సంస్కృతిలో అంతర్భాగం. శారీరకంగానే కాదు మానసికంగానూ దృఢంగా ఉంచే సాధనమిది. అందుకే మోడరన్ అమ్మాయిలూ దీనివైపు మొగ్గు చూపుతున్నారు. దినచర్యలో వ్యాయామాన్ని అంతర్భాగం చేసుకోవాలనుకునే వారి ప్రధాన ఎంపికా యోగానే అవుతోంది. సంప్రదాయ వ్యాయామ పద్ధతి కదా అని ఏవో ఒక దుస్తుల్లో చేసేద్దామంటే ఊరుకుంటారా ఏంటీ ఈ తరం అమ్మాయిలు. సౌకర్యానికి ప్రాధాన్యమిస్తూనే స్టైల్‌గానూ ఉండాలనుకుంటున్నారు. పైగా వాటిని వ్యాయామానికే పరిమితం చేయొద్దు.. క్యాజువల్ వేర్‌గానూ ఉపయోగించుకోవాలి అనుకుంటూన్నరు. అందుకు తగ్గట్టే ఆధునిక వస్త్రాలూ సిద్ధమవుతున్నాయి. అంగారకా, ధోతి, హరెమ్, ఫ్లో, బోహో ప్యాంట్లకు షార్ట్, మిడ్ లెంత్ టాప్‌లు జత చేసుకొని అమ్మాయిల మనసు దోచేస్తున్నాయి. కో ఆర్డ్ సెట్‌లను తలపించే జంప్‌సూట్‌లు, సైడ్ స్లిట్ డ్రెస్‌లు, లేయర్‌న ప్యాంట్ సెట్ల సంగతిక చెప్పనక్కర్లేదు. చూపరులను కళ్లు తిప్పుకోనివ్వకుండా చేస్తాయంటే నమ్మండి. ఖాదీ, ఆర్గానిక్ కాటన్ రేయాన్, సిల్క్ వంటి భిన్న వస్త్రరకాల్లోనూ దొరుకుతున్నాయి. మీ స్టైల్‌కు తగ్గదేదో ఎంచుకోవడమే తరువాయి. ఆసనాలు వేయడానికి అనువుగామీ ప్రత్యేకతను తెలియజేసేలా ఉండే వస్త్రశ్రేణి వీటిల్లో ఏది మరి?





# చిలకడ దుంప కట్లెట్



**కావలసినవి :** చిలకడదుంపలు-3, ఉప్పు-పావు చెంచా, కొత్తిమీర తరుగు-చారెడు, మొక్కజొన్న పిండి-3 చెంచాలు, పచ్చిమిర్చి-2, నిమ్మరసం, కారం, అల్లం తరుగు-చెంచా చొప్పున, జీలకర్ర పొడి, గరం మసాలా, ఛాట్ మసాలా-అర చెంచా చొప్పున, నూనె-2 చెంచాలు.

**తయారీ :** చిలకడదుంపలు ఉడికించి, పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో మొక్కజొన్న పిండి, పచ్చిమిర్చి ముక్కలు, నిమ్మరసం, ఉప్పు, అల్లం తరుగు, జీలకర్ర పొడి,గరం మసాలా, ఛాట్ మసాలా, కారం.. అన్నీ వేసి బాగా కలపాల. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని చేత్తో చిన్నగా ఒత్తుకోవాలి. కడాయిలో కాస్తనూనెవేసి.. బంగారు రంగు వచ్చే దాకాన వేయించుకోవాలి. అంతే ఘుమఘుమలాడే చిలకడదుంప కట్లుట్లు సిద్ధం. □

# ఆరోగ్య భాగ్యం

# ఆకలి-2




డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**ఆకలి మనుష్యుల జీవ ధర్మం.** ఆకలి అంటే ఏదైనా తినాలి అనిపించే భావన. ఆకలి అనేది మనిషి ఆరోగ్యానికి ఒక సంకేతం. ఆకలి మరియు కడుపు నిండినట్లు సంతృప్తిని, తిన్న ఆహారం యొక్క శక్తి వినియోగాన్ని ఆహారం తీసుకోవడాన్ని మెదడులోని హైపోథాలమస్ గ్రంథితోపాటు జీర్ణకోశంలోని ఎంజైమ్స్, హార్మోన్స్ కాలేయంలోని సైకోజిన్‌స్థాయి, సెన్సరీ నర్వ్ రిసెప్టార్స్‌తో సమన్వయనంగా పనిచేస్తాయి. ఇదంతా ఒక మెకానిజమ్ లాంటిది ఇది వయస్సు,ఎత్తుకి తగ్గట్లు ఆకలి ఉండి, ఆహారం తీసుకోవడం, శరీర బరువు పెరగడం అంతా ఒక నిర్దిష్ట ప్రాణాళిక ప్రకారం జరుగుతుంది. హైపోథాలయస్‌లో రెండు ప్రక్కలా ఫీడింగ్ సెంటర్ ఆక్టివ్‌గా ఉండి ఆకలిని కల్గిస్తాయి. దీని పై మధ్య భాగంలో కడుపునిండినట్లుండే సంతృప్తి సెంటర్ ఉండి ఫీడింగ్ సెంటర్‌పై ప్రభావం చూపి కంట్రోల్ చేస్తుంది. కణాల్లో గ్లూకోజ్ చేరగానే సంతృప్తి చెందుతుంది. లివర్‌లోని హెపాటిక్ గ్లూకో రెసెప్టర్ న్యూరాన్స్ రక్తంలో గ్లూకోజ్‌ని నియంత్రణ చేయడం వల్ల ఆకలి అవుతుంది. ఆహారంలో క్రొవ్వు పదార్థాల్ని నియంత్రించినపుడు క్రొవ్వు డిపాజిట్స్ తగ్గి బాడీ వెయిట్ ఒకేలాగా ఉంటుంది. అలాగే ఈ స్ట్రోజెన్ హార్మోన్ ఆకలిని తగ్గిస్తుంది. అందుకే గర్భిణీలు, బాలింతలు, మెనోపాజ్ తర్వాత బరువు పెరుగుతారు. టెస్టో స్టిరాన్ హార్మోన్ ఆకలిని కల్గిస్తుంది. హైపో థాలమస్‌లోని గ్రెలీన్ హార్మోన్ ఆకలిని కల్గిస్తుంది. ఆకలికి తిన్న తర్వాత కోలిసిస్టోకినిన్ (సిసికె) హార్మోన్ వల్ల కడుపు నిండినట్లు ఉంటుంది. లెప్టిన్ హార్మోన్ శక్తికి, జీర్ణక్రియకి , అవయావాల పనికి అవసరం. కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్ , క్రొవ్వులు, ఫైబర్, తగిన నీరు, సంతృప్తిగా, నెమ్మదిగా తినడం, రెగ్యులర్ ఎక్సర్‌సైజ్ వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది. ప్రోటీన్, ఫైబర్ తగ్గడం, లైఫ్ స్టయిల్ అలవాట్లు, బిహేవియర్ ప్రాబ్లమ్స్ వల్ల, లెప్టిన్ హార్మన్ వల్ల, పాంక్రియాజ్‌లోని ఇన్సులిన్ హార్మోన్ వల్ల, హార్మోన్ల ఇంబాలెన్స్, పోషకాహార లోపం, అనారోగ్యాలు, నిద్రలేకపోయినా ఆకలిలో హెచ్చు తగ్గులుంటాయి. ఆకలి బాగా పెరిగినా తగినా అనారోగ్యానికి సంకేతం. ఆకలి నియంత్రణ అనేది కాంప్లెక్స్ ప్రాసెస్ అని చెప్పవచ్చు. ఆకలిలో మార్పులు అనారోగ్యం ప్రారంభ లక్షణాలు కావచ్చు. ఇవి తాత్కాలికంగా లేదా దీర్ఘకాలికంగా ఉండవచ్చు. వయస్సు, ఎత్తు, బరువుకి తాకినట్లు తీసుకునే ఆహారం శక్తి వినియోగాన్ని బట్టి ఉంటుంది. దీన్నే బ్యాలన్స్ ఆకలి అంటారు. ఇది ఆరోగ్య వంతుల్లో కన్పిస్తుంది. ఇది టైమ్ ప్రకారం పోషకాహాన్ని సమపాళ్ళలో మితంగా తీసుకోవడం వల్ల జరుగుతుంది. ఆకలి లేకపోవడాన్ని అనాఫేసియా అని, ఆకలి ఎక్కువగా ఉండడాన్ని హైపర్ ఫేసియా అని అంటారు.

**ఆకలి పోటు:** గ్రెలీన్ హార్మోన్ కడుపు ఖాళీ కాగానే సిగ్నల్స్ పంపగానే కడుపులో ఆసిడ్స్ రిలీజ్ అయి జీర్ణాశయ పొరలపై ప్రభావం చూపడం వల్ల, కండరాల సంకోచం వల్ల నొప్పి వస్తుంది. దీన్నే హంగర్ పెయిన్ లేదా ఆకలిపోట్లు అంటారు. ఇది ఉపవాసం ఉన్నవారిలో, తిన్నా 12-24 గంటలకి వస్తాయి. ఆకలి సంకోచాలు 30 సెకన్లుండి 30-45 నిమిషాల వరకుండి క్రమేణా తగ్గుతాయి. ఇవి కడుపు పైభాగంలో ఎడమ ప్రక్క ఉంటాయి. సహజంగా యుక్త వయస్కులో ఎక్కువగా ఉంటాయి.

**రకాలు...కడుపుకి సంబంధించిన ఆకలి:** దీన్నే ఫిజికల్ మెడికల్ ఆకలి అంటారు. ఇది అవసరాన్ని బట్టి తినడం వల్ల ఉంటుంది. **నోటి ఆకలి :** రక రకాల రుచుల కోసం, కొన్ని పదార్థాల మీద యిష్టంతో, అధికంగా తినాలనే కోరిక ఉండడంతో వచ్చే ఆకలి. **సంతృప్తి/హార్ట్‌ఫుల్ ఆకలి :** ఇది ఎమోషనల్/ బిహేవియర్ ప్రాబ్లమ్స్, వత్తిడి, పొద్దు పోక పోవడం, కాలక్షేపం కోసం నచ్చింది తినాలనుకోవడంతో వచ్చే ఆకలి. **కంటి ఆకలి :** ఆహార పదార్థాల్ని, బేకరీ ఫుడ్స్, స్వీట్స్‌ని కంటితో చూడగానే తినాలనుకోవడం వచ్చే ఆకలి. **ఆకలి ముక్కు ద్వారా కల్గడం :** ఆహార పదార్థాల వాసన, మసాలాల్ని అఘ్రాణించడం ద్వారా వాటిని తినాలనుకోవడంతో వచ్చే ఆకలి. **సెల్యులార్ హంగర్ :** ఆహారం తిన్న తర్వాత కణాల్లో తిన్నది వంటబట్టి గ్లెకోజన్ నిల్వలు, గ్లూకోజ్ వినియోగం జరిగి శక్తి విడుదల కావడం వల్ల కణాల చూరుకుదనానికి కల్గే ఆకలి. **మైండ్ హంగర్ :** మానసికంగా ఏదైనా అసహజమైన వాటిని లేదా ఆహారాన్ని వేళాపాళా లేకుండా తినాలనిపించడంతో కల్గే ఆకలి. **కంటిన్యూ హంగర్ :** డయాబెటిస్, హైపర్ థైరాయిడిజిమ్, గర్భం దాల్చడం, డిప్రెషన్, హైపో థాలమస్ లోపాల వల్ల ఎప్పుడూ ఆకలిగా ఉండడం జరుగుతుంది. **ఆకలి లక్షణాలు :** నీరసం, చిరాకు, తలనొప్పి, వణుకు కడుపులో ఖాళీగా/నొప్పిగా ఉండడం, ప్రేవుల్లో శబ్దాలు రావడం, ఏ పని చేయలేక పోవడం,నిద్ర పట్టకపోవడం, నర్వస్‌నెస్, చెమటలు పట్టడం, అలసట. మల, మూత్ర విసర్జీన తగ్గడం, కళ్ళు తిరగడం, వికారం, వంటి ఇతర లక్షణాలు కల్గుతాయి. ఇవి ఒకరిలో ఉన్నట్లు మరొకరిలో ఉండవు. □

# భక్తి, ఆచారం



**మనమంతా కోరుకునేది** ఆనందాన్ని. అందుకు మనశ్శాంతినిచ్చే పూజలూ, ఉపవాసాలూ ఎంతగానో తోడ్పడతాయి. ఉపవాసం గురించి ఆధ్యాత్మికవేత్తలు మనసు ఎంత నిలకడలేనిదో నాలుక కూడా అంతే చంచలమైంది. అది ఎన్నెన్నో రుచులు కోరుకుంటుంది. ఏవేవో తినాలనుకుంటుంది. అలాంటి జిహ్వాచాపల్యాన్ని తగ్గిస్తుంది ఉపవాసం. అంటే కేవలం ఆహారం తీసుకోకపోవడమే కాదు, పుణ్య దినాల్లో దైవాన్ని స్మరిస్తూ గడపటం. భక్తి పేరుతో అనుసరిస్తున్న ఈ ఆచారం శాస్త్ర ప్రకారమూ మంచిదే. 'ఉపవాసం ఉపకారి' అని మనం గుర్తుంచుకోవాలి. ఉపవాసం శారీరకంగా, మానసికంగా చురుగ్గా ఉండేలా చేస్తుంది. ఉపవాసం పూర్తయ్యాక భక్తిశ్రద్ధలతో దైవాన్ని స్మరించుకోవాలి. తర్వాత.. ఆయా కాలాలకు తగ్గట్టు ఆహారం తీసుకోవాలి. పూర్వ రుషులు కందమూలాలు మాత్రం తిని, సరోవరంలో తేటనీరు సేవించి సంవత్సరాల తరబడి తపస్సు చేసుకునేవారు. ఉపవాసం మంచి దైనప్పటికీ బాలలు, వృద్ధులు, రోగులు అభోజనంగా ఉండకూడదు అంటూ హితవు పలికారు. ఉపవాసంతో తోటివారి ఆకలి బాధ అర్థమవుతుందనే ఆంతర్యమూ ఉంది. దాంతో అన్నదానం చేయాలనే స్ఫూర్తి కలుగుతుంది. ఇది అత్యుత్తమ దానం. ఆకలితో ఎవరూ తపించకూడదన్నదే ఉద్దేశం. సాటి మనుషులే కాదు, చుట్టూ ఉన్న మూగజీవాల ఆకలి తీర్చడమూ కర్తవ్యమే. అన్నం మినహా పండ్లు, ఫలహారాలూ అతిగా సేవించడం ఉపవాసం అనిపించుకోదు. ఇది పెద్ద ఉద్దేశానికి ఆటంకమే. అలాగే దేవుడికి కొబ్బరికాయ, పండ్లు, బెల్లం లాంటివి నైవేద్యంగా సమర్పించడంలో ధర్మసూక్ష్మం ఉంది. అవి ప్రసాదంగా తీసుకోవడం వల్ల నీరసం పోయి శక్తి చేకూరుతుంది. ఆహారం అధికమయ్యే కొద్దీ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది.పొట్టలో కొంతభాగం ఖాళీగా ఉంటే జీర్ణప్రక్రియ సవ్యంగా ఉంటుంది. అనారోగ్యాలు దరిచేరవు. తామసుగుణాన్ని పెంచే ఆహారం కూడదు. సూర్యా స్తమయం తర్వాతతినకూడదు లాంటివి భక్తి, ఆచారం పేరుతో శ్రేయోదాయకం. □

ఆధ్యాత్మికం

# స్కేళ్లను విరగ్గొట్టేస్తున్నారా ?



స్కేలు చాల అవసరం, లేకపోతే పనే జరగదు అన్నట్లు పిల్లలు స్కేళ్లను తెగ కొంటారు. అంత మారాం చేసికొని పించుకుంటారా.. ఎన్ని రోజులు ఉంచుతారు? ఒక్కోసారి రెండు రోజుల్లోనే రెండు ముక్కలు చేసి చేతిలో పెడతారు. పైగా 'పౌచ్‌లో పెడితే విరిగింది, పక్కవాడు విరగ్గొట్టాడు అని బోలెడు కబుర్లు చెబుతారు. ఆటలాడుతూనో, చూడకుండా తొక్కో విరిగేవీ ఎక్కువ తరవాతేంటి.. మళ్లీ కథ మొదటికే.. ఇంకోటి కావాలంటూ ఏడుపు. ఇలా ఎన్నని కొంటాం చెప్పండి? అలాగని కొనకుండానూ ఊరుకోలేం. అందుకే.. ఈ ఫ్లెక్సిబుల్ లేదా బెండబుల్ రూలర్స్‌ని తెచ్చేయండి.



భిన్నరంగుల్లో, కార్టూన్ రూపాల్లో చూడటానికి అందంగా ఉండటమే కాదు..ఏం చేసినా త్వరగా విరగవు. కొన్నింటినైతే బ్రేస్‌లెట్‌లానూ పెట్టుకోవచ్చు. హమ్మయ్యా.. ఒక బాధ తప్పిందని మీకూ అనిపిస్తోందా? అయితే వెదికేయండి. ఆన్‌లైన్ వేదికల్లో దొరుకుతున్నాయి. □

# వీటిని ఓవెన్‌లో వేడి చేయొద్దు !



**మిగిలిన పదార్థాలు నిలవ చేసుకోవ డానికి ఫ్రిజ్.. వాటిని తిరిగి వేడి చేసుకోవడానికి అవెన్ ఉన్నాయి. కానీ కొన్నిటిని ఓవెన్‌లో వేడి చేయొద్దని ఆహార నిపుణులు హెచ్చరిస్తున్నారు అవేమిటంటే**

✦ పుట్టగొడుగులను (మాష్రూమ్స్) తిరిగి వేడి చేస్తే అందులో ఉన్న పోషకాలు నశించడమే కాదు హానికరంగా తయారవుతాయి.

✦అన్నం మిగిలితే.. రెండోరోజు అలాగే తినొచ్చు. అవెన్‌లో వేడి చేస్తే మాత్రం విషతులనయమౌతుంది.

✦ నైట్రేట్లు విస్తారంగా ఉన్న బీట్‌రూట్, క్యారెట్, బచ్చలికూర లాంటివి అవెన్‌లో వేడి చేయకూడదు.

✦ ఉద్యోగినులు చనుబాలు భద్రం చేసి, బిడ్డకు ఆకలేసినప్పుడు తాగించే ఏర్పాటు చేస్తున్నారు. ఆ పాలు అవెన్‌లో వేడి చేయడం మంచిది కాదు. అవసరానినన బట్టి వేడినీళ్ల గిన్నెలో పాలపాత్రను ఉంచి గోరువెచ్చగా చేయొచ్చు.

✦ఫ్రిజ్‌లో ఉంచిన పండ్లు చల్లగా ఉన్నాయని కొన్ని క్షణాలు కూడా అవెన్‌లో వేడి చేయకూడదు.

✦. కాఫీ వెంటనే తాగాలి.చల్లారిందని వేడి చేయకూడదు.

✦ ఉడికించిన కోడిగుడ్లు, చిల్లీ పెప్పర్స్, బ్రొకోలి, అవెన్‌లో వేడిచేస్తే అవి ఇన్ఫెక్షన్లు కలిగిస్తాయి.

✦ ఉడికించిన బంగాళదుంపలు, ప్రాసెస్ చేసిన మాంసం, టొమాటో సాస్ అవెన్‌లో వేడి చేయకూడదు. □

# ఛాంపియన్స్ ట్రోఫీ నుండి భారత్ లెఫ్ట్!




## పాక్‌కు వచ్చేదే లేదంటున్న బిసిసిఐ

## పిసిబికి నచ్చని హైబ్రిడ్ ఫార్మాట్

## తర్జనభర్జన పడుతున్న ఐసిసి, పిసిబిలు

**న్యూఢిల్లీ:** తెగే వరకూ దేన్నీ లాగకూడదని పెద్దలు చెబుతారు. ఈ మాటే ఇప్పుడు పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు (పిసిబి) సరిగ్గా సరిపోతోంది. ఇటీవల ఆ క్రికెట్ బోర్డు తెరపైకి తీసుకొచ్చిన ఓ అంశంపై భారత్ క్రికెట్ క్రంటోల్ బోర్డు (బిసిసిఐ)కు తీవ్ర ఆగ్రహాన్ని తెచ్చిపెట్టింది. పెడితే హైబ్రిడ్ మోడల్ పెట్టాలి లేంటే పాకిస్థాన్‌కు వచ్చేది లేదని స్పష్టం చేస్తోంది. దీనికి తగినట్లుగా పిసిబి కూడా తగ్గేదేలే అంటోంది. ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీ-2025ను తమ దేశంలో నిర్వహించేందుకు పాకిస్తాన్ బోర్డు దానికి సంబంధించిన ముసాయిదా షెడ్యూల్‌ను అనుమతికై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు పంపించింది. దీనిప్రకారం టీమిండియా ఆడే మ్యాచ్ లన్నీ లాహోర్‌లోని గడ్డాఫీ స్టేడియంలో జరగనున్నాయి. భరత జట్టు తొలి రౌండ్‌లో లాహోర్‌లో మూడు మ్యాచ్‌లు ఆడనుంది. అయితే తమకు ఆ షెడ్యూల్ నచ్చలేదని, టోర్నీలో తమ మ్యాచ్‌లను వేరే దేశానికి తరలించాల్సిందిగా ఐసిసిను బిసిసిఐ కోరింది. అయితే నిబంధనల మేరకు వచ్చే ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. దీంతో ముసాయిదాను రూపొందించిన పాక్ భారత్‌తో మ్యాచ్‌లు ఎక్కడ ఆడాలనేది నిర్ణయించింది. అయితే పాకిస్థాన్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ జరిపినట్లయితే టీమిండియా అక్కడ పాల్గొనదని బిసిసిఐ తేల్చిచెప్పింది. భారత్ ఆటగాళ్ల భద్రత దృష్ట్యా పాకిస్థాన్‌లో టోర్నీ ఆడలేం కాబట్టి తమ జట్టు పాల్గొనే మ్యాచ్‌లను తటస్థవేదికలో నిర్వహించాలని భారత్ అంటోంది. దీంతో టీమిండియాతో ఆడే మ్యాచ్‌లను శ్రీలంక లేదా అమెరికాకు తరలించే అవకాశం ఉంది. అయితే అందుకు పాక్ ఆసక్తి చూపడంలేదు. ఐసిసి టోర్నమెంట్‌లను ఇతర దేశాలకు తరలించాలంటే నిర్ధిష్ట కారణాలు ఉండాలి. ట్రోఫీ టోర్నీని మార్చడానికి భారత్ భద్రతా కారణాలను పేర్కొంటోంది. కాగా మొత్తం టోర్నీని మార్చేందుకు పిసిబి అంగీకరించకపోయినట్లయితే ఛాంపియన్ ట్రోఫీని హైబ్రిడ్ ఫార్మాట్‌లో నిర్వహిస్తారు. అంటే టీమిండియా ఆడే మ్యాచ్‌లకు అమెరికా లేదా శ్రీలంక దేశాలు ఆతిథ్యం ఇచ్చే అకాశం ఉంది.

గతంలో కూడా ఆసియా కప్ టోర్నీని ఇదే మోడల్‌లో నిర్వహించారు. దాని ప్రకారం భారత్ జట్టు శ్రీలంకలో గ్రూప్ దశ నుండి ఫైనల్స్ స్టేజ్ వరకూ అన్ని మ్యాచ్‌లు అక్కడే ఆడాయి. ఈ నేపధ్యంలో వచ్చే ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ కోసం తాము పాకిస్థాన్‌కు రాబోమని బిసిసి స్పష్టం చేసింది. దీంతో హైబ్రిడ్‌మోడల్‌లో ట్రోఫీని నిర్వహించాల్సిన అవసరాన్ని పిసిబి ఎదుర్కొంటోంది. అయితే ఇందుకు పాక్ బోర్డు ఎంత మాత్రం ముందుకు రావడం లేదు. ఇక భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ నుండి వైదొలగితే పాకిస్థాన్ క్రికెట్ బోర్డుతో పాటు, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు సైతం భారీ నష్టం వాటిల్లుతుందనే ఆందోళనలో అవి ఉన్నాయి. ఫలితంగా ఇప్పుడు హైబ్రిడ్ ఫార్మాట్‌పై పాకిస్థాన్, ఐసిసి బోర్డులు రెండు మల్లగుల్లాలు పడుతున్నాయి. కాగా పాకిస్థాన్ ప్రతిపాదించిన షెడ్యూల్ ప్రకారం 2025 ఫిబ్రవరి 19వ తేదీ నుండి టోర్నీ ప్రారంభమై మార్చి 9వ తేదీన జరిగే ఫైనల్ మ్యాచ్‌తో ముగియనుంది. ఇందులో మొత్తం ఎనిమిది దేశాలు పాల్గొంటున్నాయి. భారత్, పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా దేశాలకు చెందిన జట్లు పాల్గొంటు న్నాయి. ఈ ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు.

గ్రూప్-ఎలో టీమిండియా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లు, గ్రూప్-బిలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, ఆఫ్ఘనిస్థాన్‌లు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లన్నింటినీ పాకిస్థాన్‌లోని మూడు ప్రాంతాల్లో నిర్వహించనుంది. లాహోర్, రావల్పిండి, కరాచీ వేదికగా ఇవి జరగనున్నాయి. మొత్తం 15 మ్యాచ్‌లు జరుగు తాయి. ఇందులో 7 మ్యాచ్‌లు లాహోర్‌లో జరగ్గా, 3 కరాచీ, 5 రావల్పిండిలో నిర్వహించేలా షెడ్యూల్ డిజైన్ చేసింది. సెమీ ఫైనల్స్‌కు కరాచీ, రావల్పిండి వేదికలుగా, ఫైనల్‌కు లాహోర్ ఆతిథ్యం ఇవ్వనున్నాయి.

## కొత్త హెడ్ కోచ్ గంభీర్‌కు రిటర్న్ గిఫ్ట్



## సపోర్టు స్టాఫ్ నిర్ణయంపై బిసిసిఐ షాక్

**న్యూఢిల్లీ:** టీమిండియా కొత్త హెచ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు తొలి నిర్ణయంలోనే ఎదురు దెబ్బ తగిలింది. గంభీర్ నిర్ణయాన్ని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) వ్యతిరేకించింది. భారత్ పురుషుల క్రికెట్ జట్టు హెడ్ కోచ్‌గా పదవీ విరమణ చేసిన రాహుల్ ద్రవిడ్ వారసుడిగా భారత్ మాజీ ఓపెనర్ గౌతం గంభీర్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు చెందిన సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. సెలక్షన్ కమిటీ చేసిన ఈ సిఫార్సుకు బారత్ క్రికెట్ బోర్డు ఆమోదం తెలుపుతూ ఈ నెల 10వ తేదీన ఈ మేరకు గంభీర్ బాధ్యతలు కట్టబెట్టింది. ఇలా హెడ్ కోచ్‌ను మాత్రమే ఎంపిక చేసిన క్రికెట్ బోర్డున సపోర్టు స్టాఫ్ విషయంలో మాత్రం ఎటువంటి నిర్ణయం ఇంకా తీసుకోలేదు. కోచింగ్ స్టాఫ్ ఎంపిక విషయంలో గంభీక్‌కు భారత్ క్రికెట్ బోర్డున పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. ఈ క్రమంలో భారత్ క్రికెట్ జట్టు ఫీల్డింగ్ కోచ్‌గా దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ రోడ్స్‌ను ఎంపిక చేయాలని క్రికెట్ బోర్డుకు హెచ్ కోచ్ గంభీర్ కోరాడు. అయితే గంభీర్ చేసిన ఈ తొలి అభ్యర్థనను భారత్ క్రికెట్ బోర్డు తిరస్కరించినట్లు తెలిసింది. సపోర్ట్ స్టాఫ్ మొత్తం ఇండియన్స్ మాత్రమే ఉండాని గంభీర్‌కు బిసిసిఐ సూచించింది. కాగా రాహుల్ ద్రవిడ్ నేతృత్వంలోని టీమిండియా మొత్తం కోచింగ్ స్టాఫ్ భారతీయులే ఉన్నారు. బ్యాటింగ్ కోచ్‌గా విక్రమ్ రాథోర్, బౌలింగ్ కోచ్‌గా పరాస్ మాంబ్రే, ఫీల్డింగ్ కోచ్‌గా టి దిలీప్ వ్యవహరించారు. అయితే ద్రవిడ్‌తో పాటు, బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ కోచ్‌ల పదవీ కాలం కూడా ముగిసింది. కాగా ఫీల్డింగ్ కోచ్‌గా దిలీప్‌ను కొనసాగించాలనే దిశగా భారత్ క్రికెట్ బోర్డు ఆలోచన చేస్తోంది. దిలీప్ ఫీల్డింగ్ కోచ్‌గా భారత్ క్రికెట్‌లో సమూలమైన మార్పులు తీసుకువచ్చాడనే గుడ్ విల్ ఉంది. మ్యాచ్ అనంతరం బెస్ట్ ఫీల్డర్ అవార్డులను డ్రెస్సింగ్ రూమ్‌లో ఇవ్వడం కూడా అతడే ప్రారంభించాడు. ఇక శ్రీలంక పర్యటనకు ముందు భారత్ కోచింగ్ స్టాఫ్‌పై ఒక స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇదే సమయంలో శ్రీలంకపర్యటనతోనే భారత్ జట్టు హెచ్ కోచ్‌గా గంభీర్ ప్రయాణం మొదలు కానుంది.

## కోపా కప్‌లో విజయానికి చేరువైన కొలంబియా

**న్యూఢిల్లీ:** 32 ఏళ్ల తర్వాత రెండోసారి కోపా అమెరికా కప్ ఛాంపియన్‌గా నిలిచేందుకు కొలంబియా జట్టు విజయానికి చేరువైంది. గతంలో 15సార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఉరుగ్వే జట్టుతో నార్త్ కరోలినాలోని చార్లోట్‌లో జరిగిన రెండో సెమీఫైనల్లో కొలంబియా 1-0 గోల్ తేడాతే గెలిచింది. 39వ నిముషంలో జెఫర్సన్ లెర్మా సోలిన్ గోల్ చేసి కొలంబియాకు ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత కొలంబియా ఈ ఆధిక్యాన్ని కాపాడుకుంటూ విజయాన్ని ఖరారు చేసుకుంది. తొలి అర్థభాగం చివర్లో కొలంబియా ప్లేయర్ మునోజ్ రెడ్ కార్డుకు గురై మైదానం వీడాడు. దాంతో రెండో అర్థభాగం మొత్తం కొలంబియా 10 మంది ఆటగాళ్లతోనే ఆడాల్సి వచ్చింది. మ్యాచ్ మొత్తంలో ఉరుగ్వే 62 శాతం బంతిని తమ ఆధీనంలో ఉంచుకున్నా కొలంబియా రక్షణ శ్రేణిని ఛేదించి గోల్ చేయడంలో విఫలమైంది. భారత్ కాలమానం ప్రకారం సోమవారం జరిగే ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాతో కొలంబియా ఆడనుంది. 1975లో తొలిసారి ఈ టోర్నీలో ఫైనల్‌కు చేరిన కొలంబియా రన్నరప్‌గా నిలువగా, 2001ల రెండోసారి ఫైనల్స్‌లో ఆడి తొలి టైటిల్‌ను సొంతం చేసుకుంది.

## టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఘన విజయం




### 114 పరుగుల తేడాతో వెస్టిండీస్ ఓటమి

### 12 విండీస్ వికెట్లు పడగొట్టిన అట్కిన్సన్

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ 114 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ అరంగేరటం పేసర్ గస్ అట్కిన్సన్ అకాశమే హద్దుగా చెలరేగి 12 వికెట్లు పడగొట్టి సంచలనం సృష్టించాడు. లార్ట్స్ వేదికగా శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు తీసిన అట్కిన్సన్, రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లతో విజృంభించాడు. అట్కిన్సన్ ధాటికి వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 121 పరుగులకు, రెండో ఇన్నింగ్స్‌లో 136 పరుగులకు కుప్పకూలింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ అట్కిన్సన్ (7/45), అండర్సన్ (1/26), క్రిస్ వోక్స్ (1/14) ధాటికి 121 పరుగులకే చాప చుట్టేసింది. విండీస్ ఇన్నింగ్స్‌లో మికైల్ లూయిస్ 27 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్371 పరుగులకు అలౌట్ అయింది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో జాక్ క్రాలే 76 పరుగులు, లీ పోప్ 57 పరుగులు, జో రూట్ 68 పరుగులు, హ్యారీ బ్రూక్ 50 పరుగులు, జేమీ స్మిత్ 70 పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో జేడన్ సీల్స్ 4 వికెట్లు, గుడకేశ్ మోటీ, జేసన్ హక్లర్ తలో 2 వికెట్లు, అల్జరీ జోసఫ్ ఒక వికెట్ పడగొట్టారు. ఇక 250 పరుగులు వెనకబడి సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించినవెస్టిండీస్‌ను అట్కిన్సన్ మరోసారి దెబ్బ కొట్టాడు. ఈసారి అతను 5 వికెట్ల ప్రదర్శనతో (5/61) విజృంభించాడు. అట్కిన్సన్‌తో పాటు, అండర్సన్ (2/32), స్టోక్స్ (2/25)తో రాణించడంతో విండీస్ సెకండ్ ఇన్నింగ్స్‌లో 136 పరుగలకు కుప్పకూలింది.

## వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్‌లో దూసుకెళ్లిన జాస్మిన్



**న్యూఢిల్లీ:** ఈ ఏడాది ఫ్రెంచ్ ఓపెన్‌లో రన్నరప్‌గా నిలిచిన ప్రపంచ ఏడో ర్యాంకర్ జాస్మిన్ వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్‌లోనూ ఫైనల్లోకి దూసుకెళ్లింది. వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో గత మూడేళ్లు తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టిన ఇటలీ క్రీడాకారిణి జాస్మిన్ పావోలిని ఈ సారి మాత్రం విన్నర్స్ ట్రోఫీని ఇంటికి తీసుకెళ్లేందుకు విజయం కొద్ది దూరంలో ఉంది. లండన్ వేదికగా జరిగిన మహిళల సింగిల్స్ తొలి సెమీఫైనల్లో 28 ఏళ్ల జాస్మిన్ 2 గంటల 51 నిముషాల్లో 2-6, 6-4, 7-6 (10/8)తో ప్రపంచ 37వ ర్యాంకర్ క్రొయేషియాకు చెందిన డోనా వెకిచ్‌పై విజయం సాధించింది. రెండో సెమీఫైనల్లో ప్రపంచ 32వ ర్యాంకర్, 2021 ఫ్రెంచ్ ఓపెన్ ఛాంపియన్ చెక్ రిపబ్లిక్‌కు చెందిన బర్బొరా క్రిచికోవా 2 గంటల 7 నిముషాలోన 3-6, 6-3, 6-4తో 2022 విజేత, ప్రపంచ నాలుగో ర్యాంకర్ కజకిస్థాన్‌కు చెందిన రిబాకినాపై గెలుపొందింది. తన కెరీర్‌లో తొలిసారి వింబుల్డన్ టోర్నీలో ఫైనల్లోకి ప్రవేశించింది. మరో రోజులో జరిగే తుది పోరులో జాస్మిన్‌తో క్రిచికోవా తలపడుతుంది. వెకిచ్‌తో జరిగిన సెమీఫైనల్లో తొలిసెట్‌ను కోల్పోయిన జాస్మిన్ రెండో సెట్‌ను నెగ్గి మ్యాచ్‌లో నిలిచింది. నిర్ణాయక మూడో సెట్‌లో స్కోరు 4-5 వద్ద టైబ్రేక్‌లో 5-6 వద్ద జాస్మిన్ రెండుసార్లు మ్యాచ్ పాయింట్లను కాపాడుకుని విజయానిన అందుకుంది. ఈ గెలుపుతో వింబుల్డన్ టోర్నీ మహిళల సింగిల్స్‌లో ఫైనల్ చేరిన 2 గంటల 51 నిముషాలు జరిగిన ఈ మ్యాచ్ వింబుల్డన్ చరిత్రలోనే సుదీర్ఘంగా సాగిన మహిళల సెమీఫైనల్‌గా రికార్డులకెక్కింది.

# నిర్మలమ్మకు రఘురామ్ రాజన్ సూచన..

**న్యూఢిల్లీ, జులై 12:** మరికొన్ని రోజుల్లో దేశంలో కొత్తగా ఏర్పాటైన ఎన్డీఏ ప్రభుత్వం తన మొదటి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. దీనిపై దేశంలోని వివిధ వర్గాలకు చెందిన ప్రజలు కోటి ఆశలతో ఉన్నారు. ఈ క్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. పూర్తి బడ్జెట్ 2024 కోసం పార్లమెంట్ సమావేశాలు జులై 22న ప్రారంభమై ఆగస్టు 12న ముగుస్తాయి. బడ్జెట్ సమావేశాల రెండవ రోజైన జులై 23న ఆర్థిక మంత్రి లోక్‌సభలో బడ్జెట్‌ను సమర్పిస్తారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వంపై దేశంలోని యువత, రైతులు, మహిళలు, గ్రామీణ ప్రాంతాలపై మోడీ ప్రభుత్వం దృష్టిసారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. 2024 పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు ఆర్థికవేత్త రఘురామ్ రాజన్ ప్రభుత్వానికి కీలక సలహాలు ఇచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం సుస్థిర ఆర్థిక వృద్ధితో పాటు ఉద్యోగాల కల్పన కోసం, తయారీ రంగం విసనతరణ కంటే సేవల రంగానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ సూచించారు. తయారీ రంగం పరిమిత ఎగుమతులతో పాటు, చైనా వియత్నాం, ఇండోనేషజయా, మెక్సికో వంటి దేశాల నుంచి పోటీ వంటి సవాళ్లను ఎదుర్కొంటోందని వార్షిక ప్రపంచ బ్యాంకు సదస్సులో రఘురామ్ రాజన్ పేర్కొన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా తయారీ నిచ్చెనలను అధిరోహించడం కష్టమని హెచ్చరించారు. విద్య-ఆరోగ్య సేవలను మెరుగుపరచడానికి భారతదేశం, అవసరాన్ని నొక్కి చెప్పిన రాజన్, మెరుగైన అవకాశాలను పొందడానికి ఆవిష్కరణలు, సృజనాత్మకతను పెంపొందించడం ముఖ్యమన్నారు. ముఖ్యంగా భారతదేశంలో ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కొత్త ఉద్యోగాలు, భవిష్యత్ ఉపాధి అవకాశాలు ఆందోళన కలిగించే అంశం కాబట్టి మరిన్ని ఉద్యోగాలు ఈ సమయంలో అవసరం అన్నారు. ఇదే విషయాన్ని కూడా ఇటీవల సిటీ గ్రూప్ తన నివేదికలో చెబుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు లేవని చెప్పకనే చెప్పింది. రాజన్ ప్రకారం భారత ప్రభుత్వం అన్ని స్థాయిల్లో ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలి. ప్రస్తుత ఉద్యోగ లభ్యత, భవిష్యత్ ఉపాధి అవకాశాలు రెండింటినీ నైపుణ్యం, శిక్షణ ద్వారా పరిష్కరించాలి.



## ఇపిఎఫ్ఒ రూ.61 కోట్లు రికవరీ

**న్యూఢిల్లీ, జులై 12:** ప్రముఖ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ చెల్లించాల్సిన రూ.73 కోట్ల బకాయిలకుగాను రూ.61 కోట్లను రికవరీ చేసినట్లు ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) తెలిపింది. మార్చి 2020 నుంచి మే 2021 వరకు ఇపిఎఫ్ఒకు చెల్లించాల్సిన ఎంప్లాయర్ వాటాలో కొంత మొత్తం వసూలైనట్లు పేర్కొంది. స్పైస్‌జెట్ సంస్థ ఉద్యోగుల వేతనాల్లో కట్ అవు తున్న ఇపిఎఫ్ఒ వాటాలో అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. మేనేజ్‌మెంట్ వాటాను ఇపిఎఫ్ఒకు జమ చేయడం లేదని, బకాయిపడిన మొత్తాన్ని వడ్డీతో సహా చెల్లించాలని సంస్థకు నోటీసులు అందించారు. దాంతో తాజాగా మార్చి 2020 నుంచి మే 2021 వరకు బకాయిపడిన మొత్తం రూ.73 కోట్లలో రూ.61 కోట్లు రికవరీ అయినట్లు ఇపిఎఫ్ఒ తెలిపింది. ఆలస్య చెల్లింపునకు సంబంధించిన వడ్డీ, జనవరి 2022 తర్వాత చెల్లించాల్సిన బకాయిలను కూడా అంచనా వేసినట్లు పేర్కొంది. ఈ సందర్భంగా స్పైస్‌జెట్ అధికారి ఒకరు మాట్లాడుతూ, 'ఇపిఎఫ్ సెక్షన్ 14బి, ఇతర నిబంధనల చట్టం 1952 ప్రకారం విచారణ జరుగుతుంది. చట్టంలోని సెక్షన్ 7ఎ కింద మిగిలిన కాలానికి ఎంత చెల్లించాలో లెక్కించి దాని రికవరీ చేసే ప్రక్రియ మొదలైంది' అని చెప్పారు. ఇపిఎఫ్ఒ పరిధిలోని ప్రతి సంస్థ ఎంప్లాయర్ వాటాను ఉద్యోగ భవిష్యనిధిలో జమ చేయాలి. ప్రతి నెలా 15వ తేదీలోపు ఇపిఎఫ్ఒలో తమ రిటర్న్‌లను ఫైల్ చేయాలి. లేదంటే బకాయిపడినతేదీ నుంచి యేటా 12శాతం చొప్పున వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుంది.




## గణేష్ గ్రీన్ భారత్ తొలిరోజే సూపర్ లిస్టింగ్

**ముంబై, జులై 12:** దేశీయ స్టాక్ మార్కెట్లో ప్రస్తుతం ఐపిఒల కోలాహలం కొనసాగుతోంది. ఈ క్రమంలో శుక్రవారం మార్కెట్లో అడుగుపెట్టిన సోలార్ కంపెనీ ఐపిఒ ఇన్వెస్టర్లను లాభాల సంద్రంలో ముంచేస్తోంది. కంపెనీ షేర్లు ఒక్కోటి రూ.379.05 వద్ద మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో షేర్లను రూ.190 గరిష్ట ధరకు విక్రయించగా, 99.5 శాతం ప్రీమియం ధరకు బలమైన లిస్టింగ్ నమోదు చేసింది. లిస్టింగ్ తర్వాత స్టాక్ 5శాతం అప్పర్ సర్క్యూట్ చేసింది. తాజా ఐపిఒ ద్వారా రూ.125.23 కోట్లను సమీకరించిన కంపెనీ తన ఐపిఒ ప్రైస్ బ్యాండ్‌ధరను షేరుకు రూ.181- 190గా ఉంచింది. ఐపిఒ జులై 5న ప్రారం భమై జులై 9న ముగిసింది. శుక్రవారం కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇ ఎన్ఎంఇ కేటగిరీ ఎమర్జ్‌లో జాబితా అయ్యాయి. ప్రస్తుత ఐపిఒ కోసం కంపెనీ 65.91 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది.




## సరికొత్త గరిష్టాలకు సెన్సెక్స్, నిఫ్టీ

# వాణిజ్యం

**ముంబై, జులై 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం మరోసారి సరికొత్త గరిష్టాలను నమోదుచేశాయి. ఐటి స్టాక్స్ అండతో శుక్రవారం దూసుకెళ్లాయి. సెన్సెక్స్ ఓ దశలో వెయ్యి పాయింట్ల మేర లాభపడింది. సెన్సెక్స్ 80,893.5 పాయింట్లు, నిఫ్టీ 24,592 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్టాలకు చేరాయి. తర్వాత కాస్త వెనక్కి తగ్గినా రికార్డు గరిష్టాల వద్ద ముగిసాయి. ముఖ్యంగా అంచనాలను మించి టిసిఎస్ లాభాలను ప్రకటించడం ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. మరోవైపు జూన్‌లో అమెరికాలో సిపిఐ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌కు కారణమైంది. సెన్సెక్స్ ఉదయం 80,093.62 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 79,843.39-80,893.51 పాయింట్ల మధ్య చలించింది. చివరికి 622 పాయింట్లు పెరిగి 80,519.34 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీకూడా 186.20 పాయింట్ల లాభంతో 24,502 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.51గా ఉంది. టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 86.10డాలర్లు, బంగారం ఔన్సు ధర 2407 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.




## వాహనాల విక్రయాలు రయ్..రయ్..

**న్యూఢిల్లీ, జులై 12:** గత కొంత కాలంగా దేశవ్యాప్తంగా ఆటోమొబైల్ పరిశ్రమ భారీ వృద్ధిని కనబరుస్తుంది. కరోనా తర్వాత ఆర్థిక స్థిరత్వం లభించడం, పరిశ్రమల్లో ఉత్పత్తి పెరగడంతో వినియోగదారుల డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా కూడా మెరుగవడంతో వాహనాల అమ్మకాలు క్రమంగా పెరుగుతున్నాయి. సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ తయారీ (సియామ్) నుంచి ఇటీవల వచ్చిన నివేదిక ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో దేశీయ మార్కెట్లో మొత్తం వాహనాల అమ్మకాలు 64,01,006 యూనిట్లకు చేరుకున్నాయి. గత యేడాది ఇదే కాలంలో 54,98,602 యూనిట్లతో పోలిస్తే, అమ్మకాలు 16.4శాతం పెరిగాయి. ఇదే సమయంలో ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు కూడా వృద్ధి చెందాయి. మొత్తం అమ్మకాల్లో దేశీయ మార్కెట్లో ప్యాసింజర్ వాహనాల విక్రయాలు (పివి) 10,26,000 యూనిట్లుగా ఉన్నాయి. ఇది గత యేడాది 9,96,565 యూనిట్లతో పోలిస్తే 3 శాతం పెరిగింది. పివి అమ్మకాలలో ఎక్కువగా యుటిలిటీ వెహికల్స్(యువి)లకు బలమైన డిమాండ్ నెలకొంది. ఇది మొత్తం అమ్మకాల్లో దాదాపు 63శాతం వాటాను కలిగి ఉంది. వాహనాల అమ్మకాలు పెరగడానికి ఎక్కువ భాగం యువీ వాహనాలు తోడ్పాటు అందించాయి. యుటిలిటీ వెహికల్స్ అమ్మకాలు గత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 5,47,194 యూనిట్లు కాగా, ఇప్పుడు అది 6,45,000 యూనిట్లకు పెరిగి 18 శాతం వృద్ధిని నమోదు చేసింది.



## ఓరియంటల్ రైల్ ఇన్‌ఫ్రా షేర్ల ర్యాలీ

**ముంబై, జులై 12:** ఓరియంటల్ రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్లలో భారీ పెరుగుదల కనిపించింది. శుక్రవారం ఇంట్రాడేలో స్టాక్ 5శాతం పెరిగి ఒక్కో షేరు రూ.397.45కి చేరాయి. దీంతో కంపెనీ షేర్లు ఆల్ టైమ్ గరిష్టానికి చేరాయి. గత 5 రోజుల్లో ఓరియంటల్ రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్లు 21శాతం కంటే ఎక్కువగా పెరిగాయి. కంపెనీ తన పూర్తి యాజమాన్యంలోని ఓరియంటల్ ఫౌండ్రీ ప్రైవేట్ లిమిటెడ్ భారతీయ రైల్వే నుంచి రూ.432.16 కోట్ల భారీ ఆర్డర్‌ను పొందినట్లు తెలిసింది. ఓరియంటల్ రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్లు 21 పైసల నుంచి దాదాపు రూ.400 స్థాయికి చేరుకోనున్నాయి. ఓరియంటల్ రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్లు గత కొన్నేళ్లుగా విపరీతమైన రాబడిని అందిస్తున్నాయి. 20యేళ్ల కిందట కంపెనీ షేర్లు డిసెంబరు 2, 2004లో ఒక్కోటి కేవలం 21 పైసలుగా ఉంది. అయితే ప్రస్తుతం షేర్ ధర దాదాపు రూ.400కి చేరుకుంది. ఈ యేడాది ఓరియంటల్ రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్లు 575శాతం పెరిగాయి. ఓరియంటల్ రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 1200 వ్యాగన్‌లను తయారు చేసేందుకు ఆర్డర్ అందుకుంది. ఓరియంటల్ రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇటీవల భారతీయ రైల్వే నుంచి రూ.1933 కోట్ల విలువైన ఆర్డర్‌ను అందుకుంది. రైల్ కోచ్ ఫ్యాక్టరీ కపుర్తలా నుంచి రూ.19.33 కోట్ల విలువైన ఆర్డర్‌ను అందుకున్నట్లు కంపెనీ తన ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.